జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 21 ఫిబ్రవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 347 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , తిథిచతుర్ధి - 13:03:07 వరకు నక్షత్రం రేవతి - 19:07:40 వరకు కరణం విష్టి - 13:03:07 వరకు, బవ - 24:09:02 వరకు పక్షంశుక్ల యోగం శుభ - 15:50:27 వరకు వారం శనివారము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఏలియన్స్ గుట్టు బయటపెడతాం

**వాటికి సంబంధించిన ఫైళ్లను వెల్లడిస్తాం**
**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి**

వాషింగ్టన్,ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి): అమెరికాలో ఏలియన్స్, యూఎఫ్ఓ లకు సంబంధించిన ప్రభుత్వ ఫైళ్లను విడుదల చేసే


మిగతా1 2లో..

## గురుకులాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు

**నోడల్ అధికారుల నియామకానికి ప్రభుత్వం ఆదేశం**

హైదరాబాద్,ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి): గురుకుల విద్యార్థుల సంక్షేమంపై తెలంగాణ సర్కార్ ప్రత్యేక దృష్టి సారించింది. గురుకులాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే

మిగతా 2లో..



## బెంగాల్ సర్ ప్రక్రియ ప్రహసనం

- పరస్పర విమర్శలు సాగడంపై దురదృష్టకరం
- వివాదాల పరిష్కారానికి జ్యుడిషియల్ అధికారుల నియామకం
- హైకోర్టుకు జాబితాల సవరణ ప్రక్రియ పర్యవేక్షణ
- సుప్రీంకోర్టు ధర్మాసనం సంచలన నిర్ణయం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి): ఓటర్ రోల్ క్లీన్-అప్ డ్రైవ్ విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ మధ్య పరసర్ప నిందారోణపలు చోటుచేసుకోవడం, ఎస్ఐఆర్ పక్రియపై సంక్లిష్ట పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో సుప్రీంకోర్టు శుక్రవారంనాడు సంచలన నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాల సవరణపై దురదృష్టకరమైన విమర్శల ఆట కొనసాగుతోందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఓటర్ల జాబితాల సవరణ పక్రియను పర్యవేక్షించేందుకు న్యాయాధికారులను నియమించాలని కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది.

మిగతా 12లో..

## ఏప్రిల్‌లో తెలంగాణలో సర్ ప్రక్రియ

**జిల్లాల అధికారులకు ఎన్నికల అధికారి సూచనలు**

హైదరాబాద్,ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి): ఏప్రిల్‌లో ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ ఎస్ఐఆ÷-కు సంబంధించి సన్నాహ కాలను వేగవంతం చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి శిక్షణ కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని సీఈవో కార్యాలయం

మిగతా 12లో..

# సాంకేతిక విప్లవంలో ఇదో అంకం

- మానవ మేధస్సుకు సవాల్ విసిరేలా ఏఐ
- ఎఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి
- హైదరాబాద్‌లో వార్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం
- ఏఐ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలి
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో సీఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20: గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం నడుస్తోందని, అందులో భాగమే ఏఐ విప్లవమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి. ఏఐ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన వార్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.. ఏఐ వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశం. హైదరాబాద్‌లో ఏఐ వర్శిటీని ఇప్పటికే సకల వసతులతో ఏర్పాటు చేశామని అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రసంగించారు.

మిగతా 2లో..



# ఎన్నికల ముందు బాండ్ పేపర్ల గతేమయ్యింది?

**హామీల అమలుకు తగ్గట్లుగా బడ్జెట్**
**వాస్తవాలకు దగ్గరగా నిధుల కేటాయింపు**

- అధికారంలోకి వచ్చి 800 రోజులైనా దిక్కులేదు
- దేవాదుల మోటర్లు ఎందుకు ఆగిపోయాయి
- పంటలు ఎండుతున్నా ఎందుకు పట్టించుకోరు
- రైతుభరోసాపై ఇంకా తాత్సారం ఎందుకు?
- దేవాదుల పంప్‌హౌజ్ వద్ద మీడియాతో హరీశ్‌రావు





సిద్దిపేట,ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసేలా బడ్జెట్‌లో కేటాయింపులు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. వాస్తవాలకు దగ్గరగా బడ్జెట్‌ను తయారు చేయాలని సూచించారు. సిద్దిపేట పట్టణంలోని 37వ వార్డులో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని సోనియా, రాహుల్ రాసిచ్చిన బాండ్ పేపర్లు ఏమాయ్యాయని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి 800 రోజులైనా ఒక్క హామీకి దిక్కులేదని, గెలిచిన నెలకే వృద్ధులు, బీడీ, చేనేత, గీత కార్మికులకు రూ. 4000 పెన్షన్ అన్నారు. 27 నెలలైనా రాలేదని మండిపడ్డారు. ఈ బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క నిధులు పెడతారా, లేదా?

మిగతా 2లో..

## డిజిటల్ గవర్నెన్స్‌లో రోల్ మోడల్‌గా తెలంగాణ

**తెలంగాణ రైజింగ్'లో ట్రాన్స్ ఫార్మేషన్ టూల్‌గా టెక్నాలజీ**
**కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీ స్ సామాన్యుడికి చేరువ చేయాలన్న తపన**
**ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' చర్చలో మంత్రి శ్రీధర్ బాబు**




న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి): ఎఐ, క్వాంటం కంప్యూటింగ్, బ్లాక్ చెయిన్ లాంటి కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ ను సామాన్యుడికి చేరువ చేసి... డిజిటల్ గవర్నెన్స్ లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చి దిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్య సాధనలో టెక్నాలజీని కేవలం ఓ సాఫ్ట్వేర్ గా మాత్రమే కాకుండా...

మిగతా 12లో..

## కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డికి అస్వస్థత

**హుటాహుటిన హైదరాబాద్ నిమ్స్‌కు తరలింపు**

హైదరాబాద్, ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. కాగా, జీవన్ రెడ్డి ఇటీవల

మిగతా 12లో..

## భారత పౌరులకు వీసా సర్వీసుల పునరుద్ధరణ

**బంగ్లాదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి): ఇండియాతో సంబంధాల పునరుద్ధరణ దిశగా తారిఖ్ రెహ్మాన్ సారథ్యంలోని బంగ్లాదేశ్ ప్రభుత్వం తొలి అడుగు వేసింది. భారతీయ పౌరులకు వీసా సర్వీసులను ఢిల్లీలోని బంగ్లాదేశ్ హై కమిషన్ శుక్రవారంనాడు పునరుద్ధరించింది. దీంతో రెండు నెలలుగా

మిగతా 12లో..

## భూతగాదాల్లో కాంగ్రెస్ నేత దారుణ హత్య

సిద్దిపేట,ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి): సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ నాయకుడు దారుణ హత్యకు గురయ్యారు. భూ తగాదాల నేపథ్యంలో బాల్‌రెడ్డి (50) అనే వ్యక్తిని దాయాదులు హత్య చేశారు. దుబ్బాక పురపాలికలోని చేల్లాపూర్ వార్డు శివారులో శుక్రవారం ఈ ఘటన చోటు చేసుకుంది. సిద్దిపేట ఏసీపీ

మిగతా 12లో..

# సీఎం కప్ - 2025 సెకండ్ ఎడిషన్ ప్రారంభం

**గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభించిన మంత్రి శ్రీహరి**
**క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో సాగుతున్నామని వెల్లడి**



హైదరాబాద్,ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి): సీఎం కప్ – 2025 సెకండ్ ఎడిషన్ అట్టహాసంగా ప్రారంభంఅయ్యింది. మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవి, క్రీడా శాఖ అధికారులు ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యారు. తెలంగాణలోని 33 జిల్లాల నుంచి వివిధ స్కూల్స్, కాలేజీల నుంచి వచ్చిన విద్యార్థుల మార్చ్ తో మంత్రి వాకిటి శ్రీహరి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా లేజర్ షో, శివమణి ప్రదర్శన ఆకట్టుకున్నాయి. సీఎం కప్ 2025 సెకండ్ ఎడిషన్ ను ప్రారంభిస్తున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి ప్రకటించారు. రాష్ట్రాన్ని క్రీడల్లో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చారన్నారు. ఆటల్లో క్రమశిక్షణ ఉంటేనే విజయం సాధ్యం అన్నారు. అంతర్జాతీయ పోటీల్లో క్రమశిక్షణ లేకపోవడం వల్లనే విజయాలు సాధించలేకపోతున్నాం అన్నారు. క్రీడల్లో స్వార్థం, నైపుణ్యం ఉంటేనే రాణిస్తాం. బాల్యంలో ఒక లక్ష్యం పెట్టుకుంటేనే మంచి భవిష్యత్ ఉంటుంది.

# ఆయిల్ పామ్ సాగుతో తెలంగాణ రైతాంగానికి మహార్దశ

- ఈ ఏడాది 1.25 లక్షల ఎకరాల్లో సాగుకు రూ.456 కోట్లు కేటాయింపు
- పామాయిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలి
- దేశవ్యాప్తంగా 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాలి

**కామారెడ్డి జిల్లాలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్‌లో మంత్రి తుమ్మల**



కామారడ్డి,ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుతో రైతాంగానికి మహర్దశ పట్టనుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం పాల్వంచమర్రి గ్రామంలో ఉద్యాన ,పట్టు పరిశ్రమ శాఖతో పాటు హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సింగిరెడ్డి బలరాం ఆరున్నర ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటిన అనంతరం మంత్రి మాట్లాడుతూ, సంప్రదాయ పంటలతో నష్టాలు ఎదుర్కొంటున్న రైతులకు ఆయిల్ పామ్ సాగు దీర్ఘకాలిక లాభాలను అందిస్తుందని తెలిపారు. పామాయిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలంటే దేశవ్యాప్తంగా సుమారు 70 లక్షల ఎకరాల్లో

మిగతా 2లో..

# సంపాదకీయం

## ఎన్నికల ఫలితాలు పనితీరుకు గీటురాయి కాదు !

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రయోజనాత్మక నిర్ణయాలు ఇంకా తీసుకోలేదు. అయితే వరుస ఎన్నికల్లో గెలవడం వల్ల అధిష్టానం వద్ద మార్కులు కొట్టేశారు. మంత్రులంతా కలసి కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్‌ను కలిసి శహభాష్ అనిపించుకున్నారు. ఇలాగే పనిచేయండని కాంగ్రెస్ అగ్రనేతలు దీవించి పంపారు. ఇది మాత్రమే కాంగ్రెస్ విజయం కాదు. ఢిల్లీలో కూర్చున్న నేతలకు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన లేదు. సిఎం రేవంత్ కూడా క్షేత్రస్థాయి సమస్యలపై ఇంకా దృష్టి సారించలేదు. ప్రధానంగా తాగు,సాగునీటి సమస్యలు, రైతుల నుంచి ధాన్యం సేకరణ, గిట్టుబాటు ధరలు అందించడం, నిరుద్యోగ సమస్యలు తీర్చడం వంటివన్నీ ప్రధానంగా వెన్నాడుతున్నాయి. క్షేత్రస్థాయిలో తెలంగాణలో అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. కెసిఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఉన్న సమస్యలే ఇంకా ఉన్నాయి. అవేవీ పరిష్కారం కాలేదు. రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. అంతకు ముందు పంచాయితీ, ఇంకా అంతకుముందు రెండు ఉప ఎన్నికలు జరిగాయి. వీటన్నింటిలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇవన్నీ కూడా కాంగ్రెస్ పాలనకు గీటురాయి కాబోవు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వంపై కొంత కాలంగా విరుచుకుపడుతోంది. రేవంత్‌రెడ్డి సర్కార్ పనైపోయినట్టేనని ప్రచారం చేస్తోంది. ఆ పార్టీ నాయకులు అది నిజమని కూడా నమ్ముతున్నారు. ఈ ప్రచారానికి తోడు ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినందున ఇటీవలి వరుస ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే బిఆర్ఎస్ అంచనాకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించింది. కేటీఆర్,హరీష్ రావులుకు ఈ ఫలితాలు ఓ రకంగా హెచ్చరిక లాంటివి. ఎందుకంటే గత పాలనలో తాము చేసిన పాపాలను పక్కన పెట్టి అదేపనిగా విమర్శలు చేస్తూ పోతే ప్రజలు ఆదరిస్తారని అనుకుంటున్నారు. ప్రజలు అన్ని విషయాలు తెలుసుకుంటున్నారు. ఏవరేమిటో గ్రహిస్తున్నారు. అయితే సిఎం రేవంత్ అందరినీ కలుపుకుని వరుస విజయాలను సాధిస్తున్నారు. కాంగ్రెస్ అంటేనే అసమ్మతి గుర్తుకు వస్తుంది. ఆ పార్టీలో ఎవరికి వారే ముఖ్యమంత్రి స్థాయి నాయకులమని భావిస్తారు. ఏక నాయకత్వాన్ని అంగీకరించరు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇప్పటికీ తమ నేతగా అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఆయన జూనియర్ అని పలువురు వ్యాఖ్యానిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. లాటరీ తగిలినట్టు రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి పదవి దక్కిందని బిఆర్ఎస్ చేస్తున్న ముఖ్యంగా కెటిఆర్ చేస్తున్న ఆరోపణఅలను వీరు కూడా భావిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవ్వరినీ నొప్పించకుండా వెళుతోంది. అందుకే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంది. అయితే, రేవంత్‌రెడ్డి మాత్రం వ్యూహాత్మకంగా పార్టీలో, ప్రభుత్వంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ, అగ్ర నాయకకతంవ ముందు మార్కులు కొట్టేస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు తనకున్న పట్టు ఏమిటో నిరూపించుకుంటున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో మంత్రులందరికీ జిల్లాల వారీగా బాధ్యతలు అప్పగించి సమన్వయం చేసుకొని సత్ఫలితాలను సాధించారు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ మంచి ఫలితాలను సాధించేలా రేవంత్‌రెడ్డి వ్యూహ రచన చేశారు. తనకంటే ఎంతో మంది సీనియర్లున్న కాంగ్రెస్‌ను ఏక తాటిపై నడిపించడంలోనూ రేవంత్‌రెడ్డి కృతకృత్యులయ్యారు. కాంగ్రెస్ సీనియర్లు కూడా తన నాయకత్వాన్ని అంగీకరించక తప్పని పరిస్థితిని కల్పిస్తూ వస్తున్నారు. రాజకీయాల్లో పార్టీలకైనా, నాయకులకైనా ఎన్నికల ఫలితాలే గీటురాయి. మొన్న పంచాయతీ ఎన్నికలు, నిన్న మునిసిపల్ ఎన్నికల్లో 60 శాతంపైగా స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా తన నాయకత్వ విషయంలో ఎదురవుతున్న ఆటంకాలను ఆయన అధిగమిస్తూ వచ్చారు. ఈ ఫలితాలతో పాటు తెలంగాణలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు ముఖ్యమంత్రిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నట్టుగా ఉంది. తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం కూడా రేవంత్ భుజం తట్టి ప్రోత్సహించింది. శహభాష్ అంటూ పొగిడింది. ఇలాగే నడవండి అంటూ అందరినీ కలిపి సూచించింది. అయితే ఇవొక్కటే రేపటి గెలుపునకు బాటలు వేయవు. గుణాతమక మార్పులు రావాలి. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించడం లేదు. మంత్రులు వసూల్ రాజాలుగా మారారని పుంఖానుపుంఖానుగా ఆరోపణలు వస్తున్నాయి. పర్సంటేజీలకు అలవాటు పడ్డారని అంటున్నారు. ప్రభుత్వంలో సమన్వయం, జవాబుదారీతనం పెంపొందించాలి. అదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తగ్గించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. ఈ అంశంపై కూడా ముఖ్యమంత్రి దృష్టి సారించాలి. ఉద్యోగుల్లో లంచావతారాలు పెరిగాయి. విద్యుత్ శాఖలో ఏకబిగిన ఓ 9మందిని సస్పెండ్ చేశారు. రోజుకోచోట్ ఎక్కడో ఒక ఉద్యోగి లంచం తీసుకుంటూ పట్టుబడుతున్నాడు. ఈ సమస్య పోవాలి. గంజాయి బ్యాచ్‌లను నిరోధించాలి. అయితే ఇల్లు అలకగానే పండుగ కాదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు. ఈ ఫలితాలు ప్రభుత్వంలో, పార్టీలో రేవంత్‌రెడ్డి స్థానం మరింత పటిష్ఠమవడానికి మాత్రమే ఉపయోగపడతాయి. సార్వత్రిక ఎన్నికలకు ఇంకో మూడేళ్ల వ్యవధి ఉంది. 2029లో జమిలి ఎన్నికలు వస్తాయని చెబుతున్నారు. అది నిజమైతే బీఆర్ఎస్‌కు మైనస్ అవుతుంది. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోగలగాలి. అందుకు కార్యాచరణ అవసరం.

# సాంకేతిక విప్లవంలో ఇదో అంకం

మొదటిపేజీ తరువాయి..

మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో ప్రస్తావించారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించ గలదని, నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానసిక మేథస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని వివరించారు. ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని.. కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వాటిని భారత్ అందిపుచ్చుకోవాలి. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలి. ప్రతి ఆరు నెలలకోసారి హైదరాబాద్ వంటి ప్రదేశంలో ఏఐ సదస్సులు జరగాలని రేవంత్ అన్నారు. ప్రపంచంలోని టెక్నాలజీ దిగ్గజాలన్నీ ఈ సదస్సుకు వచ్చాయని, ఆలోచనలే మన జీవితాలను మార్చివేస్తాయని చెప్పారు. మనిషి అత్యున్నత ఆవిష్కరణ అయిన ఏఐ ఫలితాలు మన కోసం చూస్తున్నాయి. మనిషి కంటే ఏఐకి ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని సీఎం స్పష్టం చేశారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సూచించారు.

ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ.. కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని పేర్కొన్నారు. అయితే సరైన రీస్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించబడే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. యువతను ఏఐ - ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు.స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే 'ఏఐ స్టార్టప్ విలేజ్'ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశర చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు.సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా.. ఏఐ అభివృద్ధి ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ మార్పు యుగంలో భారత్ నాయకత్వం వహించాల్సిన సమయం ఇదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

### ఎన్నికల ముందు బాండ్ పేపర్ల

# గతేమయ్యింది?

మొదటిపేజీ తరువాయి..

అంటూ ప్రశ్నించారు. నెలకు రూ. 2500 ఇస్తామని ఆశచూపి మహిళల ఓట్లు దండుకున్నారు. ఒక్కరికైనా రూపాయి ఇవ్వలేదని ఆరోపించారు. వెంటనే బ్జడెట్‌లో మహిళలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ ఇచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఎగ్గొట్టారని, రాజీవ్ యువ వికాసం అంతా బూటకమని మండిపడ్డారు. కాంగ్రెస్ తెచ్చిన ఎస్సీ, బీసీ, రైతు డిక్లరేషన్లన్నీ ఉత్త మాటలే. అసెంబ్లీలో మాయ మాటలు మాని, వాస్తవ బడ్జెట్ ను ప్రవేశపెట్టాలని కోరారు. ఈ నెల 26వ తేదీ నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రజలకిచ్చిన హామీలకు నిధులు కేటాయించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను డిమాండ్ చేశారు. చదువుకునే పిల్లలకు టెన్త్ పాస్ అయితే రూ. 10వేలు, ఇంటర్ పాస్ అయితే రూ. 25 వేలు, డిగ్రీకి రూ. 50వేలు, పీజీ చదివితే లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి, ఈరోజు వరకు ఒక్క విద్యార్థికి కూడా ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, ఏటా రూ. 20 వేలు కోట్ల బ్జడెట్ కేటాయిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక బీసీలకు కాంగ్రెస్ పార్టీ మొండిచేయి చూపిందని విమర్శించారు . వరంగల్ సభలో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ అని చెప్పి మాయమాటలు చెప్పారని, ఏటా రూ. 15వేలు రైతుబంధు, పంటల బీమా, అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి రైతులను నిలువునా దగా చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, యువత.. ఇలా అన్ని వర్గాలను మోసం చేసిందని పేర్కొన్నారు. గతంలో అవ్వాతాతలకు కేవలం రూ. 200 ఉన్న పెన్షన్‌ను కేసీఆర్ రూ. 2 వేలకు చేయగా కాంగ్రెస్ రూ. 4వేలు ఇస్తామని హామీ ఇప్పటి వరకు నెరవేర లేదని అన్నారు. ఈనెల 26న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో బీడీ కార్మికులు, వృద్ధులు, వితంతువులు, ఎయిడ్స్ బాధితులు, గీత , చేనేత కార్మికులందరికీ తక్షణమే రూ. 4వేలు పెన్షన్ ఇచ్చేలా నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్జడెట్‌లో చెప్పిన మాటలకు కూడా విలువ లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఈ బడ్జెట్‌నైనా వాస్తవాల ఆధారంగా, వాస్తవికతకు దగ్గరగా రూపొందించాలని, రూ. 4000 పెన్షన్, మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చే హామీలను అమలు చేసేలా బ్జడెట్‌లో నిధులు పొందుపరచాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. అన్నదాతల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దేవాదుల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు నీరు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. రైతులపై పగబట్టారా..? అంటూ ఫైర్ అయ్యారు. కనీసం కాలువలు కూడా తవ్వలేకపోయారని మండిపడ్డారు. వరంగల్ జిల్లాలో హరీశ్‌రావు శుక్రవారం పర్యటించారు. దేవన్నపేట పంప్‌హౌస్ దగ్గర దేవాదుల మోటార్లని పరిశీలించాక మీడియాతో మాట్లాడారు. మోటార్లు ఎందుకు ఆగాయంటూ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోదావరిలో నీరు వృథాగా పోతున్నా... దేవన్నపేటలో మూడు మోటార్లు పది రోజులుగా ఎందుకు పని చేయడం లేదని ప్రశ్నించారు. గతంలో మంత్రులు వచ్చి మోటార్లు ప్రారంభిస్తామని చెప్పి.. చివరకు ప్రారంభించకుండా వెళ్లారని దుయ్యబట్టారు. రైతులపై పగబట్టారా..?, కనీసం కాలువలు కూడా తవ్వలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పుడు 60వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. దేవాదుల ప్రాజెక్టులో అతి పొడవైన, లోతైన పంప్ హౌస్ దేవన్నపేట అని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే దేవాదుల థర్డ్ ఫేస్ పూర్తి చేశామని హరీశ్‌రావు ప్రస్తావించారు. నాడు దేవాదులపై కాంగ్రెస్ చిన్నచూపు చూస్తే... కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు పూర్తి చేశారని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో దేవాదుల ఆయకట్టును 3లక్షల 17వేల ఎకరాలకు పెంచామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్.. వరంగల్ జిల్లా రైతాంగం నోరుకొడుతోందని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో దేవాదులపై రూ.7,300 కోట్లు ఖర్చు చేశామని, 80శాతం ప్రాజెక్టు పూర్తి చేశామని చెప్పుకొచ్చారు. 2026 మార్చి కల్లా దేవాదుల పూర్తి చేస్తామని మంత్రులు చెప్పారని... ఇప్పటికీ పైసా పని కూడా చేయలేదని నిలదీశారు. పెద్ద పెద్ద డైలాగులు కొట్టిన మంత్రులు ఎక్కడికి పోయారని హరీశ్‌రావు నిలదీశారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అన్నివిధాలా అండగా నిలిస్తే కాంగ్రెస్ సర్కార్ మాత్రం ఏమీ పట్టనట్టుగా ఉంటోందని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తమ హయాంలో దేవాదుల ప్రాజెక్టు మీద రూ.7,300 కోట్లు ఖర్చు పెట్టి 80 శాతం పనులు పూర్తి చేశామని పేర్కొన్న ఆయన రేవంత్ ప్రభుత్వం కనీసం రూ.2 వేల కోట్లు కూడా ఖర్చు చేసేందుకు సిద్ధంగా లేదని మండిపడ్డారు.'కేసీఆర్ పాలనలో మేము దేవాదుల ప్రాజెక్టుకు ప్రాధాన్యమిచ్చాం. రూ.7.300 కోట్ల ఖర్చుతో 47 వేలు ఉన్న ఆయకట్టును, 3 లక్షల 17 వేల ఎకరాలకు పెంచాం.

# ఏలియన్స్ గుట్టు బయటపెడతాం

మొదటిపేజీ తరువాయి..

ప్రక్రియను ప్రారంభించాలని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశించారు. గ్రహాంతరవాసులు, గుర్తుతెలియని ఎగిరే వస్తువులకు సంబంధించిన రహస్య ఫైళ్లను గుర్తించి.. వాటిని బహిర్గతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ట్రంప్ తీసుకున్న ఈ సంచలన నిర్ణయంతో గ్రహాంతర వాసుల ఉనికిపై దశాబ్ద కాలంగా సాగుతున్న అమెరికన్ల ఉత్కంఠకు తెరపడనుంది. ప్రజల్లో ఈ రహస్యాల పట్ల ఉన్న ఆసక్తిని తీర్చాలని భావించే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తన ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ పేర్కొన్నారు. యూఎస్ మాజీ ప్రెసిడెంట్ బరాక్ ఒబామా.. గ్రహాంతరవాసులు ఉన్నారని ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో వ్యాఖ్యానించడంతో ఈ వివాదం రాజుకుంది. దీనిపై ఒబామా నాడు మాట్లాడుతూ.. 'గ్రహాంతర వాసులు ఉన్నది నిజమే కావచ్చు. కానీ నేనెప్పుడూ వారిని చూడలేదు' అని అన్నారు. అమెరికాలోని ఏరియా 51లో వారిని దాచిపెట్టారనే ప్రచారంలో ఎలాంటి వాస్తవమూ లేదని ఆయన వ్యాఖ్యానించారు. తన పదవీ కాలంలో ఏలియన్స్ భూమిపై సంచరించినట్టు ఎలాంటి ఆధారాలూ లభించలేదని స్పష్టం చేశారు. అయితే.. ఈ సమాచారాన్ని ఒబామా బహిర్గతం చేయడాన్ని తప్పుబట్టారు ట్రంప్. క్లాస్గి÷డ్ సమాచారాన్ని బయటపెట్టి ఒబామా పెద్ద తప్పుచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైరల్ అయిన ఒబామా 'ఏరియా 51' వ్యాఖ్యలను ట్రంప్ ఉదహరిస్తూ.. 'ఏలియన్స్‌లో ఎవరున్నారో నిజంగా నాకు తెలియదు. కానీ ప్రభుత్వం వద్దనున్న సమాచారాన్ని మాత్రం బయటపెడతాను' అని ట్రంప్ పేర్కొన్నారు. అయితే.. గ్రహాంతర సాంకేతికతకు సంబంధించి తమ వద్ద ఎలాంటి ఆధారాలూ లభించలేదని 2024 మార్చిలో పెంటగాన్ ఓ నివేదికలో పేర్కొంది. రెండో ప్రపంచ యుద్ధం అనంతరం.. వాటికి సంబంధించిన సమాచారమేమీ లేదని.. ఆకాశంలో కనిపించిన వింత వస్తువులు సహజమైనవి కావచ్చని స్పష్టం చేసింది. కానీ దీనిపై ఇప్పుడు ట్రంప్ సెక్రటరీ ఆఫ్ వార్ సహా ఇతర ఏజెన్సీ సంస్థలను రంగంలోకి దింపి ఈ రహస్య ప్రక్రియను ఛేదించేందుకు యత్నించడం చర్చనీయాంశమైంది. అయితే.. ఈ రహస్య పత్రాలను ప్రజల ముందుకు తీసుకువస్తారా లేదా అనే విషయమై ఎలాంటి స్పష్టతనివ్వలేదు ట్రంప్. ఈగ్గ÷ళ్లలో అత్యంత సంక్లిష్టమైన, ఆసక్తికరమైన, ముఖ్యమైన విషయాలకు సంబంధించిన సమాచారం ఏది ఉన్నా బహిర్గతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏది ఏమైనా ట్రంప్ తాజా నిర్ణయంతో.. అంతరిక్షంలో ఉన్న ఇతర జీవుల ఉనికిపై అమెరికా ప్రభుత్వ అధికారిక వైఖరి ఏంటనే దానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దీంతో ఎన్నో ఖగోళ విషయాలు బయటకు వస్తాయని, చాలా మందికి అంతుచిక్కని ప్రశ్నలకు సమాధానం లభించనుందని శాస్త్రవేత్తల్లో ఆసక్తి నెలకొంది.

# గురుకులాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు

మొదటిపేజీ తరువాయి..

నోడల్ అధికారుల నియామకానికి ఆదేశాలు జారీ చేసింది. డిటైల్డ్ ఎంక్వైరీ క్యాలెండర్ సిద్ధం చేయాలని సూచించింది. జిల్లా షెడ్యూల్ ప్రకారం.. తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆకస్మిక సందర్శనలతో పాటూ పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్ణయం తీసుకుంది. తనిఖీ నివేదికలను వెంటనే అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది. అధికారులు తీసుకున్న చర్యల వివరాలు వెంటనే తెలియజేయాలని హుకుం జారీ చేసింది. ప్రతి నెలా 5వ తేదీలోపు నివేదిక సమర్పణని తప్పనిసరి చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ వద్ద అనూహ్య ఘటన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):

ఢిల్లీలోని భారత్ మండపం వేదికగా జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో శుక్రవారంనాడు అనూహ్య సంఘటన చోటుచేసుకుంది. పలువురు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పి వీరంగం చేశారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏఐ సమ్మిట్ జరుగుతున్న ఒక హాలులో ఈ ఘటన చోటుచేసుకుందని, కొందరు గుంపుగా వేదిక వద్దకు చేరి చొక్కాలు విప్పి గాలిలో ఊపుతూ నినాదాలు చేశారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కాగా, ఈ ఘటనకు సంబంధించి పలువురిని నిర్బంధంలోకి తీసుకున్నామని, భారత్ మండపంలోకి ఈ గ్రూప్ ఎలా ప్రవేశించిందనే దానిపై దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు పాస్‌తో లోపలకు ప్రవేశించారా, క్యూఆర్ కోడ్‌తో లోపలకు వచ్చారా అనేది ఆరా తీస్తున్నారు.


ఏఐ సదస్సులో యువజన కాంగ్రెస్ కార్యకర్తల ఆందోళనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనను బీజేపీ ఐటీ విభాగం చీఫ్ అమిత్ మాలవీయ ఖండించారు. కాంగ్రెస్ చర్య దేశానికి సిగ్గుచేటని, చేసిన పనికి కాంగ్రెస్ సిగ్గుపడాలని అన్నారు. 'ఇది నేషనల్ షేమ్. టెక్నాలజీలో నాయకత్వం, ఇన్నొవేషన్‌కు పెద్దపీట వేస్తూ ప్రతిష్టాత్మక గ్లోబల్ ఏఐ సమ్మిట్‌కు భారత్ అతిథ్యం ఇస్తుంటే కాంగ్రెస్ పార్టీ అప్రతిష్టపాలు చేయాలనుకుంటోంది' అని అమిత్ మాలవీయ తప్పుపట్టారు. గ్లోబల్ టెక్నాలజీ పవర్‌హౌస్‌గా నిలిచేందుకు భారత్ కృషి చేస్తుంటే ఇలాంటి దుశ్చర్యలు దేశప్రయోజనాలకు భంగకరమని అన్నారు.

### ఆయిల్ పామ్ సాగుతో తెలంగాణ రైతాంగానికి

# మహర్దశ

మొదటిపేజీ తరువాయి..

ఆయిల్ పామ్ సాగు చేపట్టాల్సిన అవసరం ఉందని, ఈ పంట రైతుల కుటుంబాలను ఆర్థికంగా బలపరుస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 2.88 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ఉన్నదని, ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు 32,923 మంది రైతులు 1,05,455 ఎకరాల్లో ఈ పంట సాగును చేపట్టారని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1.25 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగును విస్తరించేందుకు రూ.456 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు ప్రాసెసింగ్ మిల్లులు పనిచేస్తుండగా, సిద్దిపేట జిల్లా నర్మేట్టలో నిర్మాణం పూర్తయిన ఫ్యాక్టరీ త్వరలో అందుబాటులోకి రానుందని మంత్రి చెప్పారు. ఆయిల్ పామ్ సాగులో అంతర పంటలను సాగు చేస్తూ రైతులు అధిక లాభాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ పంట నాలుగు సంవత్సరాల్లో దిగుబడిని ఇవ్వడం ప్రారంభించి 30 నుంచి 40 సంవత్సరాల పాటు ఆదాయం అందిస్తుందని పేర్కొన్నారు. అంతేకాకుండా అంతరపంటల ద్వారా కూడా అధిక లాభాలను పొందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆయిల్ పామ్ సాగు చేపట్టాలనుకునే రైతులకు ఆయిల్ పామ్ మొక్కలు, ఎరువులు, డ్రిప్ సౌకర్యాలను ప్రభుత్వం రాయితీ మీద అందిస్తుందని, రైతుకు ఎకరాకు రూ.51,000 సబ్సిడీ రూపంలో అందచేయడం జరుగుతున్నదని, అందుబాటులో ఉన్న ఈ అవకాశాలను వినియోగించుకుని రైతులు పెద్దఎత్తున ఆయిల్ పామ్ సాగును చేపట్టాలని మంత్రి సూచించారు. కామారెడ్డి జిల్లాలో 20 వేల ఎకరాలకు పైగా ఆయిల్ పామ్ సాగును విస్తరించేందుకు రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ పంట ద్వారా ఎకరానికి సంవత్సరానికి రూ.2 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశముందని, మార్కెట్ సమస్యలు లేకుండా సాగు చేయగల పంట ఇదేనని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల మాదిరిగా కామారెడ్డి జిల్లా కూడా ఆయిల్ పామ్ సాగులో ముందంజలో నిలవాలని సూచించారు. హిందుస్థాన్ యూనిలీవర్ ప్రతినిధి వరుణ్ మెహత



మాట్లాడుతూ కంపెనీ తరపున సాగు, మార్కెటింగ్‌కు పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపారు. డ్రిప్ సౌకర్యానికి అదనంగా కంపెనీ ద్వారా రూ.5,000 ప్రోత్సాహకంగా ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ మదన్ మోహన్, ఉద్యాన శాఖ అదనపు డైరెక్టర్ సరోజిని, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి జ్యోతి, మున్సిపల్ చైర్‌పర్సన్, సర్పంచ్ శేకర్ తదితరులు పాల్గొన్నారు. హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ ప్రతినిధులు వి÷-లలెం యూజెన్, యోగేష్ మిశ్రా, విపుల్ పాటిల్, వరుణ్ మెహత, సుందర్ మహాజన్, రతీష్ మాత్యు, విజయ రంగస్వామి కూడా హాజరయ్యారు.

# సంత్ సేవాలాల్ స్ఫూర్తితో పిల్లల్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలి

## ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా నల్లమల అడవుల్లో మందిరం ఏర్పాటు చేస్తాం

ఖానాపూర్ ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి ) సంత్ సేవాలాల్ ను స్ఫూర్తి తీసుకొని నితమ పిల్లలను ఉన్నత స్థాయి విద్యావేత్తలు గా తయారు చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే నిర్మల్ డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ స్పష్టం అన్నారు నిర్మల్ జిల్లా స్థాయి సంత్ సేవాలాల్ 287 వ జయంతి వేడుకలు ప్రభుత్వపరంగా శుక్రవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో నిర్వహించారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జ పటేల్ అధ్యక్షతన జరిగిన సేవాలాల్ జయంతి వేడుకల్లో నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ఉట్నూర్ ఐటిడిఏ పిఓ యువరాజ్ మర్మత్, మాజీ ఎమ్మెల్యే అజ్మీరా రేఖ నాయక్, బిక్షు మహారాజ్, లింబ బాపూజీ మహారాజ్ తో కలిసి పాల్గొన్నారు. లంబాడాల ఆరాధ్య దైవమైన సంతు సేవాలాల్ జయంతి వేడుకలకు నిర్మల్ జిల్లా నుండి బంజారా లు పెద్ద ఎత్తున ఖానాపూర్ తరలివచ్చారు. వారి సంస్కృతి సాంప్రదాయాలను ఉట్టిపడే విధంగా వస్త్రాలను ధరించి కార్యక్రమంలో నృత్యాలు చేశారు. కార్యక్రమానికి ముందుగా పట్టణంలో సంతు సేవాలాల్ జయంతి సందర్భంగా ఊరేగింపును నిర్వహించారు. స్థానిక బాలికల సెకండరీ పాఠశాల ముందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముందుగా సంతు సేవాలాల్ మహారాజ్ కు బోగ్ బండారు ను నిర్వహించి ప్రత్యేక






పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేదమా బొజ్జు పటేల్ బంజారా భాషలో ప్రసంగించి ఆకట్టుకున్నారు. విద్యనే సర్వరోగ నివారిణి అని తెల్చి చెప్పారు. తన మొదటి ప్రాధాన్యత విద్యకే ఇస్తానని వెనుకబాటు తనానికి పేదరిగానికి నిరక్షరాస్యత కారణమని చదువుతూనే మనిషి అభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. నిర్మల్ లో నిర్మాణం అవుతున్న సంతు సేవాలాల్ మందిర నిర్మాణాన్ని పూర్తి చేయిస్తామని అన్నారు. బాసర లో సంతు సేవాలాల్ మందిర నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మారుమూల గ్రామాల్లో విద్యుత్ సమస్య రహదారుల సమస్య ఏర్పడ డానికి కారణం కేంద్ర ప్రభుత్వమే నని అటవీ అడ్డంకులతో మారుమూల గ్రామాలు అభివృద్ధి చెందడం లేదని మారుమూల గ్రామాల్లో అభివృద్ధికి అడ్డుగా ఉన్న అటవీ అనుమతులను కేంద్ర ప్రభుత్వంతో అనుమతులు ఇప్పించాలని వేదికపై ఉన్న బిజెపి ఎమ్మెల్యేలైన మహేశ్వర్ రెడ్డి రామారావు పటేల్ ను కోరారు. రాష్ట్రం పరిధిలో ఉన్న సమస్యలన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు తాను శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. పోడు భూముల సమస్యల పరిష్కారానికి కూడా చేపట్టేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. ప్రశ్నించేవాడు ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రతిపక్షాలు కూడా ఉండాలని తాను కోరుకుంటున్నా నని సమస్యలు గుర్తించి ప్రశ్నించిన పుడే ప్రభుత్వాలు ఆ సమస్యలను పరిష్కరిస్తాయని అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా మహబూబ్ నగర్ జిల్లా నల్లమల్ల అడవుల్లో ఇరవై ఎకరాల స్థలంలో సంతు సేవాలాల్ మందిరం నిర్మించి ప్రపంచంలో ఒక టూరిజం స్పాట్గా ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటిడబ్ల్యుఓ అంబాజీ, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, బంజారా సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అమర్ సింగ్ తిలావత్, తహసీల్దార్లు ప్రభాకర్, సుజాత రెడ్డి, ఎంపీడీవోలు రమాకాంత్, జలగం సునీత కౌన్సిలర్లు రాజుర సత్యం, నిమ్మల రమేష్, సంత్ సేవాలాల్ మహారాజ్ నిర్మల్ జిల్లా ఉత్సవ సమితి అధ్యక్షులు రాథోడ్ తుకారాం నాయక్, మాజీ జెడ్పిటిసి సభ్యులు రాథోడ్ రాము నాయక్, జాను బాయ్, నాయకులు జాదవ్ వెంకట్రావు, బుక్య గోవింద్, ప్రేమ్ సింగ్, రాజేశ్వర్ నాయక్, కిషన్ నాయక్, ముఖ్య రమేష్, రాజేందర్ నాయక్, చంద్రశేఖర్ నాయక్, రాజేష్ నాయక్, అశోక్ నాయక్, రాజేష్ బాబు, సిద్ధార్థ నాయక్, వాల్ సింగ్ తోపాటు పలు పార్టీలకు చెందిన బంజారా నాయకులు పాల్గొన్నారు. నిర్మల్ ఏఎస్పీలు ఉపేందర్ రెడ్డి సాయికిరణ్ ప్రత్యక్ష పర్యవేక్షణలో సీఐ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## రామాలయం ఆవరణ లో టాయిలెట్స్ నిర్మాణానికి భూమి పూజ

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి): మండలంలోని చామనపల్లి గ్రామంలో గల రామాలయ గుడి ప్రాంగణ



ఆవరణలో భక్తులకు సౌకర్యార్థం కోసం ఈజీఎస్ 3 లక్షల రూపాయల నిధులతో టాయిలెట్స్ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ లక్ష్మీ సుదర్శన్ శుక్రవారం రోజున భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగారెడ్డి, ఈసీ దినేష్, టి ఏ బీము, పంచాయతీ సెక్రెటరీ వనిత, గ్రామ వీ డి సి సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ డివిజన్ చాత్తాద శ్రీవైష్ణవ సంఘ అధ్యక్షుడిగా మంత్రరాజం దేవేందర్

ఖానాపూర్ ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి ): రాష్ట్ర చాత్తాదా శ్రీవైష్ణవ సంఘ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా ఖానాపూర్ డివిజన్ సంఘ ఎన్నికలు స్థానిక టీఎన్జీవో హోం లో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి ఈ ఎన్నికల నిర్వహణ సంఘ వ్యవస్థాపకులు వెంకట నరసయ్య తూప్రాన్ శ్రీనివాస్ తిరుక్కోవెల జనార్ధన్ల పర్యవేక్షణలో శుక్రవారం ఏకగ్రీవంగా జరిగాయి సంఘ



డివిజన్ శాఖ అధ్యక్షులుగా మంత్రరాజం దేవేందర్ ప్రధాన కార్యదర్శిగా ఆసూరి సంతోష్ కుమార్ కోశాధికారిగా శ్రీపెరంబదూరి శ్రవణ్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్గాచింతమని శ్రీనివాస కృష్ణ స్వామి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీపెరంప దూరు వెంకట నరసయ్య గౌరవ అధ్యక్షులుగా బండపాటి మనోహర్ స్వామి సమన్వయకర్తగా తూప్రాన్ శ్రీనివాస్ తో పాటు ఉపాధ్యక్షులుగా ఎస్ కృష్ణ చైతన్య గోవర్ధన మధుసూదన ఆచారి వింజమర రాజకుమార్ సంయుక్త కార్యదర్శులుగా తూప్రాన్ వేణుగోపాల్ రామానుజపురి శ్రీధర్ ప్రచార కార్యదర్శిగా తిరుక్కోవేల పనింద్ర కుమార్ (పెద్దోడు )న్యాయ సలహాదారులుగా మంత్రరాజం సురేష్ కుమార్ న్యాయవాది సాంస్కృతిక కార్యదర్శిగాజువ్వి దేవేందర్ సాంప్రదాయ కార్యదర్శులుగా పురోహితులు నందా కిషోర్ ఆచార్య బండపాటి రమేష్ స్వామి ముఖ్య సలహాదారులుగా ఆర్తి నరసింహం స్వామి మంత్రరాజం అల్వార్ చారి తిరుక్కోవెల జనార్ధన్ డాక్టర్ రాము నంద స్వామి రామానుజపురి రాములు కార్యవర్గ సభ్యులుగా బండపాటి సంతోష్ స్వామి నాగరాజుల శ్రీనివాస్ శ్రీరాముల కన్నయ్య గోవర్ధన ప్రసాద్ తిరునగరి రంగాచారి నల్లూరి శ్రీధర్ తదితర కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నిర్వహకులు తెలిపారు ఈ కార్యవర్గం 2026 2028 వరకు కొనసాగుతుందన్నారు.

## ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించిన కాయకల్ప టీం

ఖానాపూర్ ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి ) నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రభుత్వ కమ్యూనిటీ హాస్పిటల్ ను కాయకల్ప టీం వైద్యాధికారులు శుక్రవారం సందర్శించారు ఈ సందర్భంగా ఆసుపత్రిలో గల



వసతులు పారిశుభ్రత వైద్యాధికారుల సిబ్బంది సేవలను తెలుసుకున్నారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాంకిడి ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన సివిల్ సర్జన్ తో పాటు ముగ్గురు హెడ్ నర్సులు ఈ ఆస్పత్రి సందర్శించి క్షుణ్ణంగా అన్ని వార్డుల తోపాటు అన్ని వసతులను వైద్య సేవలను పరిశీలించామని తెలిపారు అనంతరం రాష్ట్రస్థాయి కాయకల్ప టీం సైతం ఈ ఆసుపత్రులను సందర్శించి సేవలో పారిశు భ్రతల్లో నాణ్యతను పాటించినట్లయితే ప్రోత్సాహక ప్రశంస పత్రాలతో పాటు ఆసుపత్రి అభివృద్ధికి నిధులు ప్రత్యేకించి విడుదల చేస్తారనిఅన్నారు ఇందులో ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ హర్షవర్ధన్ సిబ్బంది శ్రావణి,సుష్మ,వేరో నీకా తదితరులు పాల్గొన్నారు.

## రూ. 12లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ

ఖానాపూర్, ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి ) : ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లపూర్ గ్రామంలో రూ. 12 లక్షలతో నిర్మాణం చేసే అంగన్వాడీ భవణానికి శుక్రవారం నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో అంగన్వాడీ పక్క భవనాలను నిర్మిస్తాం అని, అంగన్వాడీ లోని పిల్లలకు,గర్భిణి స్త్రీలకు ఆరోగ్యకరమైన పౌష్టికాహారం , ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్మన్ పదవిని మైనార్టీ ముస్లిం కు ఇవ్వాలి

ఖానాపూర్, ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి ) : నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ పదవి



ముస్లిం మైనారిటీకి ఇవ్వాలని, బీజేపీ, బీఆర్ఎస్ కూటమి ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో మైనార్టీకి చైర్మన్ పదవి ఇవ్వాలని ముస్లిం సంఘాల నేతలు పలువురు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముస్లిం మైనారిటీ సంఘాల నాయకులు మాట్లాడారు. ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ పదవి ఈ సారి జనరల్‌గా ఉండటం వలన భవిష్యత్తులో మైనారి టీలకు మరల అవకాశం రావడం కష్టమని పేర్కొన్నారు. బీజేపీ అలాగే బీఆర్ఎస్ నాయకులు నిర్వహించిన పత్రికా సమావేశంలో కూటమి ఒప్పందం కుదిరిందని, చైర్మన్ పదవిని ఒకరు 2 సంవత్సరాలు, మరొకరు 3 సంవత్సరాల కాలానికి పంచుకునే విధంగా ముందుకు వస్తున్నట్లు ప్రకటించా రని, ఈ క్రమంలో తమ వద్ద ఉన్న ముస్లిం కౌన్సిలర్‌ను చైర్మన్‌గా ఎన్నుకోవాలని కోరారు. ప్రస్తుతం మున్సిపా లిటీలో హంగ్ పరిస్థితి నెలకొన్నందున, సామాజిక సమతుల్యతను దృష్టిలో ఉంచుకొని ముస్లిం మైనారిటీ లకు చైర్మన్ పదవి కేటాయించి, మైనారిటీ వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడం ప్రజాస్వామ్య పరిరక్ష ణలో భాగమని పేర్కొన్నారు. ఖానాపూర్ పట్టణ అభివృద్ధికి ఇది దోహదం చేస్తుందని వారు అభిప్రాయ పడ్డారు. సమావేశంలో ఖానాపూర్ మస్జీద్ కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు, ఖుబా మస్జీద్ అధ్యక్షులు వాసే ఖాన్, మదీనా మస్జీద్ ఉపాధ్యక్షులు నయీమ్ ఖాన్, వివిధ మస్జీద్ కమిటీ సభ్యులు, ముస్లిం యువజన సంఘాల నాయకులు ఈసాక్, సత్తర్ సాబ్, వాసే ఖాన్, మోయిజ్, అఫ్రోజ్, సఫ్దర్, అమెర్, వహాబ్ ఖాన్, నయీమ్ ఖాన్, మోసిన్, ఉమేర్, రాహిల్ తదితరులు పాల్గొన్నరు

## చోర్‌పల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శ్రీకారం

### ఉప సర్పంచ్ చిట్ల నారాయణ చేతుల మీదుగా పనుల ప్రారంభం

ఆసిఫాబాద్,టౌన్ ఫిబ్రవరి 20ప్రజా జ్యోతి: ఆసిఫాబాద్ మండలంలోని చోర్‌పల్లి గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులకు



శుక్రవారం ఘనంగా శ్రీకారం చుట్టారు. గ్రామానికి చెందిన లబ్ధిదారు గుయ్యాల దివాంజికి ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇంటి నిర్మాణాన్ని గ్రామ ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిట్ల నారాయణ గ్రామ పెద్దలతో కలిసి స్థలంలో ముగ్గు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిట్ల నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తోందని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. తన ఇంటి నిర్మాణానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, నాయకులకు లబ్ధిదారు దివాంజి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అనిత రాజేష్, గ్రామ పెద్దలు రాజుర్కర్ గుండయ్య, గుయ్యాల పుల్లయ్య, చిట్ల ముత్తయ్య, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖలో టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్లను కొనసాగించాలి

మంచిర్యాల, 20,ఫిబ్రవరి (ప్రజాజ్యోతి ): మంచిర్యాల జిల్లా రెవెన్యూ శాఖలో గత రెండు దశాబ్దాలుగా విధులు నిర్వహిస్తున్న టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్లను కొనసాగించా లని కోరుతూ, వారి సంఘం అధ్యక్షులు వెంకటేష్ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ నాన్-గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీఎన్జీవో) మంచిర్యాల జిల్లా అధ్యక్షులు శ్రీ గడియారం శ్రీహరి కి వినతి పత్రం సమర్పించారు. ఈ



సందర్భంగా టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్లు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ శాఖలో సుమారు 632 మంది గత 20 ఏళ్లుగా నిరంతరం సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలు, 2009, 2014, 2018, 2023 ఎన్నికల విధులు, అలాగే 2017లో ఎల్ ఆర్ యు పి అమలు వంటి కీలక కార్యక్రమాల్లో తమ పాత్ర విశేషమని అ న్నారు. తమ యవ్వన జీవితమంతా రెవెన్యూ శాఖలోనే గడిచిపోయిందని, ఇప్పుడు ఇతర ఉద్యోగాలకు మారడం కూడా కష్టసాధ్యమని, దీనివల్ల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని విన్నవించారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో సానుకూల నిర్ణయం తీసుకుని న్యాయం చేయాలని కోరారు. దీనిపై స్పందించిన టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి, రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్లకు న్యాయం జరిగేలా టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ దృష్టికి అంశాన్ని తీసుకెళ్లి, ముఖ్యమంత్రి, అలాగే రెవెన్యూ శాఖ మంత్రి తో చర్చించేలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సానుకూలంగా స్పందించినందుకు టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్ల తరఫున గడియారం శ్రీహరి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, అనిత, రవి, షారూక్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాద సంరక్షణ చట్టం రూపొందించాలి

ఖానాపూర్, ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి ) : న్యాయవాదులపై దాడి సిగ్గుచేటు అని వేదవ న్యాయవాద సంరక్షణ చట్టం రూపొందించా లని నిర్మల్ జిల్లా ఖానాపూర్ కోర్టు బార్ అసోసియేషన్ న్యాయవాదులు శుక్రవారం విధులు బహిష్కరణ చేశారు. కొద్ది రోజుల క్రితం ఒక న్యాయవాది ఖదీర్ ని అతి క్రూరముగా హత్య చేయడం, మరొక న్యాయవాది జి. నరేష్ నల్గొండ బార్ సభ్యుల పైన దుండగుల దాడిని



న్యాయవాదులు తీవ్రంగా ఖండించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మంత్రరాజ్యం సురేష్ మాట్లాడుతూ, న్యాయాన్ని రక్షిస్తున్న న్యాయవాదులకు రక్షణ లేకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని సంఘటనలు జరుగుతున్న ప్రభుత్వాలు న్యాయవాద సంరక్షణ చట్టం రూప కల్పనలో తాత్సరం చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా స్పందించి చట్టం తేవాలన్నారు. అలాగే ఈ సంఘటనలకి పాల్పడ్డ నిందితులకి శిక్షలు పడేలా పోలీసుల దర్యాప్తు ఉండాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి పి. రాజలింగం, ఏజీపీ ఎండి అసిఫ్ అలీ, న్యాయవాదు లు జి. కిషోర్ నాయక్, కమలాకర్, వెంకట్ మహీంద్రా, బి. శివ, బి. రవి తదితరులు పాల్గొన్నరు.

## పత్తి చేనులను పరిశీలించిన మాజీ ఎం ఎల్ ఏ కోనేరు కోనప్ప

పెంచికల్పేట్ మండలం, ఫిబ్రవరి. 20: ప్రజాజ్యోతి. పెంచికల్పేట్ మండలంలోని పత్తి చేనులను రైతులతో కలిసి పరిశీలనలో కోనేరు కోనప్ప మాట్లాడుతూ, ఇంకా అనేక గ్రామాల్లో పత్తి కోత పూర్తికాలేదని చెప్పారు. కొన్ని చోట్ల వర్షాల కారణంగా ఆలస్యమైతే, మరికొన్ని ప్రాంతాల్లో



కార్మికుల కొరత వల్ల పత్తి తీయడం నెమ్మదిగా సాగుతోందని వివరించారు..... చాలా మంది రైతులు ఇప్పటికే కోత తీసిన పత్తిని నిల్వ ఉంచుకున్నప్పటికీ, మార్కెట్‌కు తరలించేందుకు తగిన సమయం లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రైతులు ఆర్థికంగా కష్టాల్లో ఉన్న ఈ సమయంలో కొనుగోలు గడువు ముగిస్తే తీవ్ర నష్టాలు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)కు పత్తి విక్రయించే అవకాశం రైతులకు కల్పించాలంటే సీసీఐ అధికారులు తక్షణమే స్పందించి గడువును మార్చి 15 వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.... ఇదిలా ఉండగా, స్థానిక రైతులు కూడా కొనుగోలు గడువు పొడిగింపుపై ఆశాభావం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ నిర్ణయాన్ని ఎదురుచూస్తున్నారు.

# మఖ్తల్ మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ ల పదవి బాధ్యతలు స్వీకరణ

-పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి దంపతులు

-మంత్రి సహకారంతో మఖ్తల్ మున్సిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి చేస్తా: మున్సిపల్ చైర్మన్ మానస

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):
మఖ్తల్ మున్సిపాలిటీ ప్రజలకు అన్ని మౌలిక వసతులు కల్పించడంలో కౌన్సిలర్స్, చైర్మన్, వైస్ చైర్మన్లు చిత్తశుద్ధితో సేవలందిస్తారని అదే తనకు ఇచ్చే గౌరవం అని రాష్ట్ర క్రీడా,యువజన సర్వీసులు,పాడి పరిశ్రమ, పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం ఉదయం10 గంటలకు నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీ రెండవ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి మెజార్టీ సాధించడంతో మంత్రి వాకిటి శ్రీహరి గెలుపొందిన వారిలో ఇద్దరు మహిళలకు చైర్మన్ వైస్ చైర్మన్ పదవులు అప్పగించడం జరిగింది. అయితే 16వ తేదీన మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వ పరంగా నిర్వహించినటువంటి ప్రమాణస్వీకారంలో మున్సిపల్ చైర్మన్ గా వాకిటి మానస,వైస్ చైర్ పర్సన్ గా బాయికాటి సైవిరెడ్డి ని ఎన్నికల ప్రత్యేక అధికారి డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అయితే శుక్రవారం ఉదయం మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లకు కేటాయించిన గదిలో మంత్రి వాకిటి శ్రీహరి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లతో కలిసి సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి కేటాయించిన కుర్చీలలో చైర్మన్ వాకిటి మానసను, వైస్ చైర్మన్ సైవిరెడ్డిని కూర్చోబెట్టి మంత్రి వాకిటి శ్రీహరి లలిత దంపతులు శాల్వాలతో సన్మానించారు. 20



సంవత్సరాల కిందట తాను మఖ్తల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎంపికైనప్పుడు పంచాయతీ అభివృద్ధి గురించి ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ముందుండాలన్న సంకల్పంతో తెల్లవారుజామునే వీధి వీధి తిరిగి అక్కడ ప్రజల సమస్యలు తెలుసుకొని వెంబడి సిబ్బందితో సరి చేయించే వాడినని నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు గాను వాడు వాడు వీధి వీధి దృష్టి సారించాలని అప్పుడే నాయకునిగా గుర్తింపు పొందుతామని ప్రజల ఆదరణ నమ్మకం కలిగించినప్పుడే మనము ఏ పార్టీలో ఉన్నా కూడా నాయకునిగా ఎదుగుతామని సర్పంచ్ నుండి నేడు తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ఎదిగానంటే ఈ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం వారి నమ్మకమేనని, అలాంటి ఈ మున్సిపాలిటీ ప్రజల సమస్యల పరిష్కరించేందుకు ప్రతి వార్డ్ కౌన్సిలర్, చైర్మన్ వైస్ చైర్మన్ లు వార్డులలో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టి ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా నిబద్ధతతో మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడాలని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మున్సిపాలిటీలోని ప్రజలకు ముఖ్యంగా తాగునీరు వీధులోని రోడ్ల శుభ్రత,డ్రైనేజీ క్లీనింగ్, వీధి దీపాలు సమస్యలు తీర్చి,నప్పుడే ప్రజలకు ఊరట కలుగుతుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ఎవరు అర్హులైన వారిని తెలుసుకొని, వారికి ప్రభుత్వ పథకాలు చేరే విధంగా దృష్టి పెట్టాలని కొత్త పదవి బాధ్యతలు చేపడుతున్న మున్సిపల్ పాలక మండలికి రాష్ట్ర క్రీడా,యువజన సర్వీసులు,పాడి పరిశ్రమ, పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్, మున్సిపల్ కౌన్సిలర్లు కర్రెం మహేష్, ముష్టిపల్లి వెంకటేష్, కలాల్ శ్రీవిద్య, జుట్ల అనిత, కర్రెం చెన్నమ్మ, నహేదా బేగం, అబ్దుల్ రహీం పటేల్, సరితమ్మ, కోళ్ల సంధ్య మున్సిపల్ అధికారులు,పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## సంపూర్ణత అభియాన్ 2.0లో గట్టు మండలానికి దిశా నిర్దేశం

విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు,సైకిళ్ల పంపిణీ

గట్టు ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి):
నీతి ఆయోగ్ సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమంలో భాగంగా నీతి అయోగ్ ప్రతినిధి మానస గంగోత్రి కాటా (ఐఆర్ఎస్),ఢిల్లీ నుండి విచ్చేసి, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తో కలిసి గట్టు మండలంను



సందర్శించారు.ఈ సందర్భంగా సంపూర్ణత అభియాన్‌లో కీలక అంశాలైన విద్య, వైద్యం,సామాజిక అభివృద్ధి,వ్యవసాయం,అనుబంధ రంగాల పురోగతిపై మండల స్థాయి అధికారులకు దిశానిర్దేశం చేశారు.డెల్టా ర్యాంకింగ్స్‌లో దేశవ్యాప్తంగా ప్రథమ స్థానం సాధించాలంటే నాణ్యమైన పనితీరే ప్రధానమని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గట్టు జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో శిక్షణ ఫౌండేషన్ మరియు భవిష్య భారత్ సంస్థలు,ఎల్‌టీఐ మైండ్‌ట్రీ ఆర్థిక సహకారంతో గట్టు మండలంలోని ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు 60 ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు.అలాగే భవిష్య భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 54 సైకిళ్లను విద్యార్థులకు అందజేశారు.నీతి ఆయోగ్ ప్రతినిధి మానస గంగోత్రి కాటా,జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ చేతుల మీదుగా ఈ ల్యాప్‌టాప్‌లు, సైకిళ్లు పంపిణీ చేయడం జరిగింది.అదేవిధంగా పాఠశాలలో నూతనంగా నిర్మించిన ఒక



యూనిట్ మరుగుదొడ్లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ నల్లారెడ్డి,ఉపాధ్యాయులు,మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు,జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి,ఎంపీడీఓ చెన్నయ్య,నీతి ఆయోగ్ కోఆర్డినేటర్ అఫ్జల్,శిక్షణ ఫౌండేషన్ తెలంగాణ మేనేజర్ కాశీనాథ్,బాకీయమాన్ ఎ,మెంటర్లు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మ లబ్ధిదారులకు మార్కెటింగ్ వ్యూహాలపై అవగాహణ

- డిజిటల్ చెల్లింపులు-ఈ-కామర్స్‌పై సమగ్ర అవగాహన, 50 మందికి క్యూఆర్ కోడ్ ఆన్‌బోర్డింగ్ పూర్తి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )
మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పి.వి.ఆర్ బ్యాంకెట్ హాల్‌లో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు "మార్కెటింగ్ విధానాలపై" ఒక రోజు అవగాహన కార్యక్రమం



ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎం ఎస్ ఎం ఈ డెవలప్మెంట్ & ఫెసిలిటేషన్ ఆఫీస్ (ఎంఎస్ఎంఈ అభివృద్ధి మరియు సౌకర్యాల కార్యాలయం – హైదరాబాద్) సమన్వయంతో నిర్వహించారు. లబ్ధిదారుల వ్యాపారాభివృద్ధి దిశగా డిజిటల్ మార్కెటింగ్ (ఆన్‌లైన్ వ్యాపార ప్రోత్సాహం), ఫైనాన్షియల్ లిటరసీ (ఆర్థిక అవగాహన), ఈ–కామర్స్ (ఆన్‌లైన్ వ్యాపారం), ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (ఉద్యమశీలత అభివృద్ధి) వంటి కీలక అంశాలపై సమగ్రంగా వివరించారు. చిన్న వ్యాపారాలను మార్కెట్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుకోవడం, ఆన్‌లైన్ వేదికల ద్వారా విక్రయాలను విస్తరించుకోవడం పై సూచనలు ఇచ్చారు.
ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ సెంటర్, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్), నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైసెస్ (జాతీయ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల సంస్థ) ప్రతినిధులు పాల్గొన్నారు. అధికారులు పథకం ప్రయోజనాలను సమర్థంగా వినియోగించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ర్యక్రమంలో భాగంగా 50 మంది లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్ నమోదు (ఆన్‌బోర్డింగ్) ప్రక్రియను పూర్తి చేశారు. దీని ద్వారా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ – యూపీఐ) మరియు ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ సేవల ద్వారా డిజిటల్ చెల్లింపులు సులభతరం అవుతాయని తెలిపారు.
మొత్తం 80 మంది లబ్ధిదారులు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మఖ్తల్ లో అట్టహాసంగా సెకండ్ ఎడిషన్ సీఎం కప్ క్రీడలు ప్రారంభం


-రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి

-రాబోయే రోజుల్లో జాతీయ క్రీడా పోటిలను నిర్వహిస్తాం: మంత్రి వాకిటి శ్రీహరి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):
సెకండ్ ఎడిషన్ సీఎం కప్ క్రీడాలను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,జిల్లా ఎస్పీ వినిత్,గ్రంథాలయ శాఖ జిల్లా చైర్మన్,మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ లతో కలసి శుక్రవారం రోజు 11 గంటల ప్రాంతంలో క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. సీఎం కప్ ఈ రోజు గచ్చిబౌలిలో ప్రారంభించాల్సి ఉండగా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలో ప్రారంభం చేయడం అది మఖ్తల్ యొక్క ఘనత అని రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని ఆయన అన్నారు. అంతకుముందు పలు పాఠశాలల విద్యార్థులతో ఐద్వా నాట్యమండలి కళాకారులచే నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలతో ప్రారంభించి ఆహ్వాని తులకు ఆనందింపజేశారు. మంత్రిగా నాకు ఎంతో ఇష్టమైన క్రీడా కబడ్డీ పోటీలో తమ జట్టు విజయం సాధింపచేసెవారమన్నారు. క్రీడాలో గాయపడిన వారికి చికిత్స కోసం 25కోట్లతో గచ్చిబౌలి లో స్పాట్స్ ఆస్పత్రి ఏర్పాటు ఏర్పాటు చేశామన్నారు రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం ప్రారంభమయ్యే సీఎం ఇనాగరల్ కప్ కబడ్డీ క్రీడాను రాష్ట్రంలో వెనుకబడ మక్తల్ నియోజక వర్గంలో ప్రారంభించేందుకు అవకాశం ఇచ్చిన సి ఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ధన్యవాదాలు తేలిపారు. ,అనంతరం ఆయన మాట్లాడుతూ మఖ్తల్ లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించి విజయవంతం చేస్తామని చేస్తాం రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి 66 జేట్ల క్రీడాకారులు. కోచులు. నిర్వాహకులు 1200 మంది క్రీడాకారులు మక్తల్ వేదికకు వచ్చారని వారందరికీ ఎలాంటి లోటు పాటు లేకుండా అన్ని వసతులు కల్పించామని. న్యూట్రిషన్ కూడిన ఫుడ్ ను అందిస్తున్నామని. మహిళా క్రీడాకారులకు ప్రభుత్వ హాస్టల్లో ప్రత్యేక గదులు ఏర్పాటు చేసి భద్రతాపరంగా సీసీ కెమెరాల నిగాతో ఏర్పాటు చేశామని ఆయన అన్నారు, గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువకులకు పరిచయమైన కబడ్డీ పోటీలను రాష్ట్రవ్యాప్తంగా చెట్లతో మక్తల్ మినీ స్టేడియం వేదికగా జరిపేందుకు జిల్లా అధికారులతో చర్చించి ఏమని నప్పుడు విశ్వాసంతో అందరూ ఒప్పుకోవడం సంతోషకరమైందని దాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఒప్పుకోవడం తను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం లో రాష్ట్ర క్రీడలు నిర్వహిస్తున్నందుకు తనకు చాలా



సంతోషమైందని దీన్ని దృష్టిలో ఉంచుకొని రాబోయే మూడు సంవత్స రాల్లో జాతీయస్థాయి 23 రాష్ట్రాలతో కూడుకున్న జాతీయస్థాయి క్రీడాను నిర్వహించేందుకుగాను ప్రయత్నిస్తున్నానని,రేండునరా ఎళలో మక్తల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ప్రస్తుతం ఉన్న స్టేడియం కు అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను ఇప్పించేందుకు మక్తల్ మినీ స్టేడియంకు 25 కోట్ల నిధులను మంజూరి చేసామని త్వరలో పనులు ప్రారంభింపజేశామని. దానితోపాటు నారాయణ పేట జిల్లా కేంద్రంలోని క్రీడా మైదానం అభివృద్ధి కోసం కోసం 25కోట్లు మంజూరు చేయడం జరిగిందని మంత్రి అన్నారు.
ఇతర ప్రాంతంలో నిర్వహించే క్రీడలకు పాల్గొన్న వేళ్ళే125 మంది క్రీడాకారులకు ప్రయాణ బత్యాలను మంజూరు చేయడం జరిగిందన్నారు .గతంలో రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధిల గాను 300 కోట్ల రూపా యల నిదులను కేటాయించిందని ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో క్రీడలకు బడ్జెట్ లో 1600 వందల కోట్ల కేటాయింపు చేశామన్నారు
విద్యార్థి చిన్నప్పుడు నుండి విద్యతో పాటు క్రీడల్లో పాల్గొని పోరాటపటిమ కబడ్డీ క్రీడాతోనే సాధ్యమని ఆయన అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థులు. యువతి యువకులు క్రీడా బరిలో దిగితే గెలుపు సాధించేంత వరకు చేస్తున్న ప్రయత్నం విజయవంతం కావడానికి పోటీ పటిమలు నేర్పిస్తుందని ఆయన అన్నారు.
ప్రతి క్రీడాలో అవుట్ అయిన క్రీడాకారుడు మళ్లీ పోటీలో రాలేదని కబడ్డీ ఆటోలోనే మళ్లీ పునర్ ప్రవేశం చేసే కబడ్డీ లో సాధ్యమని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు కొండయ్య అన్నారు.
గతంలో ఏ వసతులు లేని మక్తల్ క్రీడా మైదానంలో గాయపడి రక్తాలు కారుతున్న ఆటోలో పాల్గొనే వాళ్ళమని ఆయన అన్నారు.
నారాయణ పేట్ జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో సీఎం ఇనాగరేషన్ కప్ నిర్వహించేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలు




నాలుగు రోజులపాటు క్రీడాకారులకు వసతి భోజనమే వ్యస్తలో ఎలాంటి లోటు పాటు లేకుండా అన్ని వసతుల ఏర్పాటుకు అధికారులు జాగ్రత్తలు పాటిస్తున్నారని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. వందల సంవత్సరాల చేరిత్ర కలిగి డిన కబడ్డీ గ్రామీణ ప్రాంత క్రీడగా పేరుపొందినదిఅంతర్ జాతీ స్థాయిలో కబడ్డీ బారతదేశం పోటీలో మూడుసార్లు గోల్డ్ మెడల్ గెలుచుకున్న సందర్భాలు ఉన్నాయని జిల్లా ఎస్పీ వినీత్ అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎంపీడీవో. పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## గత పాలకుల మోసపూరిత అభివృద్ధికి చెక్

- ప్రతి వార్డు అభివృద్ధే లక్ష్యం

- అవినీతి లేకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకు: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):
గత పదేళ్లలో కొద్ది రోడ్లు, చెరువుల కట్టల పనులనే అభివృద్ధిగా చూపించిన పాలకులకు చెక్ పెడతామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఘాటుగా విమర్శించారు. వనపర్తి పట్టణంలోని ప్రతి గల్లీని సందర్శించి సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల పదవీ స్వీకరణ సందర్భంగా ఇందిరా పార్క్ నుంచి





మున్సిపల్ కార్యాలయం వరకు కాంగ్రెస్ కార్యకర్తలతో అభిమానులతో భారీ ర్యాలీ నిర్వహించారు. చైర్మన్‌గా మాధవి రమేష్, వైస్ చైర్మన్‌గా మధుసూదన్ గౌడ్‌తో పాటు 20 మంది కౌన్సిలర్లు బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే చైర్ పర్సన్ మాధవి రమేష్ మున్సిపల్ ఉద్యోగుల అలవెన్స్ ఫైల్‌తో పాటు తాగునీటి సమస్యల పరిష్కారానికి సంబంధించిన ఫైల్‌పై తొలి సంతకం చేశారు. రూ.54 కోట్లతో సీసీ రోడ్లు, అదనంగా రూ.50 కోట్లు వనపర్తికి, రూ.20 కోట్లు పెబ్బేరుకు మంజూరు చేయించామని తెలిపారు. వనపర్తికి 2000, పెబ్బేరుకు 500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఇల్లు లేని వారికి సొంతింటి కల నెరవేర్చుతామని పేర్కొన్నారు. అవినీతి, నిర్లక్ష్యానికి తావు లేకుండా పట్టణాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వ సుజాత, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనంతగిరిలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు పదిరోజుల శిక్షణా శిబిరం

- ఆఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం ప్రారంభం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )
సంఘటన్ సృజన్ అభియాన్ ద్వారా నియమితులైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు ఆఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పదిరోజులపాటు విస్తృత శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ శిక్షణా శిబిరం వికారాబాద్ జిల్లా అనంతగిరిలోని హరిత వసతి గృహ సముదాయంలో శనివారం నుంచి వచ్చేనెల 2వ తేదీ వరకు కొనసాగనుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జిల్లా అధ్యక్షులు, నగర అధ్యక్షులు ఈ శిక్షణలో పాల్గొనను న్నారు. పార్టీ వ్యవస్థ బలోపేతం, కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యలపై చురుకైన స్పందన, ఎన్నికల వ్యూహరచన, నాయకత్వ నైపుణ్యాల పెంపు వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. ఈ విషయాన్ని ఆఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, వనపర్తి జిల్లా అధ్యక్షులు శివసేనారెడ్డి, నారాయణపేట జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, గద్వాల జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ పాల్గొంటున్నారు. పార్టీ బలోపేత దిశగా ఈ శిక్షణా శిబిరం కీలకంగా మారనుందని నాయకులు పేర్కొన్నారు.

## భూభారతి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్


గద్వాల ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):
భూభారతి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ బి.ఎం.సంతోష్



మాట్లాడుతూ,ఆర్డీవో స్థాయిలోనే 1370 భూభారతి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని,సంబంధిత మండలాల రెవెన్యూ అధికారులు కూడా తమ పరిధిలోని భూభారతి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలన్నారు.కుల,ఆదాయ,తదితర ధ్రువీకరణ పత్రాలతో పాటు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ దరఖాస్తులను కూడా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు.ల్యాండ్స్ సర్వే విషయంలోనూ నిర్లక్ష్యం వహించకుండా లైసెన్స్ సర్వేయర్ల సహకారం కూడా తీసుకొని ముందుకెళ్లాలన్నారు.భూ నిర్వాసితుల పునరావాస కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను కూడా సంబంధిత శాఖల అధికారుల సహకారంతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలి అన్నారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని పేర్కొన్నారు.ఎస్ఐ ఆర్ మ్యాపింగ్ లో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా సంబంధిత సూపర్వైజర్స్, బిఎల్ వోల కు రెవిన్యూ అధికారులు సహకరించాలన్నారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలను తహసిల్దారులు తరచూ సందర్శిస్తూ తనిఖీలు చేయాలన్నారు.విధుల్లో అలసత్వం వహించే అధికారులను ఉపేక్షించేది లేదని,నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు,సర్వే ఏడి నూకరాజు,ఆయా మండలాల తహసిల్దార్లు,తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం..

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):
నిరుపేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాకారం అవుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.



గతంలో ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు గృహాలు మంజూరయ్యాయని, ప్రస్తుతం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షలు మంజూరు చేస్తూ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చుతోందన్నారు. వనపర్తి మండలం చందాపురం గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న పుల్లరి నీలమ్మ–నాగరాజు దంపతుల గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై, వారికి నూతన వస్త్రాలు అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం కలలు కనినా ఆర్థిక ఇబ్బందుల కారణంగా సాధ్యపడలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి రూ.5 లక్షలు అందజేసిందని తెలిపారు. తమ కుటుంబానికి సొంత గూడు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఇరుకు ఇళ్లలో కష్టజీవితం గడిపామని, ఇక సొంతింటి కల నెరవేరదని నిరాశ చెందిన సమయంలో ప్రభుత్వం ఇచ్చిన సహాయంతో తమ ఆశ నెరవేరిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చీడపురుగులను బహిష్కరించాలి

- 2014 లో చందర్ అమ్ముడుపోయి.. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకుండా టీడీపీకి ఓటేసిన నీచమైన చరిత్ర నీది..
- ఆర్యవైశ్య మహిళలపై అవమానాలు చేస్తే ఊరుకోం
- రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):
కాంగ్రెస్ పార్టీలో ఉండి పార్టీకి విరుద్ధంగా పనిచేసే వ్యక్తులను వెంటనే బహిష్కరించాలని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డిమాండ్ చేశారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఆర్యవైశ్య మహిళలపై అవాక్కులు, అవహేళనలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఆర్యవైశ్యులు సామాజిక, ఆర్థిక రంగాల్లో



ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని, అలాంటి సమాజాన్ని అవమానించడం తగదన్నారు. ఆర్యవైశ్యులు రాజకీయంలో అరుదుగా వస్తారని, జనరల్ స్థానాల్లో ఆర్యవైశ్య మహిళ మున్సిపాలిటీ చైర్మన్ పదవి వస్తే... వక్రబుద్ధి ఉన్న కొందరికి గిట్టకపోవడంతో రాద్ధాంతం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చందర్ లాంటి దుర్మార్గులు ఉండడం వల్ల కాంగ్రెస్ పార్టీ అప్రతిష్ట పాలవుతుందన్నారు. సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్, చందర్ బేషరతుగా ఆర్యవైశ్య సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చందర్ కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు నిబద్ధతగా పనిచేసే పనుల కన్నా పార్టీని అబ్బాసుపాలు తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. 2014 మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ మీద గెలిచి కాంగ్రెస్ చైర్మన్ అభ్యర్థికి ఓటు వేయకుండా టీడీపీకి ఓటేసిన నీచమైన చరిత్ర ఉన్న చీర్ల చందర్ ను పార్టీలో కొనసాగిస్తే ఊరుకునేది లేదన్నారు. కాంగ్రెస్‌లో ఉండి పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న చీర్ల చందర్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఆర్యవైశ్య మహిళలపై, వారి వ్యాపారాలపై అవహేళన చేసిన విషయాన్ని టీపీసీసీ అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర క్రీడాధికార సంస్థ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి లు కూడా చందర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య, జానకి రాములు, ఆర్యవైశ్య సంఘం మహిళలు, ఆర్యవైశ్య నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మహిళా గ్రామైక్య సంఘ భవనానికి శంకుస్థాపన

## పెంబర్తిలో ఘనంగా భూమిపూజ కార్యక్రమం

హసన్‌పర్తి,ఫిబ్రవరి-20(ప్రజాజ్యోతి): హసన్‌పర్తి మండలం పెంబర్తి గ్రామంలో మహిళా గ్రామైక్య సంఘ భవన నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు నాగరాజు సూచనల మేరకు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి మార్గదర్శకత్వంలో గ్రామ



సర్పంచ్ ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మార్కెట్ ఉపాధ్యక్షులు తంగళ్లపల్లి తిరుపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ జోరుకపూల, మాజీ ఉపసర్పంచ్ ఊటుకూరు సునీల్, సీనియర్ నాయకులు కొయ్యడ సునీల్, వివో రజిత, రాజకుమారి, అధ్యక్షులు తాళ్లపల్లి జ్యోతి, కోయడ అనూష, గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, మహిళా సంఘాల అధ్యక్షులు, మహిళలు, నారాయణ, అనురాధ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. మహిళల సామూహిక కార్యక్రమాలకు శాశ్వత వేదికగా నిలిచేలా భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ఈ భవనం దోహదపడుతుందని పేర్కొన్నారు

# విద్యార్థులకు టీషర్ట్స్ పంపిణీ

దామెర, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి ): ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు చేయూతనిస్తే అద్భుత ఫలితాలు సాధిస్తారని దామెర మండలం ఊరుగొండ మాజీ సర్పంచ్ బొల్లు సమ్మిరెడ్డి




అన్నారు. శుక్రవారం ఊరుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గ్రామానికి చెందిన దివంగత బొల్లు వెంకట రెడ్డి కుమారులు రాజు రెడ్డి, శ్రీధర్ రెడ్డి వారి తండ్రి స్మారకంగా పంపిణీ చేసిన దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సమ్మిరెడ్డి మాట్లాడారు. విద్యార్థులకు ఆర్థికంగా చేయూత నందించినప్పుడే చదువు పట్ల దృష్టి కేంద్రీకరిస్తారన్నారు. దాతలు ఎవరైనా ముందుగా ప్రభుత్వ పాఠశాల పై దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులందరికీ టీ షర్ట్లు బహుకరించారు మరియు కార్యక్రమ అనంతరం అన్నదాన కార్యక్రమ నిర్వహించారు.. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# దండేపల్లిలో విషాదం యువకుడు గుండెపోటుతో మృతి

ఎల్కతుర్తి ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) : ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో విషాద సంఘటన చోటుచేసుకుంది గ్రామానికి చెందిన కట్కూరి కిరణ్ (35) అనారోగ్యంతో మృతి చెందాడు.



స్థానికుల వివరాల ప్రకారం బుధవారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో బిపి ఒక్కసారిగా పెరగడంతో ఆయన కుప్పకూలారు. కుటుంబ సభ్యులు వెంటనే ఎంజీఎం హాస్పటల్ కు తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ తీవ్ర రక్తపోటు కారణంగా బ్రెయిన్ డెడ్ అయ్యి శుక్రవారం కన్నుమూశారు. ఇంత చిన్న వయసులోనే రక్తపోటు కారణంగా మృతి చెందడం గ్రామస్తులను కాల్చివేసింది కిరణ్ కిరణ్ గ్రామంలో అందరితో మర్యాదగా మెలిగి గౌరవంగా మాట్లాడే స్వభావం కలిగిన వ్యక్తిగా పేరుపొందినట్లు గ్రామస్తులు కంటతడి పెట్టారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ పెద్ద అకాల మరణంతో ఆ కుటుంబం దిక్కులేని స్థితిలో పడింది. ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ గుగులోత్ స్వప్న విజయ్

రాయపర్తి ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి: వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన మర్రి సోమనర్సయ్య సారమ్మ దంపతుల కుమారుడు రాకేష్ అఖిల వివాహము రాయపర్తి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించగా వివాహ వేడుకలలో పాల్గొని వ ధూవ రుల ను ఆ శీర ్వదించి శుభాకాంక్షలు తెలిపిన జతరం తండా గ్రామ సర్పంచ్ గుగ్గులోత్ స్వప్న విజయ్. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గ్రామస్తులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.



# బైక్ దొంగల ముఠా అరెస్టు 14 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

## ముగ్గురు మైనర్లు సహా ఐదుగురు అదుపులోకి

ఎల్కతుర్తి ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి): వరంగల్ కమిషనరేట్ పరిధిలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ముఠాను ఎల్కతుర్తి పోలీసులు గుట్టురట్టు చేశారు. ఐదుగురు వ్యక్తుల ముఠాను అరెస్టు చేయగా వారిలో ముగ్గురు మైనర్లు ఉన్నారు. వారి వద్ద నుంచి సుమారు రూ.4 లక్షల 69 వేల విలువైన 14 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఐ పులి రమేష్ మాట్లాడుతూ, పట్టుబడిన నిందితుల్లో షేక్ సల్మాన్ (19) వరంగల్ ఉర్స్ కరీమాబాదుకు భూక్య చందులాల్ (28) మహబూబాద్ జిల్లాకు చెందినవారు మరో ముగ్గురు మైనర్లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. హనుమకొండలోని కాపు వాడ అలంకార్ రాయపూర ప్రాంతాల్లో నివసిస్తూ పరస్పరం స్నేహం ఏర్పరచుకున్న నిందితులు సులభంగా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో



చోరీలకు పాల్పడ్డారు. పార్కు చేసి హ్యాండిల్ లాక్ చేయని ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా చేసుకొని వరంగల్ కమిషనరేట్ పరిధితో పాటు కరీంనగర్ జిల్లా హుజరాబాద్ జమ్మికుంట ప్రాంతాల్లో మొత్తం 14 వాహనాలను చోరీ చేసినట్లు విచారణలో తేలింది. ఎల్కతుర్తి గ్రామంలో నమోదైన రెండు



కేసులపై ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను గుర్తించారు. ఉదయం ఎల్కతుర్తి వద్ద వాహన తనిఖీల్లో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా చోరీలను అంగీకరించారు. వారి సమాచారంతో హనుమకొండ రాయపుర ప్రాంతంలో దాచిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్ లో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ ఏఎస్ఐ ఉబేదుల్లా, శంకర్ హెడ్ కానిస్టేబుల్ విటల్ రావు, పోలీస్ సిబ్బంది బక్కయ్య, అఖిల్, సుమన్, గణేష్, వీఖిల్, రంజిత్, స్వరూపలను ఉన్నతాధికారులు అభినందించారు,

# వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవీ బాధ్యతలు స్వీకారం

వర్ధన్నపేట ఫిబ్రవరి 20, ప్రజా జ్యోతి: వరంగల్ జిల్లా, వర్ధన్నపేట నూతన మున్సిపల్ చైర్మన్‌గా పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్‌గా నేతావత్ శీభారాణి–రాజేందర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే





నాగరాజు నూతన చైర్మన్, వైస్ చైర్మన్ చేత పదవీ స్వీకారం చేయించి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.

పదవీ స్వీకారానికి ముందు చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు పూజా కార్యక్రమాలు నిర్వహించగా వేద పండితులు ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, వర్ధన్నపేట పట్టణ సమగ్ర అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పారదర్శకత, ప్రజల భాగస్వామ్యం, సమర్థవంతమైన పాలనతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అధికారులు, కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేసి వర్ధన్నపేటను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యేకు, సహకరించిన కౌన్సిలర్లకు చైర్మన్ సారంగపాణి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెజ్జం పాపారావు, నూనవత్ కమిలి, మాలోత్ దేవేందర్, చిలువేరు రమ, తుమ్మల అరుణ, తిరుపెల్లి వాణి, మున్సిపల్ చైర్మన్ సుధీర్, జిల్లా పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజీరెడ్డి, టౌన్, మండల నాయకులు, యువత, మహిళలు, జిల్లా, మండల, డివిజన్, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆకేరు వాగుపై చెక్ డ్యామ్ పనులను పరిశీలన

## రైతులకు సాగునీటి కష్టాలు తీరడమే ప్రధాన లక్ష్యం: ఎమ్మెల్యే నాగరాజు

వర్ధన్నపేట ఫిబ్రవరి 20, ప్రజా జ్యోతి: వరంగల్ జిల్లా, వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఆకేరు వాగుపై రూ. 65 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన చెక్ డ్యామ్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే నాగరాజు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల






పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.. వర్ధన్నపేట పట్టణంతో పాటు పరిసర గ్రామాలలో భూగర్భ జలమట్టాలను పెంచడం, రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఆకేరు వాగుపై నిర్మిస్తున్న ఈ చెక్ డ్యామ్ వల్ల వందలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు, వేసవికాలంలో పశువులకు తాగునీటి కొరత తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు... గత పదేళ్లలో ఆకేరు వాగు అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించిన ఆయన, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాగు పునరుద్ధరణపై ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే రూ. 65 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, నియోజకవర్గంలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, నీటిపారుదల శాఖ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుబాయ్‌లో మృతి చెందిన మాన్సింగ్ తండా వాసి గ్రామంలో విషాదం

తరిగొప్పుల ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి : తరిగొప్పుల మండల కేంద్రంలోని మాన్సింగ్ తండా గ్రామానికి చెందిన భూక్యా శ్రీను (46, తండ్రి: కిషన్) విదేశాల్లో దురదృష్టవశాత్తు మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. గురువారం రాత్రి సుమారు 11



గంటల సమయంలో మృతుని ఫోన్ నుండి చివరి కాల్ నంబర్‌కు ఫోన్ చేయగా, అతని కుమారుడికి ఈ విషాద సమాచారం అందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భూక్యా శ్రీను సుమారు సంవత్సరం క్రితం కుటుంబ పోషణ కోసం విదేశాలకు వెళ్లి అక్కడ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబానికి అండగా నిలవాలనే ఆశతో వెళ్లిన శ్రీను అక్కడే కన్నుమూయడం కుటుంబ సభ్యులను తీవ్ర శోకసంద్రంలోకి నెట్టింది. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు. తల్లి విజయతో పాటు భార్య, పిల్లలు దిక్కుతోచని స్థితిలో బోరున విలపిస్తున్నారు. ఇంటి పెద్దను కోల్పోయిన బాధతో కుటుంబం కన్నీరుమున్నీరుగా మారింది. వారి ఆర్తనాదాలు గ్రామ ప్రజల హృదయాలను కలచివేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకురావాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చొరవ తీసుకుని తమ భర్త పార్థివ దేహాన్ని భారత్‌కు తీసుకురావాలని మృతుని భార్య కన్నీరుతో విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనతో మాన్సింగ్ తండా గ్రామం అంతా విషాదంలో మునిగిపోయింది. కుటుంబానికి ధైర్యం చెప్పేందుకు గ్రామస్తులు, బంధువులు తరలివచ్చి తమ సానుభూతిని వ్యక్తం చేస్తున్నారు.

# తురక కాశ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ పథకం

## సీఎం కు కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి

ఆత్మకూరు, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి): తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తురక కాశ బండ కొట్టే



కార్మికులు, అత్యంత వెనుకబడిన కులాల్లో ఒకటైన ఈ సామాజిక వర్గాన్ని గుర్తించి మైనార్టీ శాఖ బడ్జెట్‌లో ప్రత్యేక సంక్షేమ పథకం ఏర్పాటు చేసినందుకు సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పథకం ద్వారా తురక కాశ కార్మికుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందుతుంది. వారి జీవనోపాధికి పనిముట్లు, జెనరేటర్లు మంజూరు చేస్తూ 'తురక కాశ' పేరుతో ప్రత్యేకంగా రూపొందించారు. రాష్ట్రంలో లక్షలాది మంది ఉన్న ఈ కార్మికుల ఉపాధికి ఇది మంచి మద్దతుగా ఉంటుందని సయ్యద్ వలి హర్షం వ్యక్తం చేశారు.గత తొమ్మిది సంవత్సరాలుగా సంఘం రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి బలోపేతం చేసి మునుపటి పాలకులకు ప్రత్యేక పథకం కోరి విన్నపించినా విస్మరించారని, కానీ కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం తమ హక్కులను గుర్తించి చేర్చినందుకు సంతోషం చెప్పారు. మైనార్టీ శాఖ మంత్రి ఎండి అజారుద్దీన్ లకు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న తురక కాశ సోదరులు ఈ పథకాన్ని పొందడానికి అర్హులైన వారంతా ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని వలి కోరారు.

# ఏ ఆర్ కానిస్టేబుల్ గడ్డం హరీష్ 60-65కేజీల బాక్సింగ్ లో రజత పతకం

ఎల్కతుర్తి ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి): హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని వీరనారయనపూర్. గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ గడ్డం హరీష్ ఇటీవల నిర్వహించిన 60–65 కేజీల బాక్సింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచి ప్రశంసలు అందుకున్నారు. హైదరాబాద్ నగరంలో జరిగిన ఈ బాక్సింగ్ పోటీల్లో హరీష్ తన కృషి, పట్టుదలతో ప్రతిభ చాటుతూ మంచి స్థానం సాధించారు. ఈ సందర్భంగా సీపీ సన్‌ప్రీత్ సింగ్ హరీష్ ను ప్రత్యేకంగా అభినందిస్తూ,ఆయన క్రీడా ప్రతిభపై ప్రశంసలు కురిపించారు. గ్రామానికి చెందిన ఒక యువకుడు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం వీరనారాయణపరం గ్రామానికి, గర్వకారణమని స్థానిక ప్రజలు తెలిపారు. చిన్ననాటి నుంచే క్రీడలపై ఆసక్తి కలిగిన హరీష్ నిరంతర శ్రమ, క్రమశిక్షణతో ఈ స్థాయికి చేరుకోవడం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, స్నేహితులు హరీష్ కు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా రాణించి జిల్లా పేరు ప్రతిష్టలు పెంచాలని కోరుకుంటున్నారు. వీరు నారాయణపూర్ గ్రామ ప్రజలు & ఎల్కతుర్తి మండల వాసులు అభినందనలు తెలిపారు.



# రేగ కాంతారావును కలిసిన వీఆర్కేపురం సర్పంచ్ రమ్య

వెంకటాపురం ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి): ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వీఆర్కేపురం సర్పంచ్ డి రమ్య గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిచిన తర్వాత మొదటిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రేగ కాంతారావు మాట్లాడుతూ..వచ్చే రెండున్నర సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని,నాయకులు,కార్యకర్తలు ఏమి ఆధైర్య పడాల్సిన అవసరం లేదు ఎప్పుడైనా మేము మీకు అండగా ఉంటామని అన్నారని తెలిపారు.



## మోత్కూర్ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా పల్లెర్ల వెంకన్న ఎన్నిక

మోత్కూర్ ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా పల్లెర్ల వెంకన్న ఎన్నిక కావడం ఆర్యవైశ్య సంఘానికి గర్వకారణమని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు మొగుళ్లపల్లి సోమయ్య తెలిపారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి వైస్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పల్లెర్ల వెంకన్న గుప్తాను మోత్కూర్



ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మొగుళ్లపల్లి సోమయ్య మాట్లాడుతూ, వెంకన్న పేదరికంలో పుట్టి పెరిగి ఎన్నో కష్టాలు అనుభవిస్తూ సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఈ స్థాయికి చేరుకున్నారని కొనియాడారు. ఒకటో వార్డు కౌన్సిలర్‌గా ఘన విజయం సాధించి మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని అధిష్టించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడిగా వెంకన్న ఇంకా భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు సభ్యులు వెంకన్నకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మోత్కూర్ వర్తక సంఘం అధ్యక్షులు సోమ వెంకటేశ్వర్లు, కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు సోమ సంతోష్ కుమార్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు గుండా రాములు, పట్టణ కోశాధికారి బుక్క విశ్వనాథం, వీరవెల్లి ప్రవీణ్ కుమార్, బుస్స రవి, సోమ నర్సయ్య, బండారు ప్రసాద్, మిట్టపల్లి నాగేష్, మాశెట్టి వెంకన్న, అనంతుల వెంకటేశ్వర్లు, మురారిశెట్టి శ్రీధర్, గుజ్జ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ పునరుద్ధరణకు ఎమ్మార్వో కు బిజెపి వినతిపత్రం

గుండాల, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):
గుండాల మండల కేంద్రంలో నిర్మించబడిన బస్టాండ్ భవనం చాలా కాలంగా నిరుపయోగంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో బస్టాండ్‌ను తక్షణమే పునరుద్ధరించి





వినియోగంలోకి తీసుకురావాలని బీజేపీ మండల పార్టీ నాయకులు ఎమ్మార్వోకి వినతిపత్రం సమర్పించారు.మండల పార్టీ అధ్యక్షులు విజయ్ రెడ్డి మాట్లాడుతూ, రోజువారీ ప్రయాణాల కోసం మహిళలు, వృద్ధులు, విద్యార్థులు రోడ్ల పక్కనే నిలబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఎండలో, వానలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బస్టాండ్ భవనం ఉన్నప్పటికీ దాన్ని ఉపయోగంలోకి తీసుకురాకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని బస్టాండ్ భవనాన్ని మరమ్మతులు చేసి, తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ విషయాన్ని ప్రాధాన్యంగా తీసుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చెడ నాగయ్య, మండల ఉపాధ్యక్షులు వెంపటి సురేష్, మండల కోశాధికారి పరమేశ్వరి, సీనియర్ నాయకులు మోకు దయాకర్ రెడ్డి, బీజేవైయం మండల అధ్యక్షులు సింగారం సోమరాజు, శక్తి కేంద్రం ఇంచార్జీ కిషోర్, ఎర్రగొల్ల నరసింహా, గొల్లపల్లి సురేష్, సంగీత, ఆవుల సాయి తేజ, కాళి సుమలత, మహేందర్, రాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్వి మండల నాయకుడు పెళ్లికి హాజరైన గొంగిడి మహేందర్ రెడ్డి

గుండాల, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):
గుండాల మండలంలోని తురకల షాపూరం గ్రామానికి చెందిన టిఆర్ఎస్వి మండల నాయకుడు కారుపోతుల సాయికుమార్ గౌడ్



వివాహ వేడుకకు గొంగిడి మహేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వేడుకకు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గొంగిడి మహేందర్ రెడ్డి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎండి ఖలీల్ మహేందర్ నాగేష్ రాములు దయాకర్ శ్రీనివాసరెడ్డి మహేందర్ రెడ్డి ప్రభాకర్ నరసింహ శివకుమార్ మహేష్ కార్యకర్తలు వధూవరులను ఆశీర్వదించారు.

## రైతు భరోసా కాదు... ఓట్ల భరోసా : గొంగిడి మహేందర్ రెడ్డి

గుండాల, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):
రైతు భరోసా పథకం పేరుతో ప్రభుత్వం రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గొంగడి



మహేందర్ రెడ్డి విమర్శించారు.గుండాల మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం అమలవుతున్న రైతు భరోసా పథకం నిజమైన రైతు సంక్షేమం కంటే ఎన్నికల ప్రయోజనాల కోసమే అనిపిస్తోందన్నారు. రైతుల సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆరోపించారు.
ఎరువుల ధరల పెరుగుదల, విత్తనాల కొరత, సరిపడా విద్యుత్ సరఫరా లేకపోవడం, పంటలకు కనీస మద్దతు ధర అందకపోవడం వంటి సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఎన్నికల సమయం దగ్గరపడితేనే రైతు భరోసా నిధులను విడుదల చేయడం ద్వారా ప్రభుత్వం తన ఉద్దేశ్యాన్ని బయటపెడుతోందని ఆయన అన్నారు. ఇది “రైతు భరోసా” కాదని, “ఓట్ల భరోసా” మాత్రమేనని ఘాటుగా వ్యాఖ్యానించారు. రైతుల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే పంటల నష్టపరిహారాన్ని తక్షణమే చెల్లించాలని, సాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని, రైతుల కోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఖలీల్ మహేందర్ నగేష్ రాములు దయాకర్ శ్రీనివాస్ రెడ్డి మహేందర్ రెడ్డి ప్రభాకర్ నరసింహ శివ కుమార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు చదువు తో పాటు క్రీడలలో రాణించాలి

క్రీడాకారులకు సి ఎం కప్ పోటీల ద్వారా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు గుర్తింపు

నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్

రాష్ట్రస్థాయి సీఎం కప్ కోకో పోటీలు ప్రారంభం

నల్గొండ ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):
శుక్రవారం మేకల అభినవ స్టేడియంలో రాష్ట్ర స్థాయి కోకో



పోటీలను ప్రారంభ కార్యక్రమంలో భాగంగా క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, క్రీడా జ్యోతిని (టార్చ్) వెలిగించి మ్యాచ్ ను ప్రారంభించారు అనంతరం శాంతి, సామరస్యానికి చిహ్నంగా పావురాలను ఎగురవేసి, రంగురంగుల బెలూన్లను ఆకాశంలోకి వదిలినారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడల ద్వారా ఎంతో మంది మట్టిలో మాణిక్యాలు వెలుగులోకి వస్తున్నారని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలులో రాణించాలి గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో ప్రతిభ గుర్తించి వారిని వెలికి తీయడానికి ప్రతి సంవత్సరం సీఎం కప్పు నిర్వహిస్తుందని క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరత్వాన్ని కలిగిస్తాయి. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది అన్నారు. జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి జూనియర్ కోకో పోటీలు నిర్వహించడం 33 జిల్లాల క్రీడాకారులు కష్టపడి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు





ఎంపిక అయ్యారని, గ్రామీణ స్థాయి నుంచి విద్యార్థులను గుర్తించి తోడ్పడదించడమే సి ఎం కప్ పోటీల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులు ఇలాంటి పోటీల ద్వారానే తయారవుతారని క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు సీఎం కప్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. రాష్ట్రస్థాయిజూనియర్ బాలికలకు బాలురకు కోకో పోటీలను జిల్లాలో నిర్వహించడం గర్వంగా ఉందని జిల్లాలో క్రీడాకారులకు అవసరమైన వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి అక్బర్ అలీ, జెడ్పీ సీఈవో శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్మలమోహన్ రెడ్డి, కార్పొరేటర్ ఖలీల్, ప్రజాప్రతినిధులు, క్రీడా శాఖ అధికారులు, కోచ్‌లు, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలి

టూరిజం అభివృద్ధి చేసి ప్రకృతి సంరక్షణకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

నల్గొండ ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి స్థానికులకు ఉపాధి



అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సహజ, ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాధాన్యత గల ప్రదేశాలను గుర్తించి సమగ్ర మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లో టూరిజం పై నిర్వహించిన సమావేశంలో పర్యాటక ప్రాధాన్యత గల ప్రాంతాలుగా పచ్చల ఛాయా సోమేశ్వర ఆలయం, లతీఫ్ సాబ్ గుట్ట, కాపురాల గుట్టపై రోప్‌వే ఏర్పాటు, డిండిప్రాజెక్ట్ వద్ద బోటింగ్ సదుపాయాల విస్తరణ, దేవరచర్ల శివాలయం, కాశిరాజుపల్లి ఏలేశ్వరం, ఏకేబీఆర్ అజిలాపురం జలపాతం, పాలెం లక్ష్మీనరసింహస్వామి ఆలయం, అలాగే నెల్లికల్లు రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాలను అభివృద్ధి చేసే విషయమై సమీక్షించారు. గుట్టల ప్రాంతాలలో రోప్‌వేలు, వ్యూ పాయింట్లు ఏర్పాటు చేస్తే పర్యాటకులకు ప్రత్యేక అనుభవం కలుగుతుందని, అటువంటి ప్రాజెక్టులకు సాంకేతిక సాధ్యత నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జలపాతాలు, అడవి ప్రాంతాలలో ఏకో టూరిజం అభివృద్ధి చేసి ప్రకృతి సంరక్షణకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల ద్వారా స్థానిక యువతకు గైడ్స్, హోం స్టేలు, ఫుడ్ కోర్టులు, హస్తకళల విక్రయ కేంద్రాలు, ట్రాన్స్‌పోర్ట్ సదుపాయాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా ఆదాయం పెరగడంతో పాటు, ప్రాంతీయ అభివృద్ధి వేగవంతం అవుతుందని, అందువల్ల త్వరితగతిన సమగ్ర ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ ఏఎస్పి రమేష్, ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి అక్బర్ అలీ, బుద్ధవనం ఇంచార్జ్ శ్యాం సుందర్, టూరిజం, అటవీ, ఆర్కియాలజీ శాఖల అధికారులు హాజరయ్యారు.

## నార్కట్ పల్లిలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములు

నార్కట్ పల్లి, ఫిబ్రవరి 20( ప్రజా జ్యోతి):
నార్కట్పల్లి పట్టణ కేంద్రంలో కుంచలాయగుట్ట పై అక్రమార్కుల కన్ను పడింది. ఈ మధ్య చర్చికి సంబంధించిన పాస్టర్ మృతి చెందితే వారి ఇంట్లో పూల్చడానికి ఏర్పాట్లు చేస్తుండగా స్థానికులు అడ్డుకోవడంతో ఉంచలాయగుట్ట వద్ద ఖననం చేయడానికి స్థలాన్ని



కేటాయించారు. దీనిని ఆసరాగా చేసుకుని ఆ గుట్టపై కొంతమంది అధికారులు ఆక్రమించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని ప్రభుత్వ భూమిని కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## కరెంటు వైర్లకు అడ్డుగా ఉన్న కంపచెట్ల తొలగింపు..

చిట్యాల ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):
చిట్యాల మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ కుక్కల మోహన్ తన వార్డు ప్రజల పట్ల ఉన్న నిబద్ధతను చాటుకుంటూ, కరెంటు వైర్లకు అడ్డుగా ఉన్న కంప చెట్లను శుక్రవారం సొంత ఖర్చులతో జెసిబి



సాయంతో తొలగింపజేశారు. వార్డు ప్రజల ఆదరాభిమానాలతో గెలుపొందిన ఆయన, కాలనీలో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని పేర్కొన్నారు. వార్డుకు సేవ చేసే అదృష్టాన్ని కల్పించిన వార్డు ప్రజానీకానికి మోహన్ కృతజ్ఞతలు తెలిపారు. కౌన్సిలర్ తీసుకున్న ఈ చొరవ పట్ల కాలనీవాసులు మారగోని యాదగిరి, రుద్రారపు నరసింహ, రుద్రారపు పెద్దులు, రుద్రారపు లింగస్వామి, అమరోజు మదన్ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అందుబాటులోకి నాణ్యమైన వైద్యం

వైద్య సేవలు పేదలకు అందాలి

చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ

శ్రీ లేఖ హాస్పిటల్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

కోదాడ టౌన్,ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):
కోదాడ పరిసర ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన శ్రీ లేఖ హాస్పిటల్‌ను శుక్రవారం కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ఖర్చుతో







నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు మాట్లాడుతూ వైద్యో నారాయణో హరి అనే సూక్తిని స్మరిస్తూ, వైద్యాన్ని కేవలం వ్యాపారంగా చూడకుండా సామాజిక దృక్పథంతో రోగులకు సేవలు అందించాలన్నారు . ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మీసా రోహిత్ ఎంబిబిఎస్,ఎండి క్రిటికల్ కేర్ మరియు ఊపిరితిత్తుల ప్రత్యేక వైద్య నిపుణులు, డాక్టర్ కూరపాటి శ్రీలేఖ ఎంబిబిఎస్, డిజిఓ స్త్రీ ప్రసూతి వైద్య నిపుణురాలు ఇరువురు యువ వైద్యులు కోదాడలో సేవలు అందించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఆసుపత్రిలో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కారింగుల అంజి, డాక్టర్ దశరథ,డాక్టర్లు రామారావు, అశోక్, గౌరీనాథ్, ప్రసాద్,కరుణశ్రీ, సురేష్, కొత్తమాసు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డు కాలనీని అభివృద్ధి చేస్తా



**ఆర్మూర్,ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి)** ఆర్మూర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానన్న మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ యామాద్రి కవిత భాస్కర్, హౌసింగ్ బోర్డ్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకున్న వార్డు కౌన్సిలర్ యామాద్రి కవితను పలు కుల సంఘాల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు,హౌసింగ్ బోర్డ్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తను ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. కాలనీలో ప్రధాన కుడాళ్ళవద్ద ఐమాస్ లైటింగ్, డ్రైనేజీలు, బిటి రోడ్ల ఏర్పాటుకు కృషి చేస్తానన్నా కౌన్సిలర్ కవిత భాస్కర్, తనను భారీ మెజర్ తో గెలిపించిన హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులకు రుణపడి ఉంటానని నాకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# తూంపల్లిలో చదువుల తల్లికి పూజలు

## – విద్యార్థులకు పరీక్ష పాడ్స్ పంపిణీ



**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 20 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం తూంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం చదువుల తల్లి సరస్వతి దేవికి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ఉప సర్పంచ్ అయినాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు విద్యలో రాణించాలని ఆకాంక్షిస్తూ ప్రార్థనలు చేశారు.పూజల అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో ఉపయోగపడే పరీక్ష పాడ్స్‌ను ఉప సర్పంచ్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే విద్యే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు. కష్టపడి చదివితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని, గ్రామానికి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పరీక్షలను భయపడకుండా ధైర్యంగా రాయాలని, సమయపాలన పాటించాలని, ఉపాధ్యాయులు అందించే సూచనలను తప్పనిసరిగా అనుసరించాలని విద్యార్థులకు ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జినుక రాజేందర్, వార్డ్ సభ్యులు గోవర్ధన్ గౌడ్, రాజు, వీడీసీ చైర్మన్ లక్ష్మణ్, లింగం, వినోద్, గ్రామ యువత నరేష్, అజయ్, సన్నీ, సాకేత్, మహిపాల్, శేఖర్, మురళి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పరిశుద్యంపై ప్రత్యేక దృష్టి



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 20** నిజామాబాద్ జిల్లా భీంగల్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో పారిశుధ్య కార్యక్రమాన్ని వైస్ చైర్మన్ జై జై లతా నర్సయ్య ఆధ్వర్యంలో చేపట్టారు. వార్డులో పేరుకుపోయిన చెత్తను తొలగించడం, డ్రైనేజ్ లైన్లను శుభ్రం చేయించడం వంటి పనులు ప్రత్యేకంగా నిర్వహించారు.ఇటీవలి రోజులుగా చెత్త, మురుగు నీరు పేరుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై స్పందించిన వైస్ చైర్మన్ మున్సిపల్ సిబ్బందితో కలిసి వార్డులో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. వెంటనే జేసీబీలు, కార్మికులను రంగంలోకి దింపి చెత్తను తొలగించి డ్రైనేజీలను శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ, "ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం మున్సిపాలిటీ ప్రధాన బాధ్యత. ప్రతి వార్డులో ఇలాంటి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తాం" అని తెలిపారు.స్థానిక ప్రజలు ఈ చర్యపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, తరచూ ఇలాంటి శుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# 2,50,000వేల ఎల్ఓసీ అందజేత



**ఆర్మూర్,ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మండలం గోవింద్ పెట్ గ్రామ నికిచెందిన రోహిత్ రానా 14 సంవత్సరాల బాలుడు ఇటీవలే అనారోగ్యం తో బాధపడుతూ సర్జరీ కోసం నిమ్స్ హాస్పిటల్ లో చేరారు,ఈ విషయాన్ని గ్రమంలో ని కాంగ్రెస్ నాయకులు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డికి విన్నవించడంతో అయన స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి జిల్లా ఇంచార్జి మంత్రివర్యులునీయులైన ధనసరి అనసూయ సీతక్క ద్వారా 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ ఓ సీ కాపీని స్వయానా బాధిత కుటుంబ సభ్యులకుఅందజేసారు.అందుకు ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం

## ఉపాధ్యక్షులు చేతుల మీదుగా ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ 287వ, జయంతి



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) ఫిబ్రవరి. 20** డిచ్పల్లి లో నేడు శ్రీ సంత్ సేవాలాల్ 287వ,జయంతి కార్యక్రమం 2000 బంజారా సోదరులు వస్తారని అంచనా విజయవంతం చేయండి . బంజారాల ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ 2 87వ, జయంతి ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఫిబ్రవరి 15 నుండి 25 వరకు నిర్వహించనున్నందున డిచ్పల్లిలో21వ శనివారం రోజున తేదీ 11 గంటలకు డిచ్పల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడానికి బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నామని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు బి. తార చంద్ నాయక్ విలేకరుల సమావేశంలో తెలిపారు. బంజారా సోదరులు మరియు ప్రజా ప్రతినిధులు జిల్లాలోనిఅన్ని మండలాల నుండి గ్రామాల నుండి తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు బంజారా భవనం నిర్మాణం కొరకు ప్రభుత్వం నుండి రెండు ఎకరాల స్థలం డిచ్పల్లి మండలం నడపల్లి శివారులో కేటాయించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి నిజాంబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్ భూపతి రెడ్డి హాజరై నూతన బంజారా సేవా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ మరియు శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ జన్మదిన వేడుకలు భోగి బండారు కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు తారా చందు నాయక్, నిజామాబాద్ జిల్లా బంజారా సేవా సంఘం అధ్యక్షులు బాబురావు నాయక్, డిచ్పల్లి బంజారా సేవా సంఘం సభ్యులు జగదీష్ నాయక్, సుధాకర్ నాయక్, శంకర్ నాయక్, బలరాం నాయక్, సంతోష్ నాయక్, వసంత్ నాయక్, రఘునాయక్ , రాథోడ్ తీర్మల్ నాయక్.. ఇందల్వాయి మండలం బంజారా సంఘం అధ్యక్షుడు తుకారం. రాజు నాయక్. అనిల్. ధర్పల్లి మండల బంజారా సంఘం అధ్యక్షుడు మెగావత్ మంగయా నాయక్, గౌరవ అధ్యక్షులు మెగావత్ దత్తు నాయక్, భదావత్ సేవలాల్, నిజామాబాద్ జిల్లా బంజారా సంఘం అర్గనైజింగ్ సెక్రటరీ.. తదితరులు పాల్గొన్నారు

# కోనాపూర్ ఉన్నత పాఠశాలలో స్టూడెంట్ కౌన్సిల్ ఏర్పాటు



**కమ్మర్‌పల్లి ఫిబ్రవరి 20,ప్రజా జ్యోతి.** తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు కోనాపూర్ ఉన్నత పాఠశాలలో స్టూడెంట్స్ కౌన్సిల్ మరియు హౌస్ సిస్టం ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు చౌడారపు రాంప్రసాద్ తెలిపారు. స్టూడెంట్స్ కౌన్సిల్ ద్వారా పాఠశాలలో ఉదయం ప్రార్థన, విద్యార్థుల్లో క్రమశిక్షణ, నిరంతర పర్యవేక్షణ, మధ్యాహ్న భోజనం అమలు పర్యవేక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన, పాఠశాలలో జరిగే వివిధ కార్యక్రమాలకు వాలంటీర్ గా పని చేయడం, వివిధ క్లబ్ లు ఎకో క్లబ్, బాలిక సాధికారత క్లబ్, కౌమార భద్రతా క్లబ్, ప్రహరీ క్లబ్, డిజిటల్ లెర్నింగ్ క్లబ్, లైబ్రరీ క్లబ్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ క్లబ్ లతో అనుసంధానం గా ఉంటుంది. పాఠశాల విద్యార్థులను మొత్తం నాలుగు హౌస్ లు అబ్దుల్ కలాం హౌస్, శకుంతల దేవి హౌస్, సివి రామన్ హౌస్, రవీంద్రనాథ్ ఠాగూర్ హౌస్ లుగా ఏర్పాటు చేసినట్లు, హౌస్ లకు ప్రత్యేకంగా కెప్టెన్ మరియు వైస్ కెప్టెన్ ఎన్నిక చేసినట్టు, అట్లే స్కూల్ లీడర్ మరియు డిప్యూటీ లీడర్ లని ఎన్నికల ద్వారా ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ క్లబ్ల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, భావవ్యక్తీకరణ స్వేచ్ఛ లభిస్తుందని, జీవన నైపుణ్యాలు, వివిధ రకాలైన సహ పాఠ్య కార్యకలాపాల ద్వారా విద్యార్థులు సమగ్ర అభివృద్ధి చెంది భవిష్యత్తులో ఉత్తమ దేశ పౌరులుగా తీర్చిదిద్దపడతారని తెలిపారు. ప్రతినెల మీద హౌస్ ల మధ్య క్విజ్ మరియు వివిధ పోటీ పరీక్షలు నిర్వహించి ఉత్తమ క్లబ్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తారని తెలిపారు. సమగ్ర శిక్ష నిధుల ద్వారా క్లబ్ మరియు హౌస్ సిస్టం విద్యార్థులకు అవసరమైన వివిధ రకాల బ్యాడ్జీలు, బ్లేజర్లు, జెండాలు మరియు ఇతర సామగ్రి కొనుగోలు చేసినట్లు తెలిపారు.

# తాడ్వాయిలో హుండీ చోరీ కేసు ఛేదనం

## – పెట్రోలింగ్ సిబ్బంది అప్రమత్తతతో నిందితుడు అరెస్ట్ – వివరాలు వెల్లడించిన తాడ్వాయి ఎస్ఐ నరేష్



**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 20. (ప్రజాజ్యోతి)** తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడ్వాయి గ్రామంలో ఉన్న శబరీ మాత ఆశ్రమానికి ఎదురుగా ఉన్న కొండపై గల హనుమాన్ దేవాలయంలో జరిగిన హుండీ చోరీ కేసును పోలీసులు వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు.గురువారం ఉదయం సుమారు 04.00 గంటల సమయంలో తాడ్వాయి గ్రామంలోని శబరీ మాత ఆశ్రమానికి ఎదురుగా ఉన్న కొండపై గల హనుమాన్ దేవాలయంలో చోరీ ఘటనపై పూజారి శ్రీ శీతారాందాస్ త్యాగి , తాను బుధవారం రాత్రి దేవాలయాన్ని తాళం వేసి మరుసటి రోజుగురువారం ఉదయం దేవాలయాన్ని తెరవడానికి వెళ్లగా, దేవాలయం ముందు ఉన్న ఇనుప హుండీ తాళం పగులగొట్టి ఉన్నదని, అందులో ఉన్న కొంత నగదును దొంగిలించారని ఇచ్చిన ఫిర్యాదుపై తాడ్వాయి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసు వివరాల్లోకెళ్తే: శుక్రవారం ఉదయం హోం గార్డ్ బాలాజీ మరియు పోలీస్ కానిస్టేబుల్ అనిల్ పెట్రోలింగ్ విధుల్లో భాగంగా తాడ్వాయి గ్రామ పరిధిలో గస్తీ నిర్వహిస్తున్న సమయంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతుండటం గమనించి వెంటనే వెంబడించి పట్టుకున్నారు. విచారణలో అతను పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో పాటు అతని షర్ట్‌పై తాజాగా ఉన్న కలర్ గుర్తించడం వల్ల మరింత అనుమానం కలిగింది.అతనిని పోలీస్ స్టేషన్‌కు తరలించి సాంకేతిక ఆధారాలతో పరిశీలించగా, అతని పేరు గోడండ్ల పావులు, రాంపూర్ గ్రామం, లింగంపేట మండలానికి చెందినవాడని గుర్తించారు. తదుపరి విచారణలో, తాడ్వాయి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో 18/19.02.2026 రాత్రి హుండీ చోరీ చేసినట్లు మరియు మళ్లీ చోరీ చేయడానికి వచ్చిన సమయంలో పోలీసులకు పట్టుబడ్డట్లు ఒప్పుకున్నాడు. అలాగే నిందితుడు గతంలో ఎల్లారెడ్డి మరియు నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఐదు దేవాలయ హుండీ చోరీ కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు తేలింది. ఇటీవల తేది 28.01.2026న పాత కేసులో బెయిల్‌పై విడుదలైనట్లు కూడా విచారణలో వెల్లడైంది.అరెస్ట్ ఐ స్వాధీనం:నిందితుడు గోడండ్ల పావులను అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి క్రింది వస్తువులను స్వాధీనం చేసుకున్నారు:దొంగతనానికి ఉపయోగించిన ఐరన్ రాడు పగులగొట్టిన హుండీ తాళం. ii రూ. 200/- నగదు కలర్ మరకలు ఉన్న షర్ట్ పెట్రోలింగ్ విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించి, నిందితుడిని వెంటనే పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన హోం గార్డ్ బాలాజీ మరియు పోలీస్ కానిస్టేబుల్ అనిల్ ని జిల్లా ఎస్పీ అభినందించినట్లు తాడ్వాయి ఎస్ఐ నరేష్ తెలిపారు.

# తండ్రి కొడుకు మృతి

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ





**రాజంపేట ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని 157వ బూత్‌కు చెందిన భారతీయ జనతా పార్టీ కార్యకర్త జూకంటి రాజిరెడ్డి కుటుంబంలో చోటుచేసుకున్న విషాద ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. వారం రోజుల వ్యవధిలోనే తండ్రి, కుమారుడు మృతి చెందడం హృదయ విదారకమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి శుక్రవారం రాజంపేటకు చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారం రోజుల వ్యవధిలో తండ్రి--కొడుకు మృతి చెందడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. తండ్రి మరణం విషయం కొడుకుకు తెలియకముందే, కొడుకు మరణం విషయం తండ్రికి తెలియకుండానే ఇలా జరగడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోవడంతో వారు తీవ్ర విషాదంలో ఉన్నారని తెలిపారు. చిన్నపిల్లల భవిష్యత్తు, వారి విద్య మరియు ఇతర అవసరాల కోసం తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అవసరమైతే డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కల్పించే దిశగా ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. కుటుంబానికి ఎలాంటి ఇబ్బంది రాకుండా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు, రాజంపేట వార్డు సభ్యులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ రేణుక పరన్ జ్యోతి

## ఎల్లమ్మ దేవి పంచమ వార్షిక మహోత్సవాలు


### – సిద్దయాగం, రేణుక జమదగ్ని కల్యాణ మహోత్సవాలు



**బాన్సువాడ ఆర్ సి/బీర్కూర్ 20 (ప్రజా జ్యోతి)** బీర్కూర్ మండలం బైరాపూర్ గ్రామంలో ఈ నెల 22,23,24,25 తేదిలలో శ్రీ రేణుక పరన్ జ్యోతి ఎల్లమ్మ దేవి పంచమ వార్షిక మహోత్సవములు జరుగుతాయని బైరాపూర్ ఆలయ కమిటీ గౌడ సంఘాం సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు ప్రత్యేక పూజలు యజ్ఞం కార్యక్రమలు నిర్వహించబడుతాయని తెలిపారు.మండలంలోని ఆయా గ్రామల ప్రజలు శ్రీ రేణుక పరన్ జ్యోతి ఎల్లమ్మ దేవి పంచమ వార్షిక మహోత్సవంలో పాల్గొని అమ్మ వారి ఆశీస్సులు పొందాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బైరాపూర్ ఆలయ కమిటీ గౌడ సంఘాం సభ్యులు శ్రీశైలం గౌడ్,అంజా గౌడ్,సాయా గౌడ్,నరేష్ గౌడ్,హరీష్ గౌడ్,పోశ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ ఎవరి సొత్తు కాదు

## – స్టేట్ బహుమతి అందుకున్న, బిబిపేట మండల వాసి నాంపల్లి




**బీబీపేట్ మండల్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి20** బీబీపేట మండల కేంద్రానికి చెందిన ముచనపల్లి నాంపల్లి రాష్ట్రస్థాయి విద్యుత్ శాఖ, ఖమ్మం జిల్లాలో, నిర్వహించినటువంటి, (టీజీ ట్రాన్స్కో.) ( టిజీ ఎస్పీడీసీఎల్) (టీజీ ఎన్పీడీసీఎల్ ) సంయుక్తంగా నిర్వహించిన, విద్యుత్ కళాకారుల కల్చరల్ ప్రోగ్రాం నిర్వహించాయి. ఇట్టి ప్రోగ్రాంలో పాల్గొన్నటువంటి ఎం.నాంపల్లి కి ( స్టేట్ సూపర్ డైలాగ్స్) (మోనో యాక్షన్ మెన్,) విభాగంలో, రాష్ట్రస్థాయి తృతీయ బహుమతిని ఎస్ ఈ ఖమ్మం సర్కిల్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కళాకారులు నాంపల్లి మాట్లాడుతూ, తెలంగాణ విద్యుత్తు రంగంలో, నిర్వహించినటువంటి ఇట్టి కార్యక్రమంలో బహుమతి రావడం చాలా ఆనందంగా ఉందని, విద్యుత్ కార్మికులు నిరంతర విద్యుత్తు అందించడంతోపాటు, సాంస్కృతిక రంగంలో కూడా ముందంజలో ఉంటారనడానికి నిరూపించుకునే అవకాశం నాకు కలిగినందుకు సంతోషకరంగా ఉందని వారన్నారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం



**కమ్మర్‌పల్లి ఫిబ్రవరి 20,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లిలో నిర్మిస్తున్న నూతన అయ్యప్ప ఆలయానికి గణపురం రవి శ్రీ రాజరాజేశ్వర ఎలక్ట్రికల్స్) తన వంతు సహాయంగా 100000 అక్షరాల ఒక లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు వారికి వారి కుటుంబానికి అయ్యప్ప ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాను.అశోక్, స్వామి, రాజ శేఖర్, చంద్ర శేఖర్ మోహన్, తిరుమలేష్, మాల్యాద్రిమాధవ్ పాల్గొన్నారు.

# లింబూర్ గ్రామంలో

## పలు కాలనీలో కుక్కల బెడద



**డోంగ్లి ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం లింబూర్ గ్రామంలో పలు కాలనీలో వీధి కుక్కల బెడద తీవ్రమైంది. విశ్వాసానికి మారుపేరైన కుక్కలు ఇప్పుడు మనుషుల పై దాడులకు దిగుతున్నాయి. గుంపులుగా తిరిగే కుక్కల వల్ల ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. వీధి కుక్కల నియంత్రణ, వాటి వల్ల వచ్చే వ్యాధుల పై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు,ప్రజలు కుక్కల బెడద నుంచి రక్షణ కల్పించాలని స్థానిక అధికారులను గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు,

# భరోసా సెంటర్ నిర్వహణకు

## ఇన్‌చార్జ్‌గా మహిళా ఎస్ఐ శ్రావంతి

**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 20. (ప్రజాజ్యోతి)** ప్రస్తుతం భరోసా సెంటర్, కామారెడ్డి ఇన్‌చార్జ్ గా విధులు నిర్వహిస్తున్న మహిళాఎస్ఐ జి. జ్యోతి అనారోగ్య కారణాల వల్ల సెలవులో ఉన్న నేపథ్యంలో, కామారెడ్డి పోలీస్ స్టేషన్‌కు చెందిన మహిళా ఎస్ఐ డి. శ్రావంతి ని భరోసా సెంటర్, కామారెడ్డి ఇన్‌చార్జ్ గా నియమించడం జరిగింది. మహిళా ఎస్ఐ డి. శ్రావంతి భరోసా సెంటర్ నిర్వహణను పర్యవేక్షిస్తూ, మహిళలు, పిల్లలు మరియు ఇతర బాధితులకు అందిస్తున్న సేవలు ఎలాంటి అంతరాయం లేకుండా సక్రమంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ల్లాలో బాధితులకు న్యాయ సహాయం, వైద్య సేవలు, మానసిక పరామర్శ మరియు అవసరమైన సహాయాన్ని సమగ్రంగా అందించడం భరోసా సెంటర్ ప్రధాన లక్ష్యమని, ఈ సేవలు నిరంతరంగా అందుబాటులో ఉన్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

# శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







**కొల్చారం( ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 20:** పదవ తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థులకు సూచించారు. శనివారం కోల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలోనీ జడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తు న్న పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించా రు. విద్యార్థుల సామర్థ్యాల ను అడిగి తెలుసుకున్నారు. సబ్జెక్టులను ఏ విధంగా చదవాలి ,మంచి మార్కులు ఎలా స్కోర్ చేయాలో మెళకువలు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడు తూ పదవ తరగతి ఫలితాల్లో జిల్లాలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులు బట్టి పద్ధతికి స్వస్తి పలికి,విషయ సామర్థ్యాన్ని పెంపొందించు కోవాలన్నారు. తూచా తప్పకుండా ప్రత్యేక తరగతులకు హాజరు కావాలన్నారు. విద్యార్థులు టీవీ, ఫోను ,సోషల్ మీడియాలకు దూరంగా ఉండాలన్నారు. ఇష్టం తో చదివి ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దయాకర్ గౌడ్, ఉ పాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు

– అనంతారం గ్రామ సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్





**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని అనంతారం గ్రామ సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్ తెలిపారు. గుమ్మడిదల మండల పరిధిలోని అనంతారం గ్రామంలో విద్యార్థుల భద్రత దృష్ట్యా జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ పనులకు ప్రభుత్వ నిధుల నుంచి రూ.20 లక్షలు అంచనా వ్యయంగా మంజూరు అయ్యాయి.వారు అన్నారు, గ్రామ ప్రజల సౌకర్యార్థం సీసీ రోడ్ల నిర్మాణానికి గ్రామపంచాయతీ నిధుల నుంచి రూ.10 లక్షలు కేటాయించామని గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించారు. సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ తో కలిసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో, ఈవో సురేష్, వార్డు సభ్యులు సాయి రెడ్డి, రాములు, మంగ, పావని, అశ్విని, నాయకులు చిమ్ముల నరేందర్ రెడ్డి, హుస్సేన్, టి రాజు, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ మహేష్ యాదవ్, రమణ, సాయి గౌడ్, లక్ష్మణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ రద్దుపై మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు

– బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడిల శ్రీకాంత్ గౌడ్
– వాట్సాప్ మెసేజ్ ఆధారంగా ప్రజా నిర్ణయన్ని రద్దు చేయలేరు




**పటాన్ చెర్/ప్రజాజ్యోతి ఫిబ్రవరి 20:** ఆంటీ–డిఫెక్షన్ అంశంపై కాంగ్రెస్ పార్టీకి మాట్లాడే నైతిక అర్హత లేదని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి గడిల శ్రీకాంత్ గౌడ్ ప్రశ్నించారు గతంలో 10 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారి కాంగ్రెస్‌లో చేరిన సందర్భంలో, ప్రజాక్షేత్రంలో ప్రత్యక్ష ఆధారాలు ఉన్నప్పటికీ అసెంబ్లీ స్పీకర్ ఎమ్మెల్యేల సభ్యత్వాన్ని రద్దు చేయలేదని గుర్తుచేశారు. అటువంటి పరిస్థితిలో ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ఒక కౌన్సిలర్ విషయంలో డిస్క్వాలిఫికేషన్ కోరడం ద్వంద్వ వైఖరి కాదా? అని విమర్శించారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో పార్టీ విప్ ఉల్లంఘన జరిగినట్లు వచ్చిన ప్రెస్ నోట్‌పై చట్టపరమైన అంశాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఒక ఎన్నికైన ప్రజా ప్రతినిధిని అనర్హుడిగా ప్రకటించడం సాధారణ రాజకీయ చర్య కాదని, అది ప్రజలు ఇచ్చిన తీర్పును రద్దు చేసే తీవ్రమైన నిర్ణయమని స్పష్టం చేశారు. అలాంటి చర్యలు తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం––2019 మరియు సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా ఉండాలన్నారు. "వాట్సాప్‌లో విప్ పంపాం, బ్లూ టిక్స్ కనిపిస్తున్నాయి" అనే కారణంతోనే చట్టబద్ధ సర్వీస్‌గా పరిగణించలేమన్నారు. డిస్క్వాలిఫికేషన్ నిలబడాలంటే విప్ చట్టబద్ధ అధికారం కలిగిన వ్యక్తి ద్వారా జారీ చేయాలన్నారు, సరైన విధంగా తెలియజేయబడిందా, కావాలనే ఉల్లంఘన జరిగిందా, చట్టంలో పేర్కొన్న విధానాలు పాటించబడాయా అనే అంశాలు నిరూపించాల్సి ఉ ంటుందని వివరించారు. ఎలక్ట్రానిక్ ఆధారాలకు భారత సాక్ష్యాధార చట్టం సెక్షన్ 65బీ ప్రకారం సరైన సర్టిఫికేషన్ అవసరమని, కఠిన ప్రమాణాలు లేకుండా వాటిని బలమైన ఆధారాలుగా పరిగణించలేమన్నారు. ఆంటీ–డిఫెక్షన్ నిబంధనలు శిక్షాత్మక స్వభావం కలిగినవని, నిరూపణ భారం ఫిర్యాదు చేసిన వారిపైనే ఉంటుందని చెప్పారు. ఇది ఏ పార్టీకి మద్దతు గాని, వ్యతిరేకం గాని కాదని, చట్ట పరిపాలన, న్యాయ ప్రక్రియ, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసమే ఈ అంశాన్ని ప్రజాముఖంగా ప్రస్తావిస్తున్నట్లు గడిల శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

# మాట నిలబెట్టుకున్న కౌన్సిలర్ స్రవంతి

– సొంత నిధులతో తాగునీటి బోరు ఏర్పాటు

**జహీరాబాద్, ఫిబ్రవరి 20( ప్రజా జ్యోతి న్యూస్)** ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన వాగ్దానాన్ని నెరవేరుస్తూ జహీరాబాద్ 27వ వార్డు కౌన్సిలర్ స్రవంతి నామ రవికిరణ్ గారు ఆదర్శంగా నిలిచారు. వార్డు అభివృద్ధిలో భాగంగా సుభాష్ గంజ్‌లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఆమె తన సొంత నిధులతో కొత్త బోరు బావిని ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తనను కౌన్సిలర్‌గా గెలిపించిన వార్డు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆశించిన పదవి దక్కకపోయినా, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి సమస్యను పరిష్కరించడంలో తాను ఎప్పుడూ ముందుంటానని స్పష్టం చేశారు. కాలనీ వాసులకు తాగునీటి ఇబ్బంది కలగకూడదనే ఉ ద్దేశంతోనే తాగునీటి బోరును ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా, తక్షణ అవసరం దృష్ట్యా సొంత ఖర్చుతో ఈ పని పూర్తి చేశారు. వార్డులోని మిగిలిన సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. తమ సమస్యను గుర్తించి వెంటనే స్పందించిన కౌన్సిలర్ స్రవంతి రవికిరణ్ గారికి సుభాష్ గంజ్ కాలనీ నివాసులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



## పేట మున్సిపల్ చైర్మన్
# గజవాడ లావణ్య నాగరాజు పదవి స్వీకరణ

- పట్టణ మున్సిపల్‌లో మార్పులు అభివృద్ధి మా లక్ష్యం
- మైనంపల్లి హనుమంతరావు 11, 12 ,5 వార్డులలో పర్యవేక్షణ
- మురుగునీటి దంపులను వ్యవస్థీకరించాలని అధికారులకు ఆదేశం





**రామాయంపేట ప్రజా జ్యోతి ఫిబ్రవరి 20** మున్సిపల్ ఎన్నికల్లో రామాయంపేట మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ వారి అభ్యర్థులు మెజార్టీ స్థానాలు సాధించడంతో చైర్మన్ పర్సన్ గా గజవాడ లావణ్య నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం తెలిసిందే. శుక్రవారం రోజున లావణ్య నాగరాజు మున్సిపల్ చైర్మన్ పదవి స్వీకరణ తీసుకున్నారు ఆమె మాట్లాడుతూ గత మున్సిపల్ లో జరిగిన అవకతవకాలు లేకుండా రామాయంపేట మున్సిపాలిటీలో మార్పులతో పాటు రామాయంపేట మాస్ అభివృద్ధి జరుగుతుందన్నారు. నీకు పక్షపాతంగా ప్రజలందరికీ అన్ని సౌకర్యాలతో పాటు పనులు జరుగుతాయని అన్నారు వైస్ చైర్మన్ నవనీత గణేష్ కూడా పదవి స్వీకరణ కార్యక్రమం జరిగింది. పూజలు నిర్వహించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ మెదక్ అధినేత మాజీ మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు హుటాహుటిన గతంలో 12, 11 ,5 వార్డుల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు పట్టణంలో ఆవవార్డుల్లో పర్యవేక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అక్కలవాడలోని సిద్దిపేట్ రోడ్డు పక్కన ఉన్న మురుగు కాలువ దంపును పరిశీలించడమే కాకుండా దానికి కారణాలు అడిగి తెలుసుకుని గతాన్ని కాదు ప్రస్తుతం దానిని శుభ్రం చేయడంతో పాటు నీరు ఎక్కడ కూడా నిలవకుండా బయటకు అయ్యే పనులు చేయాలని ఇంజనీర్ ను ఆదేశించారు అనంతరం ఆయన 12వ వార్డులో కూడా నీరు రోడ్డుపైకి వచ్చే పరిస్థితులను పరిశీలించి వాటిని అండర్ గ్రౌండ్ కాలువల ద్వారా నిర్మాణాలు చేపట్టాలని ఇట్టి విషయంలో మున్సిపల్ కార్యవర్గంతో తప్పనిసరిగా ఆదేశాల మేరకు పనిచేయాలని ఆయన పట్టణ అభివృద్ధి శాఖ మరియు మున్సిపల్ మేనేజర్ కమిషనర్లను ఆదేశించారు. ఐదవ వార్డులో నిజాంబాద్ రోడ్డు లోని కొత్తచెరువు నుండి మల్లెచెరువులోకి వచ్చే నీటి కాలువ పూర్తిగా బురద లాంటివి రావడం గతంలో జెసిపి తో పోటీగా తీయించిన ఇప్పటికీ కూడా నీరు అలానే ఉండడాన్ని గురించి ప్రత్యేకంగా ఆయన సందర్శించి చెరువు నుండి పక్కగా మార్గం నిర్మించాలని ఆదేశించారు అనంతరం పట్టణం మధ్యనుండి రోడ్డు వెళ్లే విషయమై లబ్ధిదారులను పిలిపించి మాట్లాడారు వారికి రోడ్డు అతి ముఖ్యమని మీకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏడో వార్డు సభ్యుడు గ జవాడ నాగరాజు కౌన్సిలర్లు బైరన్ స్వప్న కుమార్ అవనిత స్వప్న శ్యామల లావణ్య నలుగురు పుట్టి సందీప్ దేవుని రంజిత్ దాకి శ్యామల .స్వామి రవి నాయక్ జంగంపల్లి శంకర్ గౌడ్ ఐదవ వార్డుభ్యురాలు చౌదరి చరిత మధ్యల మాధవి ప్రవీణ్ కుమార్.

# పేట కాంగ్రెస్ విజయం వెనుక త్యాగధనులు

- రెబల్గా పార్టీకి అన్యాయం కన్నా గెలుపు కోసం త్యాగం
- ఐక్యమత్యానికి వారీ సహకారం
- ఒక్కొక్క గడ్డిపరక ఏనుగుని బంధించినట్టు
- విజయానికి వీరు కూడా భాగస్తులే
- అధినాయకుని గౌరవించి మాటకు విలువ ఇచ్చారు

**ప్రజాజ్యోతి రామాయంపేట ఫిబ్రవరి 18** జిల్లాలో రాష్ట్రంలో కాంగ్రెస్ అనుకున్నట్టు కాకుండా విజయం చాలాచోట్ల దోబూచులాడింది. అధికారం ఉన్న నాయకులు ఉన్న ప్రజల్లో సంశయమైన దోబూచులాట కాంగ్రెస్ ఓటమికి చాలాచోట్ల ఆటంకాలు ఏర్పడ్డాయి మెదక్ జిల్లాలో కూడా బి ఆర్ఎస్ బిజెపి పార్టీలు మెదక్ జిల్లాలోని కాక రాష్ట్రంలో తీవ్రమైన పోటీని బలమైన అభ్యర్థులను మాజీ అధికార పార్టీ అయితే డబ్బులను పెద్ద ఎత్తు న పెట్టి కాంగ్రెస్కు పెద్ద సవాలే విసిరింది రామాయంపేట మున్సిపల్ కు వస్తే అధికారం ఉన్న ఎమ్మెల్యే పదవి ఉన్నా స్థానిక ఎన్నికల్లో గతం నుండి పది సంవత్సరాలుగా అన్ని స్థానిక సంస్థల పదవులను ఏకపక్షంగా సాధించి కాంగ్రెస్ ను పంజరంలో వేసిన ఘనత విఆర్ఎస్ పార్టీ దే గతంలో అనైక్యత పార్టీలో నుండి కోవట్లు టిఆర్ఎస్కు పెద్ద మొత్తంలో ఉండడమే కాకుండా అధినాయకత్వం కూడా లేకపోవడంతో ఎవరికి వారే యమునా తీరే ఇక్కడ ఉన్న నాయకులు పోతే పోనీ నాకేంటి మాకు మాత్రం నాయకత్వానికి లోటు లేదు అనే ధోరణిలో గడిచింది కాబట్టి టిఆర్ఎస్ కు పోటీ లేకుండా సాధించాలన్నది పరిశీలిస్తున్న భావన కానీ మైనంపల్లి మంత్రాంగం అందర్నీ ఏకతాటిపై తీసుకువచ్చి నయాన భయాన ఒకే అభ్యర్థికి విజయానికి సహకరించాలని ఆదేశాలు చాలా బాగా పనిచేశాయి. యువజన కార్యకర్తలు సాకేత్ రెడ్డి పుట్టి నికుల్ తమ కు టికెట్టు ఇచ్చే అవకాశం ఉన్న కేటాయించకపోవడం పట్ల ఏమాత్రం కూడా స్వార్థంతో ఆలోచించకుండా నిస్వార్థంగా అభ్యర్థుల గెలవడానికి కారణమయ్యారు..పార్టీ ఐక్యమత్యంతో పాటు కోవట్లను కూడా జాగ్రత్తగా గమనిస్తూ వారికి ఎన్నికలు దూరంగా ఉ ంచడం మరొక ఆలోచన ఇకపోతే అధినాయకత్వానికి గెలిచే సస్తావున్న అభ్యర్థులు కూడా పార్టీ ధ్రువీకరించిన అభ్యర్థులకు పూర్తి సహకారం అందించడమే కాక ముందుండి ఓట్లను సంపాదించడం మరొకటి విజయానికి సాధ్యమైంది రెబ్బలు ఒకటి రెండు చోట్ల ఇతర పార్టీల అనుమతితో నిలబడ్డ వారిని పూర్తిగా ఓడించే ప్రయత్నం పూర్తిగా సఫలమైంది 12వ వార్డులో గతంలో షరాబు శ్యామ్ కుమార్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో బలంగా ఆర్థికంగా గెలిచి సత్తా ఉన్న గతంలో తనతో ఓడిపోయిన పోచమ్మల గణేష్ కు ఛాయిస్ ఇవ్వడం ప్రచారంలో ఉండి కాంగ్రెస్కు బలంగా ఓట్లు తేవడం నిజంగా అతను త్యాగానికి పార్టీ ప్రతిఫలం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఒకటో వార్డులో గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి కొన్ని సీట్లలో టిఆర్ఎస్ గాలిని అడ్డుకొని గెలిచి నిలిచిన బుర్ర అనిల్ కుమార్ చైర్మన్ కాండిడేట్ నాగరాజు లావణ్య కు పెద్ద విజయాన్ని సాధించి పెట్టాడు పట్టణ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నుకోబడ్డ చింతల స్వామి 11 లో అతనికి అవకాశం ఉన్న కాంగ్రెస్ నిలబెట్టిన అభ్యర్థికి పూర్తి న్యాయం చేయడం ఏడో వార్డులో గొలుపర్తి 700 ఓట్లు గ్రామంలోని ఉండడం గత కొన్ని సంవత్సరాలుగా పచ్చంటి రాము పోటీ కాంగ్రెస్ పార్టీకి లాభం చేకూర్చేదైన చైర్మన్ భర్త నాగరాజుకు త్యాగం చేసి పార్టీకి లాభం చేకూర్చాడు .అందుకే రామాయంపేట మెదక్ జిల్లాలో వేస్తున్న పోటాపోటీ బిఆర్ఎస్ గారికి వి ఐకమత్యములు మరియు త్యాగాలతో విజయం చేకూర్చడంలో భాగస్వాములు అయ్యారని చెప్పవచ్చు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

– గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నరసారెడ్డి





**ములుగు,ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ మామిడాల గ్రామంలో అభివృద్ధి పనులకు వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్,వైస్ చైర్మన్ ప్రభాకర్ గుప్తా,స్థానిక సర్పంచ్ ఎడ్ల పోచయ్యతో కలిసి భూమి పూజ చేశారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు 10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ప్రహరీ గోడ,పద్మశాలి కాలనీలో 6 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ఎడ్ల పోచయ్య మాట్లాడుతూ గజ్వేల్ మాజీ శాసనసభ్యులు తూముకుంట నర్సారెడ్డి సహకారంతో గ్రామంలో మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేస్తున్నామని విద్యార్థుల సౌకర్యం పాఠశాల అభివృద్ధికి నిధులు వెచ్చిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తమ్మలి శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ కృష్ణ, మాజీ సర్పంచ్ సత్తయ్య చారి, నాయకులు బాల నరసయ్య, సత్యం, వార్డు సభ్యులు ప్రదీప్ రెడ్డి,అనిల్ చారి, రంగయ్య, కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, ఐలయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

– ఏఈ అహ్మద్ అలీ



**కొల్చారం (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని అంసాని పల్లి 33/11 కెవి సబ్ స్టేషన్ లో మరమ్మత్తు కారణంగా శనివారం ఉదయం నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ మహమ్మద్ అహ్మద్ అలీ ప్రకటనలో తెలిపారు. కావున రైతులు, పరిసర గ్రామాల ప్రజలు సహకరించాలని అయన కోరారు.

# పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో శుభం జరగాలి

– త్వరలోనే అందుబాటులోకి 1000 పడకల ఆసుపత్రి





**సిద్దిపేటఅర్బన్, ఫిబ్రవరి20 (ప్రజాజ్యోతి):–** పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరికి అన్నింటా శుభం జరగాలని సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం ఏన్సాన్పల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి ఉత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలకు 50 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేటలో 6 కోట్లతో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ముదిరాజ్ ఏసీ ఫంక్షన్ హాల్ నిర్మించుకున్నామని గుర్తు చేశారు. గ్రామంలో 30 లక్షల రూపాయలతో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మించుకున్నామని అన్నారు. గ్రామ పరిధిలో వెయ్యి పడకల ప్రభుత్వ ఆసుపత్రి వైద్య కళాశాలను నిర్మించామని పట్టణం నుండి గ్రామం వరకు ఫోర్ లైన్స్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు నిర్మాణం చేసుకున్నామని తెలిపారు. రానున్న రెండు నెలలలో వెయ్యి పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. గ్రామ అభివృద్ధి కి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నాగుల స్రవంతి ప్రశాంత్, మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్, ముదిరాజ్ కుల పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మురుగునీటి సమస్యకు చెక్

## 13వ వార్డులో సిమెంట్ పైపుల ఏర్పాటు

పరిగి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి): పరిగి పట్టణంలోని 13వ వార్డులో గత కొన్ని రోజులుగా మురుగునీటి కాలువలో అడ్డంకులు ఏర్పడి నీటి ప్రవాహం నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు





ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై స్పందించిన 13వ వార్డు కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ ప్రత్యక్షంగా అక్కడికి వెళ్లి మున్సిపల్ సిబ్బందితో కలిసి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం శుక్రవారం వెంటనే చర్యలు చేపట్టిన మున్సిపల్ సిబ్బంది కాలువపై సిమెంట్ పైపులను అమర్చారు. దీంతో మురుగునీటి ప్రవాహం ఎటువంటి ఆటంకం లేకుండా సాగుతున్నట్లు కౌన్సిలర్ తెలిపారు. స్థానికులు కూడా సమస్య పరిష్కారంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. కాలనీలో శుభ్రత, మురుగునీటి పారుదల, విధి దీపాలు, రోడ్ల పరిస్థితి, ముఖ్యంగా వేసవికాలం ప్రారంభం కావడంతో తాగునీటి సరఫరా వంటి అంశాలపై ప్రతిరోజూ సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏ సమస్య తన దృష్టికి వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరించడం తన బాధ్యతగా భావిస్తున్నానని, ప్రజలకు ఎటువంటి అంతరాయం లేకుండా సేవ చేయడమే తన సంకల్పమని కౌన్సిలర్ తెలిపారు.

# మోడల్ సోలార్ విలేజ్ అవగాహన కార్యక్రమం

కొడంగల్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలవుతున్న "మోడల్ సోలార్ విలేజ్" పథకం ను కొడంగల్ మండలం లోని అన్ని గ్రామాలు మరియు కొడంగల్ మున్సిపాలిటీ లో అన్ని వార్డులలో అమలు చేస్తున్నారు. ఈ పథకం పై అవగాహన సదస్సు 21-02-2026 తేదీన ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు కొడంగల్ మున్సిపల్ కేంద్రంలోని లోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా: తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ ( స్పెషల్ చీఫ్ సెక్రటరి ) గ టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫరూకీ టీజీ రెడ్కో వైస్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ అనిలా వికారాబాద్ జిల్లా కలెక్టర్ డిస్కం మరియు టీజీ రెడ్కో సీనియర్ అధికారులు హాజరవుతారని కాబట్టి కొడంగల్ మండలం లోని అన్ని గ్రామాల, మున్సిపాలిటీ లోని అన్ని వార్డుల ప్రజలు ఈ అవగాహన కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని పథకం ప్రయోజనాలను తెలుసుకోవాలని అధికారులు కోరారు

# దామర్ చెడ్ గ్రామంలోఉచితపశు వైద్య శిబిరం పశువులకు ఉచిత మందులు పంపిణీ

బషీరాబాద్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి: బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామంలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో గ్రామానికి చెందిన పశువులకు వైద్య







పరీక్షలు నిర్వహించి అవసరమైన ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంలో దామర్ చెడ్ గ్రామ సర్పంచ్ భారతి శ్రీనివాసరెడ్డి విఎల్‌వో విల్లాసాని మాట్లాడుతూ గ్రామంలోని పశువులు ఆరోగ్యం కాపాడటం రైతుల ఆర్థిక స్థిరత్వానికి ఎంతో ముఖ్యమని తెలిపారు ప్రభుత్వం అందిస్తున్న పశువైద్య సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాడి పశువుల పట్ల రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.లేగ దూడలకు నట్టల మందులు వేయాలని అన్నారు. ఇట్టి శిబిరంలో పశువైద్య సిబ్బంది పశువులకు టీకలు వేయడంతో పాటు ఆరోగ్య సూచనలు తెలపడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంలో గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ కు శాల్వాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రవి, జె వివో భీంరెడ్డి,గోపాల మిత్ర సూపర్వైజర్ కేశవులు, గోపాలమిత్ర ఏం బసప్ప, సదానందం ,ఓ ఎస్ రవి, గ్రామ రైతుటు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రేషన్ స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ స్థలపరిశీలన

మహేశ్వరం, ఫిబ్రవరి 20,(ప్రజా జ్యోతి): మహేశ్వరం మండల పరిధిలోని సిరిగిరిపురం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 71 లో ఇంటిగ్రేటెడ్ ఎస్ ఆర్ ఓ (సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్) కొరకు స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ ఐ జి కందుకూరు ఆర్ డి ఓ జగదీశ్వర్ రెడ్డి,మహేశ్వరం ఎమ్మార్వో చిన్న అప్పల నాయుడు, ఆర్ఐ రాజిరెడ్డి పలువురు అధికారులు స్థల పరిశీలన చేయడం జరిగింది.



# వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సమీక్షా సమావేశం

## పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలి: జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి): జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆధ్వర్యంలో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులు, నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి తదితర అంశాలపై ఎస్పీ సమగ్రంగా సమీక్షించారు. కేసుల దర్యాప్తులో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేసి, బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, ఆస్తి నేరాలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతపై







ప్రజల్లో అవగాహన పెంచి ప్రమాదాలను తగ్గించే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడమే లక్ష్యంగా పని చేయాలని, నేరస్తులపై మాత్రం చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మానవతా దృక్పథంతో ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ పడవద్దని సూచించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల సమయంలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. భవిష్యత్తులో కూడా అదే నిబద్ధత, క్రమశిక్షణతో టీమ్‌వర్క్‌తో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, డిసిఆర్బి డీఎస్పీ జానయ్య, ఏఆర్ డీఎస్పీ వీరేష్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# అంకిత స్వచ్ఛంద సేవ సంస్థ సేవలు ఆదర్శనీయం

## విద్యార్థులు చదువుకుని ఉన్నత స్థాయికి రావాలి

## గ్రామ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్

తాండూరు ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి : గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలో విద్యను



అభ్యసిస్తున్న విద్యార్థులకు అంకిత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా బ్యాగ్స్, యోగమ్యాట్స్ పాదరక్షలు,అందజేయడం అభినందనీయమని చెన్గేస్పూర్ గ్రామ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు.శుక్రవారం రోజు తాండూరు మండలం చెన్గేస్ పూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ సమక్షంలో గ్రామ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా విద్యార్థుల కు స్కూల్ బ్యాగ్స్, యోగమ్యాట్లు, పాదరక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగ చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థలే కాకుండా, సేవ



దృక్పథంతో ఎవరైనా కూడా విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు వంటి వాటిని అందజేయడంతో చదువుకు ఎలాంటి ఆటంకం లేకుండా ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గూడెపు శ్రీనివాస్, వార్డు సభ్యులు బోయిని గుండప్ప, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గోవిందమ్మ, పాఠశాల ఉపాధ్యాయలు శ్రీధర్, అంకిత స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధి నర్సింలు గౌడ్,విద్యార్థుల తల్లిండ్రులు పాల్గొన్నారు.

# మూడవరోజు హోరాహోరీగా పోలీస్ క్రీడలు

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి): సైబరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్



గేమ్స్ మీట్-2026 మూడో రోజూ అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలు, జోన్లు, కమిషనరేట్లు, స్పెషల్ ఫోర్సెస్ నుంచి తరలివచ్చిన వందలాది మంది పోలీస్ అథ్లెట్లు తమ క్రీడా నైపుణ్యంతో మైదానాన్ని హోరెత్తించారు.అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ వంటి ప్రధాన విభాగాలతో పాటు గ్రూప్ ఈవెంట్లలోనూ క్రీడాకారులు గెలుపే



లక్ష్యంగా పోటీపడ్డారు. ముఖ్యంగా మహిళా పోలీసులు గణనీయ సంఖ్యలో పాల్గొని, అద్భుత ప్రతిభను కనబరచడం ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.క్రీడల ద్వారా పోలీసు సిబ్బందిలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం, జట్టు సమన్వయం మెరుగుపడుతుందని ఈ సందర్భంగా ఉన్నతాధికారులు అభిప్రాయపడ్డారు. వివిధ యూనిట్ల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో సాగుతున్న ఈ పోటీలు శనివారం ముగియనున్నాయి.

# శోభయామానంగా విగ్రహా ప్రాణప్రతిష్ట..

## పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి): మాధవానంద సరస్వతి స్వామి వారి



పర్యవేక్షణలో షిర్డి సాయినాథ, మార్కండేయ స్వామి మరియు సంతాన నాగదేవత అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం.శేరిలింగంపల్లి డివిజన్ రాజీవ్ గృహకల్పలో ఆధ్యాత్మిక చింతనతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని,శేరిలింగంపల్లి అభివృద్ధికి భగవంతుడి ఆశీస్సులు ఉండాలనే ఒక గొప్ప సంకల్పంతో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సొంత ఖర్చులతో నిర్మించినటువంటి ఆలయం వైభవోపేతంగా ప్రారంభమైంది.మూడు రోజుల నుంచి జరుగుతున్న ఉత్సవాలు చివరి అంకానికి చేరుకున్నాయి. ఉదయం నుంచే రిత్వికుల మంత్రోచ్చారణల నడుమ యజ్ఞశాలలో హోమాలు నిర్వహించారు.పలు పూజా క్రతువులను పూర్తి చేసిన రుత్వికులు ప్రధాన ఆలయాలతో పాటు.. ఉపాలయాల గోపురాలపై కలశ ప్రతిష్ట చేపట్టారు.అనంతరం షిర్డి సాయినాథ, మార్కండేయ స్వామి సంతాన నాగదేవత అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతోనే ప్రశాంతత లభిస్తుందని ప్రతి ఒక్కరు దైవచింతన అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ చారిత్రాత్మక వేడుక మన సాంస్కృతిక పునరుజ్జీవనానికి సంకేతంగా నిలిచిందని అన్నారు.ఆ భగవంతుడుకి సేవ చేసుకునే భాగ్యం కలిగినందుకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని జన్మ ధన్యుడినని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాయకులు స్థానిక ప్రజలు మాట్లాడుతూ.. రెండు సార్లు కార్పొరేటర్ గా గెలిపించుకున్నామని అందుకు మా ప్రాంతం మౌలిక సదుపాయాలతో



అభివృద్ధి పరిచారని.. అలాగే తన సొంత ఖర్చులతో బడి నిర్మించి ఎందరో పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని.. మాకోసం మరెన్నో సేవ కార్యక్రమాలు చేశారని అందులో భాగంగా ఒక గొప్ప సంకల్పంతో తన సొంత ఖర్చులతో అన్ని హంగులతో సకల సౌకర్యాలతో, ప్రశాంతత వాతారణంలో ఆలయం నిర్మించి.. మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పురప్రముఖులు, సీనియర్ నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు వికారాబాద్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు శనివారం వికారాబాద్ జిల్లాకు రానున్నారు. ఏఐసీసీ ఆధ్వర్యంలో





నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాల ప్రారంభోత్సవం కోసం అనంతగిరి హరిత రిసార్ట్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఇంటెలిజెన్స్ తో పాటు సీఎం సెక్యూరిటీ వింగ్ ఎస్పీ చటర్జీ, డీఎస్పీ కృష్ణతో కలిసి ఎస్‌ఏపీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్‌ను పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లు, రవాణా సదుపాయాలు, ప్రజల నియంత్రణ చర్యలపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సుధీర్ (ఎల్.బి), రాజేశ్వరి, ఆర్డీఓ వాసు చంద్ర, ఫారెస్ట్ అధికారి జ్ఞానేశ్వర్, మున్సిపల్ కమిషనర్ విక్రం నరసింహారెడ్డి, ఆర్ఎంబీ అధికారి శ్రీధర్, వికారాబాద్ ఎమ్మార్వో లక్ష్మీనారాయణ, ఆర్టీవో వెంకటరెడ్డి, డీఎంహెచ్ఓ స్వర్ణకుమారి, ఎలక్ట్రిసిటీ డీఈ రవి ప్రసాద్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ్ భాస్కర్, పీసీసీ అధ్యక్షుడు ధారాసింగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జెడ్‌పీహెచ్‌ఎస్ కు రూ.2 కోట్ల భవనం

కాప్రా, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి): రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం







ప్రాధాన్యం ఇస్తోందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఉప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.2 కోట్ల నిధులతో నిర్మించనున్న కొత్త భవనానికి సంబంధించిన స్థలాన్ని ఆయన అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. విద్యారంగానికి ప్రభుత్వం అవసరమైనన్ని నిధులు కేటాయిస్తూ పాఠశాలల అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇదే తరహా భవనాల నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రామారావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ను సన్మానించిన జగిత్యాల పి ఆర్ టి యు టి ఎస్

జగిత్యాల, ఫిబ్రవరి20, ప్రజా జ్యోతి టౌన్
జగిత్యాల మునిసిపాలిటీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి సమిండ్ల వాణి శ్రీనివాస్ ని పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ



జగిత్యాల మున్సిపల్ పరిధిలోని పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాస పత్రిక సంపాదక వర్గ సభ్యులు ఏ వి ఎన్ రాజు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జమున రవికుమార్ రత్నాకర్ రావు భూపాల్ రావు రాజగోపాల్ ఓటూరి రాజు మల్లారెడ్డి వేణుగోపాల రావు రాజేందర్ రెడ్డి చంద్ర ప్రకాష్ రెడ్డి రాష్ట్ర బాధ్యులు సతీష్ రాజేందర్ రావు చందన వసంతరావు వినోద్ శ్యాంసుందర్ మండల బాధ్యులు విజయరావు వేణు దేవేందర్ ఉమేష్ శ్రీనివాస్ విద్యా దేవి రాజేష్ సుఖేష్ నరేష్ అనిల్ రావు అశోక్ రావు హరీష్ ఆత్మ చరణ్ రావు రమేష్ పెద్ది శ్రీను నరేందర్ తిరుపతి రాజు త్రిలోచన్ రెడ్డి తదితరులు పాల్గన్నారు

## ఫాల్గుణ మాసం తదియ సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు.

-అమ్మ వారికి ముడుపులు సమర్పణ

జగిత్యాల, ఫిబ్రవరి20 ప్రజాజ్యోతి టౌన్
జగిత్యాల పట్టణం లోని చింతకుంట సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి వారి అధ్వర్యంలో 2026 ఫిబ్రవరి20 ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం






శుక్రవారం తదియ పర్వదినం పురస్కరించుకొని పట్టణములోని మాతలు అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం మరియు అమ్మ వారి ప్రసాదం తాంబూలం ప్రసాదం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించారు.తదుపరి అమ్మ వారికి ముడుపులు కట్టారు అనంతరం శ్రీ జ్ఞానయజ్ఞం ట్రస్ట్ విజయవాడ, తిరు సాయి రచించిన నాలోమహాభారతం పుస్తకం ఉచిత పంపిణీ చేసారు
ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, వడ్లగట్ల స్వాతి, విజయ, నీరజ, రుచిత, చైతన్య, హర్షిణి, గంగవ్వ.అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## లాప్రోస్కోపిక్ విధానంలో మహిళకు విజయవంతమైన శస్త్రచికిత్స

పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఫిబ్రవరి 20:
తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన 33 సంవత్సరాల మహిళకు వైద్యులు అత్యవసర లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్స నిర్వహించి ప్రాణాపాయం నుంచి కాపాడారు.
వివరాల ప్రకారం, పట్టణానికి చెందిన మహిళ తీవ్రమైన కడుపు నొప్పితో ఆసుపత్రికి చేరుకోగా గైనకాలజిస్ట్ డాక్టర్ రవళిక పరీక్షలు



నిర్వహించారు. పరీక్షల్లో ఎడమ అండాశయంలో డెర్మాయిడ్ సిస్ట్ ఉన్నట్లు గుర్తించారు. అనంతరం లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ అమరసింహ రెడ్డి ఆధ్వర్యంలో ఆధునిక లాప్రోస్కోపిక్ విధానంలో అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి సిస్ట్‌ను విజయవంతంగా తొలగించారు.ఈ శస్త్రచికిత్సలో డాక్టర్ అమరసింహ రెడ్డి, డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ రవళిక, డాక్టర్ స్వాతి పాల్గొన్నారు. విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించిన వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశు సంరక్షణ కేంద్రం, 2డీ ఎకో సేవలు, ఆధునిక లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు, యూరాలజీ, రూట్ కెనాల్, కంటి శస్త్రచికిత్సలు, ఫిజియోథెరపీ, ప్రసూతి, హిస్టరెక్టమీ, ఆర్థోపెడిక్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని, సేవలపై ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా సూపరింటెండెంట్‌ను సంప్రదించవచ్చని డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రారంభోత్సవానికే పరిమితమా..?

- నాచుపల్లిలో నిరుపయోగంగా గ్రంధాలయం...మూడేళ్లుగా తాళం
- లక్షల ప్రజాధనం వృథా...అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం
- వినియోగంలోకి తేవాలని డిమాండ్

కొడిమ్యాల,ఫిబ్రవరి 20,(ప్రజాజ్యోతి):
గ్రామ ప్రజలకు జ్ఞానాన్ని అందించాలనే లక్ష్యంతో




నిర్మించిన గ్రంథాలయం మూడేళ్లుగా తాళం వేసి నిరుపయోగంగా మారింది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో లక్షల రూపాయల ప్రజాధనంతో గ్రంథాలయ భవన నిర్మాణం పూర్తిచేసి గతంలో అధికారులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ప్రారంభం చేసినప్పటికీ, ఇప్పటివరకు ప్రజల వినియోగం లోకి తీసుకురాలేదు. పుస్తకాల సరఫరా, సిబ్బంది నియామకం, మౌలిక వసతుల కల్పనలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో గ్రంథాలయం మూతపడిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.





విద్యార్థులు, నిరుద్యోగ యువత, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు ఈ గ్రంథాలయంపై ఆశలు పెట్టుకున్నా అవి నెరవేరక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రజల కోసం నిర్మించిన గ్రంథాలయం ఇలా ఉపయోగం లేకుండా ఉండటం దురదృష్టకరమని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అవసరమైన ఏర్పాట్లు చేసి గ్రంథాలయాన్ని ప్రజల వినియోగం లోకి తేవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

భవనం ఉంది...ఉపయోగం లేదు

"పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు గ్రంథాలయం ఎంతో అవసరం. కానీ ఇక్కడ భవనం తప్ప ఉపయోగం లేదు. అధికారులు స్పందించకపోతే మా భవిష్యత్తే ప్రశ్నార్థకంగా మారుతుంది."

–కొత్తూరి శ్రీకాంత్....నాచుపల్లి గ్రామస్తుడు

## విజిలెన్స్ అధికారుల మెరుపు దాడులు

- ఇసుక మాఫియాపై వరుస ఫిర్యాదులతో ఆకస్మిక దాడులు
- దాడుల్లో ట్రిపర్, లారీలు, జేసిబీలు

కథలాపూర్, ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి):
కథలాపూర్ మండలంలో అనధికారికంగా ఇసుక రవాణా, నిల్వలు నిర్వహిస్తున్న మాఫియాపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా విజిలెన్స్ అధికారులు అర్ధరాత్రి మెరుపు దాడులు నిర్వహించారు. మండలంలోని బొమ్మెన, తకళ్ళపెల్లి శివారుల్లో గురువారం అర్ధరాత్రి పదహారు మంది సిబ్బందితో బృందాలుగా ఏర్పడి ఒకేసారి చేపట్టిన ఈ మెరుపు దాడుల్లో అనుమతులు లేకుండా తరలిస్తున్న జగిత్యాలకు చెందిన ట్రిపర్, ఆర్మూర్ పట్టణానికి చెందిన 2ఇసుక లారీలు, బొమ్మెనకు చెందిన 2జేసిబిలను అధికారులు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. సంబంధిత పత్రాలు చూపించలేకపోయిన డ్రైవర్లు, యజమానులపై కేసులు నమోదు చేశారు. రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న అక్రమ రవాణాపై వచ్చిన



ఫిర్యాదుల మేరకు ఈ దాడులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అక్రమ ఇసుక రవాణా వల్ల ప్రభుత్వానికి భారీ ఆదాయ నష్టం కలుగుతోందని, పర్యావరణానికి హాని కలుగుతోందని విజిలెన్స్ అధికారులు పేర్కొన్నారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దాడుల్లో విజిలెన్స్ అధికారులు ప్రశాంత్ రావు, వరుణ్ ప్రసాద్, నరేందర్, మైనింగ్ అధికారులు వెంకటరెడ్డి తదితరులు సిబ్బంది ఉన్నారు.

## వేములవాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి,చల్మెడ.లక్ష్మి నరసింహారావు నివాసంలో , బీఆర్ఎస్ పార్టీ పట్టణశాఖఆధ్వర్యంలోప్రెస్మీట్....

వేములవాడ, ఫిబ్రవరి, 20: ప్రజాజ్యోతి.
బిఆర్ఎస్ సినియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్ మాట్లాడుతూ రోడ్ల వెడల్పు విషయంలో నిర్వాసితులకు బద్ది పోచమ్మ ఆలయ విస్తరణలో గజానికి 30వేయిలు ఇస్తే గుడి ముందు భూములు కోల్పోయిన వారికి 2013 భూసేకరణ చట్టం



ప్రకారం ఆయిన గజానికి 30వేయిలు ఇవ్వకుండా 11వేయిలు,22వేయిలు,50వేయిలు ఇచ్చి ఓట్లు వేసిన వారికి ఈ ప్రభుత్వం అన్యాయం చేశారని గుర్తు చేశారు.గత సంవత్సరం జూన్ లో కూల్చిన మట్టిన తీయకుండా 9నెలల నుండి రోడ్ల వెడల్పు పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. పట్టణ అభివృద్ధి కానీ పట్టణ ప్రజలకు కానీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఏమి అభివృద్ధి చేశారో ప్రజలకు వివరణ ఇవ్వాలి.. బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి లక్ష్మీనర సింహారావు సబ్జెక్ట్ లేకుండా మాట్లాడరని ఆయనపై ఆరోపణలు చేస్తే ఊరుకోము... గతంలో చిరువ్యాపారుల తరుపునా దేవస్థానం మూసివేస్తే వారి ఆర్థికంగా నష్టపోతారు వారి జీవన విధానం పొట్ట కొట్టోద్దు ఆనీ చెల్మెడ గారు రిక్వెస్ట్ చేశారు కానీ ప్రభుత్వ విప్ ఓంటెత్తు పోకడలకు వెళ్లి పట్టణ చిరువ్యాపారులకు నష్టం చేయడం జరిగిందని గుర్తు చేశారు..పైగా శివరాత్రి కి రాజన్న భక్తులకు దర్శనం కల్పిస్తానని గుడి తెరవకుండా రాజన్న భక్తులను మోసం చేసి వారి ఆత్మగౌరవానికి భంగం కలిగించరని విజయ్ మండిపడ్డారు.రెండోవ బ్రిడ్జి 40శాతం పూర్తైన నాడు ఆనేక సార్లు పరిశీలించి నేడు అధికారంలోకి వచ్చి సుమారు రెండేళ్ల నర ఆయిన ఇంకా పనుల జాప్యం జరుగుతుంది ఎందుకో విప్, చెప్పలన్నారు.కేవలం వార్డుకు 5 చోప్పున ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి రెండోవ విడత పేరుతో పట్టణఓట్లు దండుకున్నారనీ మండిపడ్డారు.పార్వతిపురం దగ్గర డబుల్ బెడ్రూంలు నాణ్యత లేవని విమర్శలు చేసి 144 మందికి స్లాబ్లు వేస్తే మీరు పూర్తి చేసి ఇస్తున్నారే తప్ప మీరు కోత్తగా కట్టింది ఏదిలేదనీ ఆన్నారు పట్టణ అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యం ఆన్నారు.మేము మొదలు పెట్టిన పనులు మీనీ పార్క్,విటిడిఏ ద్వారా మేము 5కోట్ల 50లక్షలు కేటాయించి తెలంగాణ చౌక్ నుండి కోరుట్ల బస్టాండ్ వరకు ఇరువైపుల డ్రైనేజీలు పూర్తి చేస్తే డబుల్ బిట్ రోడ్డు ఇన్ని రోజులు ఎందుకు ఆగిందో చెప్పాలన్నారు. మీ పార్టీ సామాజిక సమతుల్యత పాటించలేదని మీ పార్టీలో దళితులకు 5గురు కౌన్సిలర్లు గెలిస్తే వారి వైస్ చైర్మెన్ కు అర్హులు కదా ఆనీ విజయ్ ప్రశ్నించారు.గుడి చెరువులో మూరికినీరు కలవకుండా మేము గతంలో 3కోట్లతోని టెండర్ ప్రక్రియ పూర్తయిన ఇంకా 3కోట్ల 80లక్షలు తెచ్చామని ఆనీ కాగితాల వరకే మిగిలాయని నిమ్మశెట్టి విజయ్ ఆన్నారు నాయకులు అలోచించి, మాట్లాడటం నేర్చుకోండి... బీఆర్ఎస్ పార్టీ బీఫాం పై గెలిచిన కౌన్సిలర్ మీ పార్టీలోకి ఎలా తీసుకుంటరు... సాక్షాత్తు శాసనం ద్వారా ఎన్నికైన ఎమ్మెల్యే గా విప్ గా ఉన్న ఆది శ్రీనివాస్ గారు ఇతర పార్టి ద్వారా ఎన్నికైన వ్యక్తికి వైస్ చైర్మన్ ఇచ్చి రాజ్యాంగాన్ని ఆపహస్యం చేశారని నిమ్మశెట్టి విజయ్ విమర్శించారు. అభివృద్ధి అంశం మాతో దమ్ముంటె డిబేట్ పెట్టండి... ప్రజలకు వివరించండి.. కానీ ఆబద్దాలతో కాలక్షేపం చేస్తే ప్రజలు బుద్ది చెప్తరన్నారు దళిత సామజిక వర్గానికి అన్యాయం చేశారు ఆది శ్రీనివాస్.. ఒకే వర్గానికి పదవులు ఇచ్చారు...
ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గతంలో ఎన్ని పార్టీలు మారారో, ఎన్ని కండువాలు కప్పుకున్నారో ప్రజలందరికి తెలుసు... కాంగ్రెస్ నాయకులు ఏడుస్తున్నారు.. ఆది శ్రీనివాస్ మోసం చేసారని... ఆది గమనించామని కోరుతున్నాం కాంగ్రెస్ లో కుమ్ములాటలు ఎక్కువైయ్యాయి.. నిన్న మాట్లాడిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు,వైస్ చైర్మన్ నరాల శేఖర్ కూడా గతంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే...ఆనీ గుర్తుంచుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వెంగళ శ్రీకాంత్ గౌడ్,వాసాల శ్రీనివాస్,సిరిగిరి చందు,గోలి మహేష్,కందుల క్రాంతికుమార్,జోగిని శంకర్,గుడిసె సదానందం,వెంకట్ రెడ్డి,రేగుల రాజేశం,నిమ్మశెట్టి రాజు,సినియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి,కమలాకర్ రెడ్డి,రాధకిషన్ రావు,రాంబాబు,గోస్కుల నర్సయ్య,మామీండ్ల కనకయ్య,చందనం శ్రీనివాస్, ప్రేమ్ చారీ,ఉమర్,మీర్యాల సంతోష్,పోతు ఆనీల్, రఫీ ,అల్లాడి శ్రీనివాస్,బోల్లం దేవరాజు ,ఆసద్,రాజు,శివరాజ్, నాయకుల,కార్యకర్తలు పాల్గొన్నారు!

## మండేపల్లి గ్రామంలోని పిడర్ ఛానల్ కాలువల పుడికతీత

తంగళ్ళపల్లి పిబ్రవరి 20(ప్రజా జ్యోతి)
మండేపల్లి గ్రామంలోని పిడర్ ఛానల్ కాలువల పుడికతీత పనులను పరిశీలించిన ఏపీ డి నరసింహులు. కాలువలు కబ్జాలకు గురికాకుండా ప్రతి ఒక్క కాలువ పనులు పూర్తి చేయాలని తెలిపారు. గ్రామంలోని ఉన్న కాలువలను ఉపయోగం లోకి తీసుకురావడం వలన చెరువులోని నీరు కాలువల ద్వారా రైతులకు అందుబాటులోకి నీటి సదుపాయం ఉంటుందని తెలిపారు. గ్రామంలోని ఉపాధి



హామీ పనులు చేపట్టడానికి పనులను గుర్తించలన్నారు. ఈ కార్యక్రమంలో గాధగోని సాగర్,ఉపసర్పంచ్ యాస సందీప్,జడల ఆనంద్,సింగం శశి,కడారి రాం రెడ్డి,ధర్మా రెడ్డి ప్రశాంత్,బాల్ రెడ్డి,గ్రామ కార్యదర్శి ముదం ప్రశాంత్,టెక్నికల్ అసిస్టెంట్ రాజనర్సు,సుష్మ, ఫీల్డ్అసిస్టెంట్ దేవయ్య,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## అగ్నివీర్ పరీక్షలకు యువతకు 90 రోజుల ఉచిత శిక్షణ

ఫిబ్రవరి 23లోపు దరఖాస్తులకు అవకాశం

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజాజ్యోతి), ఫిబ్రవరి 20:
జిల్లాలో సైన్యంలో చేరాలనే ఆసక్తి గల యువతకు అగ్నివీర్ పరీక్షల కోసం 90 రోజులపాటు ఉచిత శిక్షణ అందించనున్నట్లు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు."అగ్నివీర్ యూపీహెచ్ఎస్ శిక్షణ పథకం–2026" కార్యక్రమం ద్వారా అభ్యర్థులకు శారీరక మరియు లిఖిత పరీక్షలకు పూర్తి స్థాయి శిక్షణ అందించనున్నట్లు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిక్షణలో ఫిజికల్ ట్రైనింగ్, మెడికల్ పరీక్షలపై అవగాహన, రాత పరీక్ష కోచింగ్, గ్రౌండ్ ప్రాక్టీస్‌తో పాటు యూనిఫామ్, స్టడీ మెటీరియల్ వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.ఆసక్తి గల యువత ఫిబ్రవరి 23లోపు ఉచిత శిక్షణ కోసం నమోదు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 25న దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మెడికల్ పరీక్షలు నిర్వహించి ఎంపిక చేపట్టి మార్చి 1 నుంచి మే 31 వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు



తెలిపారు.పెద్దపల్లి జిల్లాకు చెందిన పురుష అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చని, కనీసం 10వ తరగతి ఉత్తీర్ణతతో పాటు వయస్సు 17½ నుండి 22 సంవత్సరాల మధ్య ఉండాలని పేర్కొన్నారు. శిక్షణ కాలంలో భోజనం, శిక్షణ తరగతులు, గ్రౌండ్ ప్రాక్టీస్, స్టడీ మెటీరియల్ అందించబడతాయని తెలిపారు.అభ్యర్థులు రామగిరి సెంటెనరీ కాలనీలోని రుద్రమదేవి స్టేడియంలో ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు హాజరై రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఆధార్ కార్డు, 10వ తరగతి మెమో, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు వెంట తీసుకురావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9573688952, 9949725997, 8106807784 నంబర్లను సంప్రదించవచ్చని కలెక్టర్ వెల్లడించారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకుడు

– చిట్యాల మహేష్‌కు ప్రశంసలు

మెట్ పల్లి, ఫిబ్రవరి 20,(ప్రజా జ్యోతి):
ఆదిత్య హాస్పిటల్ కోరుట్ల లో చికిత్స పొందుతున్న విజయ అనే మహిళకు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరమైంది. రక్తదాత కోసం ఆందోళనగా వెతుకుతున్న కుటుంబ సభ్యులు రక్తదాతల అనుసంధానకర్త ఉదయ్ కుమార్‌ను సంప్రదించారు. సమాచారం అందుకున్న వెంటనే మెట్పల్లి పట్టణానికి చెందిన ఎం ఎం ఎం సెల్ పాయింట్ నిర్వాహకుడు, సామాజిక సేవకుడు చిట్యాల మహేష్ స్పందించి, ఆలస్యం చేయకుండా బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆయన సమయానికి స్పందించడంతో బాధితురాలికి అవసరమైన చికిత్స అందింది. గమనార్హంగా, వారం రోజుల క్రితమే మహేష్ స్వయంగా ఫోన్ చేసి, తాను రక్తదానం చేసి మూడు నెలలు పూర్తయ్యాయని, ఎవరికైనా ఓ పాజిటివ్ రక్తం అవసరమైతే తెలియజేయాలని కోరినట్లు తెలిసింది. ఇప్పటివరకు ఆయన 14 సార్లు రక్తదానం చేయగా, 4 సార్లు ప్లేట్లెట్స్ దానం చేశారు.





అత్యవసర సమయంలో స్పందించిన చిట్యాల మహేష్‌ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధానకర్త ఉదయ్ కుమార్, సాగర్, బాధితురాలి కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందించారు.
సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న మహేష్ వంటి యువకులు మరెందరో ముందుకు రావాలని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

కొడిమ్యాల,ఫిబ్రవరి 20,(ప్రజాజ్యోతి):
మండలంలోని శ్రీరాములపల్లె గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు




నిర్వహించారు. జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. మండలంలో ఇతర పంటలకు కోతుల బెడద అధికంగా ఉండటంతో రైతులు నష్టపోతున్నారని, ఆయిల్ పామ్ సాగు ద్వారా ఈ సమస్యను తగ్గించుకోవచ్చని తెలిపారు.అకాల వర్షాల ప్రభావం తక్కువగా ఉండటంతో పంట నష్టాలు కూడా తగ్గుతాయని తెలిపారు. చీడపీడల నివారణకు మందులపై ఖర్చు తగ్గుతుందని, ఒకసారి మొక్కలు నాటితే నాలుగో సంవత్సరం నుంచి ముప్పై సంవత్సరాల వరకు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. కోరండ్ల స్వప్న నరేందర్ రెడ్డి, హెచ్ఈఓ నిమ్మ అనిల్ కుమార్,ఏఈఓ రాజేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రూరల్ మండల పరిధిలో గల ప్రజలు అప్రమత్తం గా ఉండగలరు.వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం.

వేములవాడ, ఫిబ్రవరి, 20: ప్రజాజ్యోతి.
చిరుతఅడుగులనుగుర్తిస్తున్నఫారెస్ట్అధికారులు,వేములవాడమున్సిపల్పరిధిలోనిహన్మక్కపల్లిలోచిరుతసంచారం.హన్మక్కపల్లిగ్రామానికిచెందినరోమాల.భూ



మయ్యఅనేరైతుకిచెందినపొలందగ్గరకట్టేసినఆవుదూడపైచిరుతదాడిచేసిచంపినట్టుఫారెస్ట్అధికారులుతెలిపారు. వేములవాడ పట్టణ శివారులోని హన్మక్కపల్లివరకుచిరుతసంచా రం వుంది కాబట్టి వేములవాడ రూరల్పరిధిలోగలగ్రామాలప్రజలుఅప్రమత్తంగాఉండగలరు.ఈసందర్భంగాఎస్.ఐవెంకట్రాజంమాట్లాడుతూప్రజలుపొలంవద్దకువెళ్ళేటప్పుడుఒంటరిగావెళ్లకుండాఉండాలి.పొలంవద్దపశువులనురాత్రిపూటఉండకుండాఇంటివద్దకట్టేసుకోవాలి అని,రాత్రిపూటపొలంవద్దకు వెళ్లకుండాఉండాలిఅని,చిరుసంచారంగుర్తిస్తేసమాచారంఇవ్వాలి అని తెలిపారు..

## ముస్తాబాద్‌లో ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ

ముస్తాబాద్, ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి ):
ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి పేద మహిళల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకువచ్చిన గొప్ప పథకం ఇదని, అర్హులైన మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉజ్వల యోజన ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు సురక్షితమైన వంట ఇంధనం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సొల్లు క్రాంతికుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారం సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి కృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు మెరుగు అంజా గౌడ్, సరోజా ఇండియన్ గ్యాస్ డీలర్ దామోదర్ రావు, బిజెపి నాయకులు శ్రీనివాసరావు, మెంగని మహేందర్, పున్నం అనిల్, రాంగోపాల్, కళ్యాణ్, స్థానిక ఉపసర్పంచ్ విజయ్, వార్డు సభ్యులు వేణుగోపాల్, సంజీవ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్ వన్ బిగ్రూప్ టుబిడీఎస్సీ ఇతర పరీక్షల ప్రిపేర్‌కు మెటీరియల్ను ఐటీడీఏ ద్వారా అందిస్తా

– ఐటిడిఏపిఓ రాహుల్




**పాల్వంచ ,ఫిబ్రవరి 20,ప్రజా జ్యోతి** నిరుద్యోగులైన యువతి యువకులకు డీఎస్సీ, గ్రూప్ వన్ గ్రూప్ టు, ఇతర కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి కావలసిన మెటీరియల్, పుస్తకాలు , ఆన్లైన్ క్లాసుల నిర్వహణకు ఐటీడీఏ ద్వారా తప్పనిసరిగా సహాయ సహకారాలు అందిస్తానని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ యువతి యువకులకు భరోసా ఇచ్చారు. శుక్రవారం కొత్తగూడెంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంను గ్రంథాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆహ్వానం మేరకు ఆయన సందర్శించి, గ్రంథాలయంలోని అన్ని గదులను పరిశీలించి కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువతి యువకులకు పలు సూచనలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాంపిటేటివ్ పరీక్షలకు హాజరయ్యే యువతి యువకులు శ్రద్ధగా చదివి అనుకున్నది సాధించే వరకు విశ్రమించకూడదని, అవసరమైతే అనుభవజ్ఞుల సలహాలు సూచనలు తీసుకొని పరీక్షలకు ప్రిపేర్ కావాలని అన్నారు. కాంపిటేటివ్ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ ఐటీడీఏ తరఫున అందిస్తానని అన్నారు. గిరిజన యువతి యువకులు ఇతర కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి మారుమూల మండలాలలో గ్రంథాలయంలు లేక ఇబ్బందులు పడుతున్నారని చంద్రుగొండ, టేకులపల్లి, దమ్మపేట మండలాలలో తప్పనిసరిగా గ్రంథాలయం నిర్మాణానికి ఐటీడీఏ ద్వారా సహకరించాలని గ్రంథాలయం చైర్మన్ వీరబాబు పిఓ దృష్టికి తీసుకురాగా ఆ మండలాలలో ప్రభుత్వ స్థలాలు ఏమైనా ఖాళీగా ఉంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకొని వెంటనే ప్రతిపాదనలు తనకు పంపించాలని, తప్పనిసరిగా ఆ మండలాలలో గ్రంథాలయం నిర్మాణం చేపట్టి పాఠకులకు ఇబ్బందులు కలగకుండా అన్ని వసతి సౌకర్యాలు కల్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, డీఈలు, ఏఈలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణిత శాస్త్రం ఆధునిక సాంకేతిక అభివృద్ధికి మూల స్తంభం

– ప్రొఫెసర్ శ్రీనివాస ఆచార్య



**పాల్వంచ ,ఫిబ్రవరి 20,ప్రజా జ్యోతి** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత జ్ఞాన కిరణాలతో వెలిగిన రెండు రోజుల జాతీయ సదస్సు శుక్రవారం ఘనంగా ముగిసింది, గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు సమావేశం లో ముఖ్యఅతిథిగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మ్యాథమెటిక్స్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ శ్రీనివాస ఆచార్య, మరొక ప్రొఫెసర్ సిహెచ్ రామిరెడ్డి, చంద్రశేఖర్లు పాల్గొని మాట్లాడుతూ గణిత శాస్త్రం ఆధునిక సాంకేతిక అభివృద్ధికి మూల స్తంభమని అన్నారు, అనంతరంకళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. పద్మ మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగిన సాంకేతిక చర్చలు, పరిశోధనా పత్రాల సమర్పణలు విద్యార్థులకు, అధ్యాపకులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. సదస్సు నిర్వాహకుడు పి. శ్రీనివాసరావు సదస్సు నివేదికను సమర్పించి, పాల్గొన్న అతిథుల కు ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరంసాంకేతిక సమావేశాలకు అధ్యక్షులుగా వ్యవహరించిన డా. అనురాధ, శ్రీరామచంద్రా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొత్తగూడెం, సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి ఝాన్సీరాణి పరిశోధనా పత్రాల స్థాయిని అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి



**బూర్గంపహాడ్, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):** ఆంధ్రాలోని గుంటూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో సారపాకకు చెందిన ఓ బీటెక్ విద్యార్థి దుర్మరణం పాలయ్యాడు. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని సారపాకకు చెందిన చిట్టి పుల్లారెడ్డి, సరిత దంపతుల కుమారుడు నాగ వెంకటరెడ్డి(20) ఉన్నత చదువుల నిమిత్తం గుంటూరు వెళ్లాడు. అయితే గురువారం సాయంత్రం తన స్నేహితుడు విజయవాడలోని తన ఇంటికి వెళ్లామని అనడంతో గుంటూరు హైవేలో ద్విచక్రవాహనంపై తన స్నేహితుడితో కలిసి వెళుతూ ఆగి ఉన్న బొలెరో వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ సంఘటనలో ఇద్దరూ కిందపడటంతో వెనుక నుంచి వేగంగా వస్తున్న కంటైనర్ లారీ నాగవెంకటరెడ్డి తలపై నుంచి వెళ్లడంతో తీవ్రగాయాలై దుర్మరణం పాలవ్వగా అతని స్నేహితుడికి కూడా తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. అతని పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మృతుడు నాగ వెంకటరెడ్డి పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఎంసెట్లోనూ 10వేల ర్యాంకుతో గుంటూరులోని ఓ కళాశాలలో బీటెక్ విద్య కోసం ప్రభుత్వ కోటాలో సీటు సాదించాడు.నాగ వెంకటరెడ్డి తండ్రి పుల్లారెడ్డి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. చేతికందిన కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో సారపాకలోనీ తన నివాసం వద్ద విషాధచాయలు అలుముకున్నాయి. శుక్రవారం నాగవెంకటరెడ్డి మృతదేహాన్ని తీసుకురావడంతో విగతజీవులుగా మారి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. తన స్నేహితుడిని చూసేందుకు మిత్రులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. తల్లిదండ్రుల రోధన మిన్నంటడంతో అక్కడున్న ప్రతిఒక్కరినీ కంటతడి పెట్టించింది.

# బిఆర్ఎస్‌లో చేరిన బేతంచెర్ల నర్సవేణి

– ఉప్పరిగూడెం సర్పంచ్ సోయం నాగలక్ష్మికి సన్మానం



**చర్ల, ఫిబ్రవరి 20:(ప్రజా జ్యోతి):** చర్ల మండలంలో శుక్రవారం చర్ల రఘు థియేటర్ రోడ్డు లోని పామేడ్ రామారావు సతీమణి బేతంచర్ల నర్సవేణి బిఆర్ఎస్ పార్టీకి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో భద్రాచలం నియోజకవర్గం సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానే రామకృష్ణ , మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం నర్స వేణి గారు మాట్లాడుతూ కేసీఆర్ గత పది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రన్ని ఎంతో అభివృద్ధి చేశారని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అవుతున్న వారు చెప్పిన ఏ ఒక్క హామీని కూడా ఈరోజుకు అమలు చేయలేదని మళ్లీ కెసిఆర్ తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని ప్రజలు బాగుపడతారని ఆమె అన్నారు. అనంతరం ఉప్పరిగూడెం సర్పంచ్ గా గెలుపొందిన సోయం నాగలక్ష్మిని శాలువా తో సన్మానిశీచారు. ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సదరం క్యాంపును పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన




**పాల్వంచ ,ఫిబ్రవరి 20 ,ప్రజా జ్యోతి** కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైకల్యం నిర్ధారణ సదరం క్యాంపును శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంపులో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైద్య పరీక్షలు, ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదు విధానాన్ని ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు, సేవల లభ్యత, వైకల్యం నిర్ధారణకు వినియోగిస్తున్న పరికరాల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ప్రతి దివ్యాంగుడికి అవసరమైన గుర్తింపు , సర్టిఫికేషన్ అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న యూనిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ యు డి ఐ డి కార్డులు తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతాయని తెలిపారు . ఈ కార్డుల ద్వారా దివ్యాంగులు ఆరోగ్య, విద్య, ఉపాధి, రవాణా తదితర రంగాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందగలరని తెలిపారు. ప్రతి దివ్యాంగుడు సమాజంలో సమాన హక్కులు, అవకాశాలు పొందేలా ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కొత్తగా యూడీఐడీ కార్డుల కోసం దరఖాస్తు చేసిన దివ్యాంగులకు ఆసుపత్రిలో వైకల్యం నిర్ధారణ కోసం సదరం స్లాట్ బుకింగ్ చేయాలని, ముందస్తుగా దరఖాస్తుదారులకు సమాచారం అందించి సమయానికి పరీక్షలు జరిగేలా చూడాలని సూచించారు. వైద్య పరీక్షల సమయంలో అవసరమైన వైద్య నిపుణులు, పరీక్షా పరికరాలు , సాంకేతిక సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.సదరం క్యాంపు ప్రాంతంలో దివ్యాంగులు ఇబ్బంది పడకుండా రిసెప్షన్ సెంటర్, కుర్చీలు, నీడ, తాగునీరు, మరుగుదొడ్లు, ర్యాంపులు, వీల్‌చెయిర్లు వంటి ప్రాథమిక వసతులు కల్పించాలని సూచించారు. దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావించాలని అన్నారు .పరీక్షల అనంతరం ప్రతి దివ్యాంగుడి వైకల్యం శాతం, వ్యక్తిగత వివరాలు, వైద్య నిపుణుల సర్టిఫికేషన్ వివరాలను సమగ్రంగా యూడీఐడీ పోర్టల్‌లో నమోదు చేసి, ఎటువంటి లోపాలు లేకుండా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగుల సమాచారం డిజిటల్ రూపంలో భద్రపరచడం వల్ల భవిష్యత్తులో వివిధ పథకాల అమలుకు ఇది బలమైన ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పరిశీలనలో వైద్య నిపుణులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సీఎం కప్ అథ్లెటిక్స్‌లో భద్రాద్రి అథ్లెట్ల హవా





**పాల్వంచ ,ఫిబ్రవరి 20,ప్రజా జ్యోతి** హన్మకొండలోని జెఎన్ స్టేడియం వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో మొదటి రోజే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు సత్తా చాటారు. మొత్తం 10 పతకాలు సాధించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారు. వీటిలో 4 బంగారు, 4 రజత, 2 కాంస్య పతకాల ను కైవసం చేసుకున్నారు, అథ్లెటిక్స్ విజేతల వివరాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. మహీధర్ శుక్రవారం విలేకరులకు వెల్లడించారు, చెర్లకు చెందిన శ్రీవిద్య దొర 80 మీటర్ల హర్డిల్స్‌లో బంగారు పతకం, లాంగ్ జంప్‌లో రజత పతకం సాధించిందన్నారు, కొత్తగూడెంకు చెందిన మాలోత్ సింధు 400 మీటర్ల పరుగుపందెంలో రజత పతకం , జరుపుల దీక్షిత్ 80 మీటర్ల హర్డిల్స్‌లో బంగారు పతకం, 4ఇ100 మీటర్ల రిలేలో చందన, ఆశాశ్రీ, మాధవి, అనూషల జట్టు బంగారు పథకాలను దక్కించుకున్నారన్నారు, అదేవిధంగా పాల్వంచకు చెందిన ఎం. దివ్య 100 మీటర్ల హర్డిల్స్‌లో రజత పతకం సాధించిందని, ఆర్. అభినవ్ నాయక్ 110 మీటర్ల హర్డిల్స్‌లో రజత పతకం , భద్రాచలానికి చెందిన బి. పృధ్విక్ కిడ్స్ జావెలిన్‌లో రజత పతకం , పాల్వంచకు చెందిన డి. సౌమిత్ 110ఎ మీటర్ల హర్డిల్స్‌లో కాంస్య పతకం , విఘ్నేష్ 1000 మీటర్ల పరుగుపందెంలో కాంస్య పథకాలను కైవసం చేసుకున్నట్లు తెలిపారు, ఈ సందర్భంగా విజేత అథ్లెట్లను, కోచ్‌లు నాగేందర్, మల్లికార్జున, గిరిప్రసాద్‌లను, జట్టు మేనేజర్లు మంజులాల్, నాగలక్ష్మిలను జిల్లా క్రీడా అధికారి ఎం. పరంధామ రెడ్డి అభినందించారు.జిల్లా అథ్లెట్ల ప్రతిభపై క్రీడా వర్గాలు ప్రశంసలు కురిపించారు.

# ఇందిరమ్మ ఇండ్లతో లబ్ధిదారుల్లో ఆనందం





**ఇల్లందు, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల వల్ల లబ్ధిదారులు ఎంతో ఆనందంగా ఉన్నారని ఎమ్మెల్యే కొరం కనకయ్య స్పష్టం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని ఇందిరానగర్ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం సర్పంచ్ పాయం లలిత, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము చేతుల మీదుగా లబ్ధిదారురాలు పొలెబోయిన భాగ్యాలు ఇందిరమ్మ ఇంటి రిబ్బన్ కట్ చేపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇంటి ద్వారా వారి సొంత ఇంటికలను సాకారం చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో ఇంకా మూడు విడతలు ఇస్తామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల పేదలందరిని అదుకోవాలనే మంచి ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు ఎంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు.ఎ అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి కోరం లక్ష్మి, సర్పంచ్ పాయం లలిత, మజీ వైస్ ఎంపిపి మండల రాము, ఉప సర్పంచ్ ఆదిత్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మడుగు సాంబమూర్తి, నాయకులు బండి ఆనంద్, కాకటి భార్గవ్, ఈసం లక్ష్మణ్, రాకేష్, నవీన్, వికాస్, రాము, యల్లయ్య, మాజీ సర్పంచ్ కల్తీ పద్మ, గాలిపల్లి స్వరూప తదితరులు పాల్గోన్నారు.

# జొన్నలగడ్డను అభినందించిన బీసీ నాయకులు




**సత్తుపల్లి ఫిబ్రవరి20(ప్రజా జ్యోతి)** ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎలక్షన్ లో భాగంగా16వార్డు కౌన్సిలర్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు ను బీసీ సంఘం నాయకులు శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయనకు బొకే, పూలమాలతో, శాలువాలతో ఘన సత్కారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజకీయ అనుభవం లేకపోయినా, గట్టి ఫైట్ ఇచ్చి, గెలిచావని వార్డు ప్రజలకు మరింత సేవలు చేసి,అభివృద్ధి పదంలో నడిపించాలని,వార్డు నుంచి ఎటువంటి సమస్య లేకుండా చూసే బాధ్యత నీపై ఉందని అన్నారు. బాధ్యతగా పనిచేస్తే గుర్తింపు ఆటోమేటిక్ గా వస్తుందని అన్నారు. సన్మానించిన వారిలో ఏలూరి రవి,నాగుల నాగేశ్వరరావు,బీరబ్బులు తన్నీరు జమలయ్య లు ఉన్నారు.

# మాతృభాష వికాసంతోనే మానవ మనుగడ సాధ్యం: ఎమ్మెల్యే రాగమయి

– వేమన శతకానికి విశ్వవ్యాప్త ప్రాచుర్యం

– టాలెంట్ స్కూల్ విద్యార్థుల తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధన



**సత్తుపల్లి ఫిబ్రవరి20 (ప్రజాజ్యోతి)** మనిషి ఇతర భాషలు ఎన్ని నేర్చుకున్నప్పటికీ తన మాతృభాష లోనే మాట్లాడుతు,తన మనుగడ కొనసాగిస్తున్నాడని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సత్తుపల్లిలో టాలెంట్ స్కూల్ విద్యార్థులతో నిర్వహించిన తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా వేమన శతకంతో నిర్వహిస్తున్న కార్యక్రమాలు విశ్వవ్యాప్త ప్రాచుర్యం పొందాయని అన్నారు.విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో చదువుతున్నప్పటికీ మాతృభాష వికాసానికి టాలెంట్ స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషి ఎంతో విలువైన దని అన్నారు.అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఆశా స్వచ్ఛంద సంస్థ, గార్లపాటి–బొల్లేపల్లి ట్రస్ట్, జేవీఆర్ డిగ్రీ కళాశాలలు సంయుక్తంగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ కార్యక్రమాన్ని నిర్వహించాయి. టాలెంట్ స్కూల్ విద్యార్థులు 250మంది వేమన శతకం లోని 100 పద్యాలు కంఠస్థం చేసి,సామూహిక పద్య గళార్చన చేసి పాఠశాల స్థాయిలో తొలి రికార్డు సాధించారు.అనంతరం టాలెంట్ స్కూలులో రెండవ తరగతి చదువుతున్న మాన్విత,జాన్విక,స్నేహసాయి,శ్రీరిశ్వంత్,ఆస్పియా ఐదుగురు విద్యార్థులు వేమన శతకం పై అష్టావధానం చేసి,రెండవ తెలుగు బుక్ ఆఫ్ రికార్డు సాధించారు. పృచ్ఛకులుగా జేవియర్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ పూర్ణచంద్రరావు, ఏ.యస్.ప్రకాశరావు,డి.కృష్ణయ్య, మల్లికార్జున రావు, మండల విద్యాధికారి ఎన్.రాజేశ్వరరావు, సరోజిని, రమాదేవి,శ్రీనివాసరెడ్డి వ్యవహరించగా సమన్వయ కర్తలుగా గార్లపాటి–బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులుగా రామకృష్ణ, మధుసూదనరాజు వ్యవహరించారు. రెండు రికార్డులు కార్యక్రమాల ప్రదర్శన అనంతరం పులి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డులను ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే రాగమయి చేతుల మీదుగా పాఠశాల యాజమాన్యానికి,విద్యార్థులకు అంద చేసారు. ప్రత్యేక ప్రశంసాపత్రాలను 3వేల వేమన శతక పుస్తకాలను ప్రచురించి విద్యార్థులకు ఉచితంగా అందచేసిన ఆశా సంస్థ తరపున ఎమ్మెల్యే రాగమయికి,గార్లపాటి–బొల్లేపల్లి ట్రస్ట్ బాధ్యులు రామకృష్ణ,మధుసూదనరాజు లకు అందచేసారు. స్కూలు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రెహానాబేగం కమల్ పాషా,వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు,మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనందబాబు, ఏడవ వార్డు కౌన్సిలర్ నసీమా బేగం, సత్తుపల్లి మండల విద్యాధికారి రాజేశ్వరరావు, రామిశెట్టి శ్రీనివాసరావు,పసుపులేటి నాగేశ్వరరావు, టాలెంట్ స్కూల్ యాజమాన్యం పులి శ్రీనివాసరావు,అరుణ లతో పాటు ఉపాధ్యాయులు శంకర్, విజయలక్ష్మి ,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డికి అస్వస్థత

మొదటిపేజీ తరువాయి..

కాలంగా కాంగ్రెస్ పార్టీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ లో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే



డా.సంజయ్, జీవన్ రెడ్డి మధ్య వర్గపోరు కొనసాగుతోంది.ఒక దశలో పార్టీని కూడా వీడుతానని జీవన్ రెడ్డి అలకబూనడంతో అధిష్ఠానం బుజ్జగింపులతో వెనక్కి తగ్గారు. ఇటీవల నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో సైతం తన వర్గం అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకున్నాడు. సీనియర్ అయిన తనను సరిగా గౌరవం ఇవ్వడం లేదని అసృంతృప్తికి లోనవుతున్నాడు. జీవన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బెంగాల్ సర్ ప్రక్రియ ప్రహసనం

మొదటిపేజీ తరువాయి..

ఎస్ఐఆర్‌లో అభ్యంతరాలు, వివాదాలను జ్యుడిషియల్ ఆఫీసర్లు పరిష్కరిస్తారని పేర్కొంది. రాజ్యాంగ బద్ధ వ్యవస్థలైన రాష్ట్రం, ఎన్నికల కమిషన్ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం నడుస్తోంది. దీంతో ఎస్ఐఆర్ పక్రియ అభ్యంతరాలు, వివాదాల మధ్య చిక్కుకుంది' అని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కోసం పనిచేస్తున్న జిల్లా జడ్జి హోదాలో ఉన్న మాజీ న్యాయాధికారులను కూడా ఈ పక్రియ కోసం నియమించాలని, అసాధారణ పరిస్థితుల కారణంగా అసాధారణ ఉత్తర్వులు జారీ చేయాల్సి వచ్చిందని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. న్యాయాధికారుల నియామకం, బాధ్యతలకు సంబంధించి సమగ్ర ప్లాన్ కోసం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో శనివారంనాడు సమావేశం కావాలని ఎన్నికల కమిషనర్, చీఫ్ సెక్రటరీ, పోలీస్ చీఫ్, ఇతర ఉన్నతాధికారులను సుప్రీంకోర్టు ఆదేశించింది. జ్యుడిషియల్ ఆఫీసర్లు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితిని సృష్టించడంపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు వేసింది. 'రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఆశించాం. అయితే కమ్యూనికేషన్ విషయంలో వ్యవహరించే తీరు ఇదేనా? ఫిబ్రవరి 9వ తేదీ ఆదేశాలకు ఫిబ్రవరి 17న



స్పందించారు. 8,500 ఆఫీసర్లను పంపామంటారు. మేము మైక్రో అబ్జర్వర్లం కాదు. ఈ వ్యవహారం మాకు తీవ్ర అంసతృప్తిని కలిగిస్తోంది. రాష్ట్రాలు సహకరిస్తాయని మేము భావిస్తాం. మాకు ప్రైవేటు వివరణలు అవసరం లేదని సీజేఐ అన్నారు. ఎస్ఐఆర్‌పై జరుపుతున్న పోరాటాన్ని ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఇటీవల ఢిల్లీకి తీసుకువెళ్లారు. ఎన్నికల కమిషన్ ఉన్నతాధికారులతో సమావేశానంతరం బహిరంగంగానే ఆమె హెచ్చరికలు చేశారు. ఎన్నికల కమిషన్ ముందు లక్షలాది మంది బాధితులను పెరేడ్ చేయిస్తామన్నారు. మమతా బెనర్జీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ ఈసీ మండిపడింది. ఎన్నికల అధికారులు ఎంతో సంయమనంతో గౌరవంతో ఆమెతో మాట్లాడినట్టు తెలిపింది. అయితే బెంగాల్ ఓటర్ల జాబితా క్లీనప్ పేరుతో నిజమైన ఓటర్లను జాబితా నుంచి మినహాయించారని మమతా బెనర్జీ ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రమైన అస్సాంలో ఎందుకు ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించలేదని నిలదీశారు. ఎన్నికల సంఘం బీజేపీ ఏజెంట్‌గా వ్యవహరిస్తోందని తప్పుపట్టారు.

## ఏప్రిల్‌లో తెలంగాణలో సర్ ప్రక్రియ

మొదటిపేజీ తరువాయి..

నుంచి మెదక్, మల్కాజిగిరి, సంగారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల సహాయ ఎన్నికల నమోదు అధికారులకు ఆన్‌లైన్ శిక్షణ నిర్వహించారు.మొత్తం 195 మంది ఏఈఆర్‌ఓలు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఓటరు జాబితాల తయారీ, నవీకరణ, నిర్వహణ అంశాలపై విపులంగా అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాల్లో చేర్చడం, అనర్హుల పేర్లను తొలగించడం, వివరాల సవరణ వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు. ౼రాబోయే ఎస్ఐఆర్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సన్నాహకాలను సమయానికి పూర్తి చేయాలని సుదర్శన్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఓటరు జాబితాల స్వచ్ఛతను కాపాడటంలో ఏఈఆర్‌ఓల పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. న్నికల పక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు దోహదం చేస్తాయని అధికారులు తెలిపారు.

# ఆయిల్ ఫాం ప్లాంటేషన్ పై రైతులకు అవగాహన కల్పించాలి

### ఆయిల్ ఫాం సాగుకు రైతులు ముందుకు రావాలి : వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి): పాల్వంచ మండల కేంద్రంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం పాల్వంచ శివారులో వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫాం మాస్ ప్లాంటేషన్ మొక్కలను హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ లతో కలసి మొక్కలు నాటారు. కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రైతు సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ఆయిల్ పామ్ సాగులో అంతర పంటలను కూడా సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ మిషన్ వంటనూనెలు — ఆయిల్ పామ్ (నెమో–ఆప్) పథకం కింద ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తున్నదని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆదాయం పెంచుకోవాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేయనున్న పామాయిల్ మిల్ ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు గెలలను కొనుగోలు చేసి, 14 రోజుల్లోపే రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయనున్నట్లు తెలిపారు ప్రపంచంలో అత్యధికంగా వంటనూనెల దిగుబడిని ఇచ్చే పంటలలో ఆయిల్ పామ్ ప్రధానమైనదని సంవత్సరానికి హెక్టారుకు 4 నుండి 6 మెట్రిక్ టన్నుల (ఎం.టీ) నూనె దిగుబడిని ఇచ్చే ఈ పంట, ప్రపంచ వంటనూనెల ఉత్పత్తిలో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జాతీయ మిషన్ వంటనూనెలు – ఆయిల్ పామ్ (నేమో–ఆప్) పథకాన్ని పురస్కరించుకుని, కేంద్ర వ్యవసాయ శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరస్పర సమన్వయంతో



ఉద్యానశాఖ ద్వారా కామారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తోందన్నారు. ఈ క్రమంలో బహుళజాతి సంస్థ హిందుస్థాన్ యూనిలెవర్ లిమిటెడ్ (హుల్) కు జిల్లాలో ఆయిల్ పామ్ తోటల అభివృద్ధి బాధ్యతలు అప్పగించడం జరిగిందని, ఆయిల్ పామ్ చట్టం–1993 ద్వారా రైతుల ప్రయోజనాల పరిరక్షణకు చర్యలు తీసుకోబడినవి. జిల్లాకు కేటాయించిన కంపెనీ నర్సరీలను అభివృద్ధి చేసి రైతులకు నాణ్యమైన మొక్కలు సరఫరా చేయడంతో పాటు సాంకేతిక సలహాలు అందిస్తుంది. అదేవిధంగా జిల్లాలో పామాయిల్ మిల్‌ను ఏర్పాటు చేసి, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రైతుల వద్ద నుండి ఆయిల్ పామ్ గెలలను కొనుగోలు చేసి, 14 రోజులలోపే రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయబడుతుంది. వంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో నెమో–ఆప్ పథకం క్రింద ప్రభుత్వం మొదటి నాలుగు సంవత్సరాల కాలానికి ఎకరాకు గరిష్ఠంగా రూ. 50,918 వరకు (పథకం నిబంధనల ప్రకారం) రాయితీ అందిస్తుంది. ఈ రాయితీ మొక్కలు, ఎరువులు, అంతరపంటసాగు,సాగు పరికరాల ఏర్పాటు కోసం అందించబడుతుంది. మొక్కల కోసం రైతు తన వాటాగా ఒక్క మొక్కకు రూ. 20 చెల్లించవలసి ఉంటుంది. బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్) పరికరాల ఏర్పాటు కోసం కూడా పథకం మార్గదర్శకాల ప్రకారం రైతు వాటా చెల్లించాలి. హుల్ సంస్థ ప్రత్యేక పథకం కింద, నెమో–ఆప్ పథకానికి అదనంగా రైతులను ప్రోత్సహించేందుకు ఎకరాకు రూ. 5,000/– ఒకేసారి డ్రిప్ ఇరిగేషన్ మద్దతు అందించబడుతుంది. ఈ మొత్తం నేరుగా డ్రిప్ ఇరిగేషన్ సంస్థకు చెల్లించబడుతుందనీ ఆయిల్ పామ్ సాగుకు దాదాపు అన్ని రకాల నేలలు అనుకూలం. అయితే నీటి వసతి తప్పనిసరి. నీరు నిల్వ ఉండని, అధిక సేంద్రియ పదార్థం కలిగి నీరు సులభంగా జొరబడే నేలలు ఉత్తమం. ఉదజని సూచిక (పి హెచ్) 6.5 నుండి 7.5 మధ్య ఉండడం అనుకూలమని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి రైతులకు ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలను వివరించి, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను వినియోగించుకొని ఆదాయం పెంచుకోవాలని ఈ కార్యక్రమాన్ని హిందుస్థాన్ యూనిలేవర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సందర్భంగా అత్యధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా అనేక ఉత్పత్తులు తయారు చేసే ప్రముఖ సంస్థ హిందూస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్‌కు కామారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ సాగు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. రైతులు ఆర్థికంగా బలపడేలా కంపెనీ పూర్తి సహకారం అందించాలని సంస్థ ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలిక ఆదాయం అందించే పంటగా మారుతుందని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాల్వంచ మండలంలో ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమైన నేలలు, నీటి వనరులు ఉన్నాయని పేర్కొన్నారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చని అన్నారు. జిల్లాలో బాధ్యతలు నిర్వహిస్తున్న హిందుస్థాన్ యూనిలెవర్ లిమిటెడ్ రైతులకు నాణ్యమైన మొక్కలు, సాంకేతిక సలహాలు అందించడంతో పాటు గెలల కొనుగోలులో పారదర్శకత పాటించాలని సూచించారు. ఆయిల్ ఫాం పై రైతులు మాట్లాడుతూ తమ ఆసక్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ మధుమోహన్, ఎమ్మార్వో, వ్యవసాయ శాఖ, హార్టికల్చర్, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుతా

### చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ

### అవినీతి రహిత పాలన అందిస్తాం: ఉప చైర్మన్ కట్ల సంతోష్

ఖమ్మం వైరా: ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి: వైరా మున్సిపాలిటీలో కొలువుదీరిన ప్రజా ప్రతినిధులు శుక్రవారం విధి నిర్వహణ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని



ప్రసంగించారు. మున్సిపాలిటీలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద నమ్మకంతో భారీ మెజారిటీతో గెలిపించి అత్యధిక కౌన్సిలర్లను అందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన డాక్టర్ కాపా చంద్రకళని, వైస్ చైర్మన్ కట్ల సంతోషిని, ఎన్నికైన 20 మంది కౌన్సిలర్లను అభినందించారు. మున్సిపాలిటీ అభివృద్ధి బాధ్యత రణధీనని, ప్రభుత్వం ద్వారా అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. ఈ ప్రాంత వసి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆశీస్సులతో నిధుల వరద పారిస్తానన్నారు. ప్రతి సమస్యను దగ్గరుండి, పురపాలక వర్గాన్ని అధికారులను సమన్వయం చేసుకుంటూ, ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తూ, పట్టణాన్ని సుందరీకరణ చేస్తానని అన్నారు. అండర్ డ్రైనేజ్ నిర్మాణం చేయనున్నట్లు చెప్పారు. 100 కోట్ల నిధులతో శ్రీరామ్ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను వైరా ప్రాజెక్టుకి తరలించిన విషయాన్ని గుర్తు చేశారు అనేక అభివృద్ధి విషయాలను వివరిస్తూ రాబోవు కాలంలో మున్సిపాలిటీ రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతానని అన్నారు. వైరా మొదటి మహిళా చైర్పర్సన్ కాపా చంద్రకళ మాట్లాడుతూ, మున్సిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని చెప్పారు. పార్టీలకు అతీతంగా అన్ని వార్డులు అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. తన మీద నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇచ్చి, చైర్ పర్సన్ గా నియమించినందుకు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా డిసిసి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉప చైర్ పర్సన్ కట్ల సంతోష్ మాట్లాడుతూ తము అధికారంలో ఉన్న ఐదేళ్లు అవినీతి రహిత పాలనందిస్తామని అన్నారు. నిజాయితీగా పరిపాలన కొనసాగించి వైరా మోడ్రన్ పట్టణంగా తీర్చిదిద్దుతామన్నారు. నీతివంతమైన పాలనందించి మళ్లీ ప్రజల ముందుకు వస్తామన్నారు. చైర్ పర్సన్ మేడంకి, తనకు దేవుడిచ్చిన ఆస్తులు ఉన్నాయని అవినీతి చేయాల్సిన దౌర్భాగ్యం తమకు లేదని అన్నారు. భిన్నమైన పాలనందిస్తామన్నారు. అందుకు ఎమ్మెల్యే సహకారం అధికారుల సహకారం కావాలని కోరారు. అంతకు ముందు మాట్లాడిన మాజీ, తాజా డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నూతి సత్యనారాయణ కాంగ్రెస్ పాలన విధానాలను వివరించారు. ఎన్నికల్లో చెప్పిన వాగ్దానాలన్నీ నెరవేరుస్తామని తెలిపారు. గతంలో సర్పంచ్ గా పనిచేసిన అనుభవాలను దుర్గాప్రసాద్ సభలో పంచుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ పురపాలక, స్థానిక సంస్థల





చట్టాల గురించి వివరించారు. సభకి ఏదునూరి సీతారాములు అధ్యక్షత వహించారు. గెలుపొందిన కౌన్సిలర్లు ఒక్కొక్కరుగా తమను తాము పరిచయం చేసుకుంటూ, మున్సిపాలిటీ అభివృద్ధి కోసం పాటుపడతామని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మోరు శ్రీకాంత్, నిమ్మ తోట శ్రావణి ముల్లపాటి విజయలక్ష్మి ధరావత్ వెంకటేశ్వరరావు రాచపంటి బలరాం బత్తుల సుమతి గోరంట్ల శ్రీదేవి చింతనపు సులోచన వుండ్రు వరలక్ష్మి తిరుపతి శివకుమారి దొంతబోయిన వెంకటేశ్వర్లు పాల్గొనగా కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన మూడో వార్డు కౌన్సిలర్ బోర్ర ఉమాదేవి, ఏడో వార్డు కౌన్సిలర్ పనితి సైదులు గైరాజరయ్యారు. సేలం నర్సిరెడ్డి చెరుకూరి చలపతి మిట్టపల్లి రాఘవరావు దాసరి దానియేలు సూరంపల్లి రామారావు వడ్డే సత్యనారాయణ పొదిల హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత పౌరులకు వీసా సర్వీసుల పునరుద్ధరణ

మొదటిపేజీ తరువాయి..

నిలిచిపోయిన వీసా సర్వీసులు తిరిగి ప్రారంభమయ్యాయి. బీఎన్‌పీ నేత తారిఖ్ రెహ్మాన్ బంగ్లాదేశ్ ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టిన మూడు రోజుల తర్వాత ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. బంగ్లాదేశ్‌లోని అన్ని వీసా సర్వీసులను త్వరలోనే పునరుద్ధరిస్తున్నట్టు సీనియర్ ఇండియన్ కాన్సులర్ అధికారి న్యూఢిల్లీలో గురువారంనాడు ప్రకటించారు. ఈ క్రమంలో భారతీయ పౌరులకు వీసా సర్వీసులను ఢిల్లీలోని బంగ్లాదేశ్ హై కమిషన్ శుక్రవారంనాడు పునరుద్ధరించింది. కొద్దికాలం క్రితం భారత వ్యతిరేక యువనేత షరీఫ్ ఒస్మాన్ హదీ హత్యకు గురికావడం బంగ్లాదేశ్‌లో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. హదీ హత్యానంతరం హిందూ మైనారిటీలపై దాడులు, హత్యాకాండలు చోటుచేసుకున్నాయి. దీంతో ఇరుదేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. గత డిసెంబర్ నుంచి భారత్–బంగ్లా మధ్య వీసా సర్వీసులు నిలిచిపోయాయి. అయితే యూనస్ తాత్కాలిక ప్రభుత్వం తప్పుకోవడం, ప్రజాస్వామ్యబద్ధంగా తారిఖ్ రెహ్మాన్ ఎన్నికకావడంతో భారత్–బంగ్లా మధ్య సంబంధాల పునరుద్ధరణకు సానుకూల సంకేతాలు వెలువడుతున్నాయి.




## భూతగాదాల్లో కాంగ్రెస్ నేత దారుణ హత్య

మొదటిపేజీ తరువాయి..

రవీందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చేల్లాపూర్ వార్డుకు చెందిన వంగ బాల్‌రెడ్డిని అదే గ్రామానికి చెందిన దాయాదులు భూ తగాదాల నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం దారుణంగా గొంతు కోసి చంపారు. అనంతరం నిందితులు తల్లి, కొడుకు పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయారు. పోలీసులు సంఘటన స్థలికి చేరుకొని క్లూస్ టీమ్‌తో ఆధారాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం దుబ్బాక వంద పడకల ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు అనంతరం హత్యకు సంబంధించిన వివరాలు తెలియజేస్తామని ఏసీపీ తెలిపారు.

# డిజిటల్ గవర్నెన్స్‌లో రోల్ మోడల్‌గా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

ఓ ట్రాన్స్ ఫార్మేషన్ టూల్ గా మార్చుకుంటున్నామన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ప్రణాళికలను న్యూఢిల్లీ భారత్ మండపంలో 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో భాగంగా శుక్రవారం 'ఏజెంట్స్ ఆఫ్ ఛేంజ్; ఏఐ ఫర్ గవర్నమెంట్ సర్వీసెస్ అండ్ క్లైమేట్ రెసిలియెన్స్' అంశంపై నిర్వహించిన ప్రత్యేక చర్చా కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. పౌర సేవలకు టెక్నాలజీని అనుసంధానం చేసి... ప్రభుత్వానికి, పౌరులకు మధ్య ఉండే దూరాన్ని తగ్గించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, ఐకం, ఏఐ ఆధారిత తెలంగాణ డిజిటల్ ఎక్స్ఛేంజ్, భూ భారతి లాంటి విప్లవాత్మక సంస్కరణలు డిజిటల్ గవర్నెన్స్ లో తెలంగాణ బ్రాండ్ ను సుస్థిరం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతిక ఫలాలను కేవలం ఓ ప్రాంతానికో లేదా వర్గానికో పరిమితం చేయకుండా అందరికీ చేరువ చేసేలా 'ఏజెంటిక్ ఏఐ' వినియోగంపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. టెక్నాలజీని కేవలం గవర్నెన్స్ కు మాత్రమే పరిమితం చేయకుండా వ్యవసాయం, వాతావరణ మార్పులు, ఆరోగ్యం, సుస్థిర నగరాల అభివృద్ధి, క్లీన్ ఎనర్జీ, డిజాస్టర్ మేనేజ్ మెంట్ తదితర రంగాలకూ విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణా అవకాశాల గని.. అపారమైన టాలెంట్ పూల్ మా బలం అని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణాలో ఏఐ పరిశోధలు, ఆవిష్కరణలకు ప్రభావశీలమైన టాలెంట్ పూల్ ఉందని తెలిపారు. ఏఐ సమ్మిట్ లో స్వీడన్ వాణిజ్య ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు.కృత్రిమ మేథ వెల్లువ వల్ల ఎదురయ్యే సవాళ్లను, అది తీసుకువచ్చే అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మా ప్రభుత్వం ముందే సంసిద్ధమైంది. దానికి తగ్గట్టుగా సాఫ్ట్ వేర్ నిపుణుల నైపుణ్యాలు పెంచే కార్యక్రమాలు ప్రారంభించాం. ఇదిలావుంటే ఏఐ విస్తృతితో ఉద్యోగ విధుల్లో గణనీయమైన మార్పులు వస్తాయి. అందుకు అవసరమైన సన్నధను మొదలు పెట్టింది మా ప్రభుత్వమే.ఏఐ పరిశోధన కేంద్రాలు, అప్లికేషన్లు, సేవల వల్ల కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయి. యువత దీనిని అందిపుచ్చుకోవాలి.యువత, వృత్తి నిపుణులు మరింత సృజనాత్మక బాధ్యతలు చేపట్టేందుకు ఏఐ అపారమైన అవకాశాలను సృష్టిస్తుంది.స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్ అనేది రెండేళ్లుగా మేం మంత్రంలా జపిస్తున్నాం.ప్రభుత్వ సేవలు, సంక్షేమ కార్యక్రమాల్లో ఏఐ వినియోగం వల్ల లాస్ట్ మైల్ కనెక్టివిటీ పెరుగుతుంది. దుర్వినియోగానికి ద్వారాలను మూసివేస్తుంది. ఇందుకు అవసరమైన అప్లికేషన్లను రూపొందించడం, నూతన ఆవిష్కరణలను చేపట్టేందుకు గ్లోబల్ టెక్ కంపెనీలు ముందుకు రావాలని అన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967